www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 172 మంగళవారం, మార్చి 17, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## ప్రతి పౌరుడికి అభివృద్ధిలో
# భాగస్వామ్యం

● ఆమేరకు తెలంగాణ బడ్జెట్ రూపకల్పన ● 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు ● 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం ● దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోంది ● ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్ర అభివృద్ధి ● గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల పెట్టుబడులు ● హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు ● రాష్ట్రంలోని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ● మూసీనది ప్రక్షాళనకు పథకాల రచన చేపట్టాం ● ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరిక ● తెలంగాణ అసెంబ్లీ ● సమావేశాల తొలిరోజు గవర్నర్ ప్రసంగం తొలుత తెలుగులో ప్రసంగం ప్రారంభించిన గవర్నర్ శుక్లా





**హైదరాబాద్,మార్చి 16 :** ప్రతిపౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు వేస్తున్నట్లు గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో తొలిసారి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఆపై గవర్నర్

మిగతా2లో...

## తెలుగు జాతి కోసం ప్రాణ త్యాగం
# అమరజీవి పొట్టి శ్రీరాములు
### - నివాళి అర్పించిన డిప్యూటీ సీఎం పవన్



**అమరావతి,మార్చి 16 :** తెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. మద్రాస్ ప్రెసిడెన్సిలో తెలుగు ప్రజల ఇబ్బందులను ఆయన గుర్తించి.. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళిగా 58 అడుగుల భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆయన 125వ జయంతి సందర్భంగా అమరావతిలోని శాఖమూరులో ఈ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో

మిగతా2లో...

# సమావేశాల్లో ఎమ్మెల్యేలు హాజరు కావాల్సిందే..

- అన్ని సమస్యలపై అవగాహనతో సిద్ధం కావాలి
- ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానాలతో సిద్ధంగా ఉండాలి
- సిఎల్పీ సమావేశానికి కొందురు డుమ్మాపై సీరియస్
- గవర్నర్ ప్రసంగం మనకు రోడ్ మ్యాప్ లాంటిది
- కెసిఆర్ హయాంలో విపక్షానికి మాట్లాడే సమయం ఇవ్వలేదు
- సిఎల్‌పి సమావేశంలో సిఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు



2లో

# ఎపిలో పదోతరగతి పరీక్షలు ప్రారంభం

**గంట ముందుగానే కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు**

**అర గంట ముందుగానే లోపలికి అనుమతి**

**క్షుణ్ణంగా పరిశీలించి లోపలికి అనుమతి**

**విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి లోకేశ్**



**అమరావతి :** ఎపిలో పదో తరగతి పరీక్షలు ప్రశాం తంగా సోమవారం ప్రారంభం అయ్యాయి. గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు

మిగతా2లో...

# మార్చి 31 వరకు తెలంగాణ అసెంబ్లీ

- 20న సభల బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి
- ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి సెలవులు
- బిఎసి సమావేశంలో నిర్ణయం

**హైదరాబాద్,మార్చి 16 :** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 31 వరకు జరగనున్నాయి. ఈ మేరకు బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షత బీఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశాల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకున్నారు.



మిగతా2లో...

## ఒక మనిషి త్యాగం..
# ఒక జాతి గౌరవం

### నివాళి అర్పించిన మంత్రి లోకేశ్



**అమరావతి :** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా అమరావతి లోని శాఖమూరులో 58 అడుగుల ఎత్తైన భారీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు

మిగతా2లో...



# ఆరు గ్యారెంటీలపై అసెంబ్లీలో నిలదీస్తాం

### - గన్‌పార్క్ వద్ద అమరులకు కెటిఆర్ తదితరుల నివాళి

**హైదరాబాద్,మార్చి 16 :** ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు తంచనుగా పడేదని గుర్తుచేశారు. అదే కాంగ్రెస్ పాలనలో పంటలు ఎండిపోతున్నా రైతుబంధు దిక్కులేదని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్తూపానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. శాసనసభ సమావేశాలకు ముందు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించామని తెలిపారు. అమరవీరుల స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ, వారి త్యాగాలను స్మరించుకుంటూ నివాళు లర్పించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. రెండున్నరేళ్లవుతున్నా ఆరు గ్యారంటీలకు

మిగతా2లో...

# శాసనసభ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహం

● లాంఛనంగా ప్రారంభించిన గవర్నర్ శుక్లా

● పుష్పాంజలి ఘటించిన గవర్నర్, సిఎం, మంత్రులు



**హైదరాబాద్,మార్చి 16 :** శాసనసభ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. పునరుద్ధరించిన మండలి భవనం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారు. సీఎం , మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రాష్ట్ర శాసనసభ ఆవరణలో రాష్ట్ర ఆత్మగౌరవ చిహ్నంగా నూతనంగా రూపొందించిన 'తెలంగాణ తల్లి' విగ్రహాన్ని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వైభవంగా ఆవిష్కరించారు. ఈ చారిత్రక ఘట్టం రాష్ట్ర ప్రముఖులు, మంత్రుల సమక్షంలో అత్యంత వేడుకగా జరిగింది. అనంతరం విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించా రు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముందు ఒక ప్రత్యేక కార్యక్రమం జరిగింది. అసెంబ్లీ ఆవరణలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాల వద్ద గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఘనంగా నివాళులర్పించారు. దేశానికి, సమాజానికి వారు చేసిన అసమాన సేవలను నేతలు స్మరించుకు న్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ విగ్రహం కేవలం ఒక నిర్మాణం మాత్రమే కాదని, ఇది తెలంగాణ ప్రజల పోరాట పటిమకు, సంస్కృతికి, ఆత్మగౌరవానికి నిలువెత్తు ప్రతీక అని ఆయన అభివర్ణించారు. రాష్ట్ర అస్తిత్వాన్ని ప్రతిబిం బించేలా ఈ విగ్రహాన్ని తీర్చిదిద్దినట్లు ఆయన పేర్కొన్నారు.

# యుద్ధం ఆగదు.. కాల్పులు విరమించం

● అది అమెరికా కోరిక ● శత్రువు మళ్లీ యుద్ధం మాట ఎత్తకూడదు ● అదే మా లక్ష్యం ● టెహ్రాన్ హెచ్చరిక ● ధ్యప్రాచ్యంలో మళ్లీ మంటలు.. ఆగని యుద్ధం ● చిన్నారుల మరణాలపై ఇరాన్ ఆగ్రహం ● ప్రపంచం ఆందోళన



**అమెరికా :** అమెరికా ఇజ్రాయెల్ దళాలు ఇరాన్ అంతటా దాడులను ముమ్మరం చేశాయి, టెహ్రాన్, హమ దాన్ , ఇస్ఫహాన్ వంటి నగరాలపై దాడి చేశా యి, ఇక ఇరాన్ ఇజ్రాయెల్‌ను లక్ష్యంగా చేసు కుని ఎదురు దాడి కొనసాగుతుండగా, అనేక ఇజ్రాయెల్ నగరాల్లో నష్టం వాటిల్లినట్లు సమా చారం. ఇంతలో, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి, కాల్పుల విరమణ

మిగతా2లో...

# నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం



2లో

# ప్రతి పౌరుడికి అభివృద్ధిలో భాగస్వామ్యం

(మొదటి పేజీ తరువాయి)

శివప్రతాప్ శుక్లా ఉభయసభలను ఉద్దేశించి తెలుగులో ప్రసంగించారు. తొలుత గవర్నర్ తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించడంవిశేషం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమని గవర్నర్ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోందని తెలిపారు. ప్రపంచానికే దిక్సూచిగా తెలంగాణ నిలుస్తోందని అన్నారు. ఏడాది కాలంలో సంక్షేమ ఫలితాలు అందరికీ అందేలా తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని గవర్నర్ తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని కోర్, ప్యూర్, రేర్‌గా విభజించామని, హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించామని గవర్నర్ తెలిపారు. హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు చేపట్టామని గవర్నర్ తెలిపారు. ప్రజలకు రక్షణ, భద్రత కల్పించేందుకు నాలుగు కమిషనరేట్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మూసీనది ప్రక్షాళనకు ప్రణాళికలు రచిస్తున్నామని, తొలి దశలో హిమాయత్‌సాగర్ నుంచి గాంధీసరోవర్ వరకు అభివృద్ధి చేపడతామని ఆయన చెప్పారు. మూసీలో మురుగు నీరు చేరకుండా 39 ఆర్ఓబిలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఓఆర్ఆర్ మాదిరిగా రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేయబోతున్నా మని గవర్నర్ తెలిపారు. పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలకు తరలించాలని నిర్ణయించామని గవర్నర్ తెలిపారు. ఆర్ఆర్ఆర్ చుట్టూ ఎమ్ఎస్ఎమ్ఈ పార్క్‌లు ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని గవర్నర్ పేర్కొన్నారు. ఆర్ఆర్ఆర్, ఓఆర్ఆర్‌కు అనుబంధంగా రేడియల్ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నుంచి బందర్ పోర్టు వరకు గ్రీన్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం చేపడతామని వివరించారు. బుల్లెట్ రైళ్లకు శంషాబాద్ కేంద్రంగా మారబోతోందన్నారు. వరంగల్, ఆదిలాబాద్‌లో కొత్త ఎయిర్‌పోర్టులు రాబోతున్నా యని గవర్నర్ వెల్లడించారు. ఇల్లులేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని గవర్నర్ తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 4లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. రైతు భరోసా కింద 9 రోజుల్లో రూ.9వేల కోట్లు అందించామని చెప్పారు. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నా మన్నారు. అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈ రంగం 9.39లక్షల ఉద్యోగాలు కల్పిస్తోందని అన్నారు. గతేడాది వానాకాలంలో రైతుభరోసా కింద రూ.8,744 కోట్లు ఇచ్చాం. పంట రుణమాఫీ కోసం రూ.20,616 కోట్లు ఖర్చు చేశాం. సాగునీటి రంగానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. కొత్తగా 15.12లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం. 3.38 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.9,222 కోట్లు ఆదా అయ్యాయి. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు చర్యలు చేపట్టాం. ఈగల్ ప్రత్యేక బృందం ద్వారా డ్రగ్స్‌సమస్యను నిర్మూలించేందుకు కృషి చేస్తున్నాం. టీజీపీఎస్సీ, ఇతర నియామక బోర్డులను సంస్కరించాం. రికార్డు సమయంలో 67,763 ఉద్యోగాలను భర్తీ చేశాం. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాం' అని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# సమావేశాల్లో ఎమ్మెల్యేలు హాజరు కావాల్సిందే..

**హైదరాబాద్:** శాసనసభ సమావేశాలకు సభ్యులంతా తప్పనిసరిగా హాజరు కావాలని పార్టీ ఎమ్మెల్యేలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వివిధ అంశాలపై ఎమ్మెల్యేలు అవగాహన పెంచుకోవాలని, వారికి మంత్రులు సమయమివ్వాలని సూచించారు. తెలంగా ణ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సీఎల్పీ సమావే శమైంది. ఈ సందర్భంగా పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలపై సమాధానం ఇచ్చేందుకు పూర్తి సమాచారం దగ్గర ఉంచుకోవాల న్నారు. ఏదో ఒక సాకుతో సభ్యులు సభకు గైర్హాజరు కావొద్దన్నారు. సీఎల్పీకి పలువురు ఎమ్మెల్యేలు హాజరు కాకపోవడంపై సీఎం సీరియస్ అయ్యారు. సీఎల్పీకి రాలేనంత బిజీగా ఉన్నారా అని ప్రశ్నించారు. మీడియాతో చిట్‌చాట్‌లు చేయవద్దన్నారు. ప్రజా ప్రభుత్వంలో మూడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టబోతు న్నామని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ప్రాధాన్యం, భవిష్యత్ ప్రణాళికలకు సంబంధించి గవర్నర్ శివప్రతాప్ శుక్లా తన ప్రసంగంలో వివరించారని తెలిపారు. గవర్నర్ ప్రసంగం రాష్ట్ర ప్రభుత్వానికి రోడ్ మ్యాప్ లాంటిదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించాల్సిన సమయం అయిపోయిందని అన్నారు. ప్రభుత్వ భవిష్యత్ ప్రణాళికలు, ప్రజలకు ఏం చేయబోతున్నామనే విషయంపై దృష్టి సారించాలని సూచించారు. సభలో మాట్లాడే అంశాలపై ప్రభుత్వ విప్‌ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. సభలో చర్చ పక్కదారి పట్టకుండా, సభా సమయం వృథా కాకుండా సమర్థవంతంగా నడిపేలా చూడాలని దిశానిర్దేశర చేశారు. కేసీఆర్ హయాంలో.. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడటానికి తమకు సమయం ఇవ్వలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. సీఎల్పీ నేతగా ఉన్న మల్లు భట్టి విక్రమార్కకు, జానారెడ్డికి కూడా మైక్ ఇవ్వలేదని ఆగ్రహించారు. సెషన్ మొత్తం సస్పెండ్ చేసి ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు తనను సభకు రాకుండా చేశారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో హాజరు విషయంలో ఎమ్మెల్యేలు నిర్లక్ష్యం వహించొద్దని హుకుం జారీ చేశారు. మహిళా శాసన సభ్యులు హాజరుతో పాటు చర్చల్లో పాల్గొనాలని మార్గనిర్దేశర చేశారు. సభా చర్చల్లో మహిళా సభ్యుల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ఇది మన ప్రభుత్వం.. ఇప్పుడు మనం వేసుకునే రోడ్ మ్యాప్‌నే వచ్చే ఎన్నికలకు అజెండా అవుతుందని అన్నారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యపై ఫోకస్ పెట్టాలని ఆదేశించారు. 99 రోజుల ప్రజాపాలన– ప్రగతి ప్రణాళికను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.అసెంబ్లీ కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర రాష్ట్రాల్లో పర్యటించి పలు సమస్యలు, ఆయా ప్రభుత్వ విధానాలను అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. రాజకీయాల్లో వ్యక్తిగత డ్యామేజీ ఉండదని.. అది వ్యవస్థ మొత్తాన్ని డ్యామేజ్ చేస్తోందని అన్నారు. వ్యవస్థను నిలబెట్టుకుంటేనే రాజకీయాల్లో మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ, ప్రభుత్వ పరమైన లైన్‌లోనే అందరూ స్పందించాలని సూచించారు.

# యుద్ధం ఆగదు.. కాల్పులు విరమించం

(మొదటి పేజీ తరువాయి)

చర్చలు ఇరాన్ కోరుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాదనను ఇరాన్ విదేశాంగ మంత్రి తోసిపుచ్చారు, తక్షణ ఉద్రిక్తతను తగ్గించే అవకాశం లేదని ఇరాన్ ఆలోచనను సూచిస్తోంది.అదే సమయంలో, ఇజ్రాయెల్ దక్షిణ లెబనాన్‌పై కొత్త దాడులను ప్రారంభించింది, సరిహద్దులో ట్యాంకులు దళాలను మోహరించింది. లెబనాన్‌లో మరణాల సంఖ్య 850కి పెరిగింది, వీరిలో 100 మందికి పైగా చిన్నారులు ఉన్నారు. పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య, ప్రపంచ మార్కెట్లకు భరోసా ఇచ్చే ప్రయత్నంగా కనిపించే విధంగా, ఇరాన్‌తో యుద్ధం "రాబోయే కొన్ని వారాల్లో" ముగియాలని తాను ఆశిస్తున్నట్లు అమెరికా ఇంధన కార్యదర్శి క్రిస్ రైట్ అన్నారు.ఈ ప్రాంతం అంతటా వివాదం కూడా విస్తరించింది. యుఎస్ దౌత్య మిషన్ ఉన్న బాగ్దాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని రాకెట్లు డ్రోన్లు లక్ష్యంగా చేసుకున్నాయి -- బహ్రెయిన్, కువైట్, ఖతార్ సౌదీ అరేబియా డ్రోన్లు క్షిపణులను అడ్డగించాయని నివేదించాయి. పొరుగు దేశాలు తమ పౌరులపై దాడులను ప్రోత్సహిస్తున్నాయని ఇరాన్ ఆరోపించింది. అమెరికా దళాలకు ఆతిథ్యం ఇస్తున్న కొన్ని పొరుగు దేశాలు ఇరాన్‌పై దాడులను ప్రోత్సహిస్తున్నాయని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి ఆరోపించారు.ఇజ్రాయెల్ యునైటెడ్ స్టేట్స్ నిర్వహించిన ఉమ్మడి దాడుల్లో 200 మందికి పైగా పిల్లలతో సహా వందలాది మంది ఇరానియన్ పౌరులు మరణించారని అరాఘ్చి అన్నారు.కొన్ని పొరుగు దేశాలు తమ భూభాగాన్ని దాడులకు ఉపయోగించుకోవడానికి అనుమతించడం ద్వారా ఇరానియన్ల హత్యను కూడా ప్రోత్సహిస్తున్నాయని ఆయన ఆరోపించారు. తమ దేశాల వైఖరులను వెంటనే స్పష్టం చేయాలి" అని ఆయన జోడించారు. యుద్ధం ముగియాలి కాబట్టి శత్రువులు మళ్లీ అలాంటి దాడులకు ప్రయత్నించకూడదు, ప్రస్తుత సంఘర్షణ భవిష్యత్తులో తన ప్రత్యర్థులు ఇలాంటి దాడులకు ప్రయత్నించకుండా నిరోధించే విధంగా ముగియాలని అన్నారు.విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి మాట్లాడుతూ, కాల్పుల విరమణకు వ్యతిరేకంగా టెహ్రాన్ వైఖరి అంటే అది యుద్ధాన్ని కోరుకుంటున్నట్లు కాదు, కానీ వివాదం నిర్ణయాత్మకంగా ముగియాలని అన్నారు. "మేము కాల్పుల విరమణ కోరుకోవడం లేదని చెప్పడానికి కారణం మనం యుద్ధాన్ని కోరుకుంటున్నాం కాబట్టి కాదు, ఈసారి ఈ యుద్ధం మన శత్రువులు ఈ దాడులను పునరావృతం చేయాలని ఎప్పుడూ అనుకోని విధంగా ముగియాలి" అని అరఘ్చి అన్నారు.ఇరాన్ కొత్త సుప్రీం నాయకుడు మొజ్తాబా ఖమేనీ తన దివంగత తండ్రి నియమించిన అధికారులు కొత్త నియామకాలు అవసరం లేకుండా తమ పదవుల్లోనే ఉండాలని ఆదేశిస్తూ లిఖితపూర్వక ఉత్తర్వు జారీ చేశారు.నాయకత్వ మార్పు తర్వాత కొంతమంది అధికారులు వారి స్థితి గురించి వివరణ కోరిన తర్వాత ఈ ఉత్తర్వు వచ్చింది. "అమరవీరుడు నేరుగా నియమించిన సంస్థల కొంతమంది మేనేజర్లు అధికారుల నుండి విచారణల తరువాత, వారిలో ఎవరికీ ప్రస్తుతానికి నియామకాన్ని పునరుద్ధరించాల్సిన అవసరం లేదని నేను ఇందుమూలంగా ప్రకటిస్తున్నాను" అని సోమవారం విడుదల చేసిన డిక్రీ పేర్కొంది.ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి సోమవారం మాట్లాడుతూ, ఖూ ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో వందలాది మంది ఇరానియన్ పౌరులు మరణించారని, వీరిలో 200 మందికి పైగా చిన్నారులు ఉన్నారని, కొన్ని పొరుగు దేశాలు దాడులకు వీలు కల్పించాయని ఆరోపించారు.


# ఆరు గ్యారెంటీలపై అసెంబ్లీలో నిలదీస్తాం

(మొదటి పేజీ తరువాయి)

చట్టబద్ధత కల్పించలేదని విమర్శించారు. ఆనాడు గవర్నర్‌తో చట్టబద్ధత కల్పిస్తామని చెప్పించారని తెలిపారు. పంటల వేసే నాటికి కేసీఆర్ రైతు బంధు నిధులు వేసేవారని కేటీఆర్ గుర్తుచేశారు. రాహుల్ బంధు కాదు.. రైతుబంధు వేయాలని కోరారు. రైతులకు వెన్నుపోటు.. రాహుల్‌కు వెయ్యి కోట్లా అని నిలదీస్తామని అన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాల ఊసే లేదని.. రైతుబంధుకు దిక్కే లేదని విమర్శించారు.

వృద్ధులు పింఛన్లు, రైతులు, రైతు కూలీలు రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. జాబ్ క్యాలెండర్‌లో ఉత్త క్యాలెండర్ తప్ప జాబ్‌లు కనిపించడం లేదని అన్నారు. ఇలా అన్ని వర్గాలను కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని అన్నారు. ఆరు గ్యారంటీలకు రేవంత్ సర్కార్ మంగళం పడిందని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలపై అసెంబ్లీలో నిలదీస్తామని స్పష్టం చేశారు.

# నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం






**హైదరాబాద్ ,మార్చి 16 :** ప్రజాకవి, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాన్ని కేంద్రం ప్రకటించింది. కోవిడ్–19 సమయంలో సమాజంలోని వేదన, భయం, మానవీయ కోణాలను వ్యక్తపరుస్తూ సిధారెడ్డి రచించిన 'అనిమేష' గ్రంథానికి గాను ఈ అవార్డు ప్రకటించినట్లు అకాడమీ తెలిపింది.ఈ నెల 31న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో అవార్డును అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జగిత్యాలకు చెందిన కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు , ప్రధాన అడ్మిన్ కవయిత్రి అయిత అనిత, మద్దెల సరోజన, లక్కరాజు శ్రీలక్ష్మి, ములస్తం లావణ్య, కటుకం కవిత, మాడిశెట్టి శ్రీనివాస్, ఓదెల గంగాధర్, డా. శ్యామ్ సుందర్, రుద్రాంగి కమల, రుద్ర మాణిక్యం తదితరులు హర్షం వెలిబుచ్చారు.

# ఎపిలో పదోతరగతి పరీక్షలు ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

చేరుకోవాలని విద్యా శాఖ అధికారులు సూచించడంతో గంట ముందుగానే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. విద్యార్థులను వారి తల్లి తండ్రులు,పాఠశాల ఉపాధ్యాయులు వెంట వచ్చి పరీక్ష కేంద్రాలకు తీసుకొచ్చారు. బస్సులో, ఆటోల్లో, బైక్ లు మీద తల్లి తండ్రులు, ప్రైవేటు స్కూళు యాజమాన్యాలు విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు హాల్ టికెట్స్ నెంబర్ ఆధారంగా రూం కేటాయింపు చూసుకున్నారు. అనంతరం అరగంట ముందు విద్యార్థులను పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించారు. విద్యార్థులు దగ్గర ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు ఉన్నాయా అనేది చెక్ చేసి పరిశీలించి లోపలికి పంపించారు. బాలురకు పురుషులు, బాలికలకు స్త్రీ సిబ్బంది చెక్ చేసి లోపలికి అనుమతించారు. రాష్ట్రంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఏప్రిల్ 1వ తేదీతో ఈ పరీక్షలు ముగియనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఈ పరీక్ష నిర్వహించనున్నారు. ప్రత్యేక పరిస్థితుల్లో 10 గంటల వరకు పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారు. ఈ పరీక్షలకు సంబంధించి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. విద్యార్థుల హాల్ టికెట్ చూపించి, ఆర్టీసీ బస్సుల్లో పరీక్షా కేంద్రాలకు ఉచితంగా చేరుకోవచ్చు. ఈ ఏడాది మొత్తం 6,40,916 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు.విద్యార్థులు వెంట వచ్చిన తల్లి తండ్రులు,ఉపాధ్యాయులు స్నేహితులు బెస్ట్ ఆఫ్ లక్ చెబుతూ వారికి ధైర్యం చెబుతూ శుభాకాంక్షలు తెలియజేసారు. పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఈ పరీక్ష లు రాస్తున్న విద్యార్థులందరికీ రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. ఏ మాత్రం ఒత్తిడికి గురికావద్దు. ప్రశాంతంగా ఉండండి అంటూ విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. ఈ పరీక్షల్లో 100 శాతం మీ ప్రతిభను ప్రదర్శించే సమయం ఇదని విద్యార్థులకు మంత్రి సూచించారు. ప్రణాళికాబద్ధంగా పరీక్షలు రాయండంటూ వారికి ఆయన స్పష్టం చేశారు. విజయం మీదే. ఆల్ ది బెస్ట్ అంటూ వారికి మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు చెప్పారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా 10వ తరగతి విద్యార్థులకు మంత్రి లోకేశ్ శుభాకాంక్షలు చెప్పారు.

# ఒక మనిషి త్యాగం ..ఒక జాతి గౌరవం

(మొదటి పేజీ తరువాయి)

ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొని ప్రసంగించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను 'ఉస్తాద్ భగత్ సింగ్' అని మంత్రి సంబోధించారు. 'ఒక మనిషి త్యాగం ఒక జాతి గౌరవం. ఒక మనిషి మరణం ఒక రాష్ట్రం' అని అమరజీవి త్యాగాన్ని స్మరించుకున్నారు. 'అమరజీవి... చిరంజీవి' అని పేర్కొన్నారు. ఈ విగ్రహానికి 'ఏపీ ఆత్మగౌరవం స్టాట్యూ ఆఫ్ సాక్రి÷ల్గ÷స్' అనే పేరు పెట్టాలని కోరినట్లు లోకేశ్ తెలిపారు. యువగళం పాదయాత్రలో ఆర్యవైశ్య సోదరులను కలసి హామీ ఇచ్చానని.. 'అమరావతిలోనే పొట్టి శ్రీరాములు విగ్రహం పెడతామని చెప్పి.. చేసి చూపించాం' అని మంత్రి గుర్తుచేశారు. ఒక రోజు ఉపవాసం చేయాలంటే ఇబ్బంది పడతామని... కానీ తెలుగు ప్రజల కోసం, జాతి కోసం పొట్టి శ్రీరాములు దీక్ష చేశారన్నారు. ఈ చరిత్రను భావితరాలు గుర్తుపెట్టుకునే విధంగా ఇక్కడ విగ్రహం ఏర్పాటు చేశామని వెల్లడించారు. అనుకున్న సమయానికి విగ్రహం సిద్ధం చేశామని మంత్రి తెలిపారు. ఆర్యవైశ్య సోదరులను ఆదర్శంగా తీసుకోవాలని సీఎం క్యాబినెట్‌లో చెప్పానని లోకేశ్ పేర్కొన్నారు. దళితులకు ఆలయ ప్రవేశం కోసం అమరజీవి కృషి చేశారని తెలిపారు. ఆయన స్ఫూర్తితోనే యువగళం పాదయాత్ర చేశానని చెప్పుకొచ్చారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం మొదటి అడుగు ఆయనే వేశారన్నారు. పొట్టి శ్రీరాములు పేరుతో ఒక కాయిన్ రిలీజ్ చేయాలని కోరానని.. కేంద్రంతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# తెలుగు జాతి కోసం ప్రాణ త్యాగం..అమరజీవి పొట్టి శ్రీరాములు

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ సహా పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం నాయకులు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. పొట్టి శ్రీరాములు మన గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహానుభావుడని అన్నారు. స్వాతంత్య్ర సమర కాలంలో మహాత్మా గాంధీ 'నా వెంట 11 మంది ఉంటే దేశానికి స్వాతంత్య్రం తీసుకురాగలను' అన్న మాటలను గుర్తుచేశారు. అలాంటి మహనీయుల త్యాగాల వల్లే మనకు స్వేచ్ఛ లభించిందని ఆయన తెలిపారు. తాను పొట్టి శ్రీరాములు గారిని ప్రత్యక్షంగా కలిసే అవకాశం పొందలేదని, అయితే వారి కుటుంబ సభ్యులను చూడటం ద్వారా వారి త్యాగాలను గుర్తు చేసుకునే అవకాశం లభించిందని పవన్ కళ్యాణ్ అన్నారు. అమరావతి నడిబొడ్డున పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మార్చి 31 వరకు తెలంగాణ అసెంబ్లీ

(మొదటి పేజీ తరువాయి)

మార్చి 16 నుంచి మార్చి 31 వరకు సమావేశాలను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. సోమవారం ఉదయం గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగంతో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం అనంతరం స్పీకర్ సభను మంగళవారం వాయిదా వేశారు. అనంతరం స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై చర్చించారు. మార్చి 17, 18న గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదం తెలిపే తీర్మానంపై చర్చ జరగనుంది. ఈనెల 20న అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెను ప్రవేశపెట్టనుంది. ఆపై 23 నుంచి 26 వరకు బడ్జెట్‌పై చర్చలు జరపనున్నారు. మార్చి 31న ద్రవ్య వినిమియ బిల్లుపై చర్చ జరగనుంది. అలాగే ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి అసెంబ్లీకి సెలవులు ప్రకటించనున్నారు. బీఏసీ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. బీఆర్ఎస్ నుంచి హరీశ్ రావు, కేపీ వివేక్ హాజరవగా.. బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు సమావేశంలో పాల్గొన్నారు.

# జనాభా ప్రాతిపదికన బిసిలకు కేటాయింపులు

## ● డిప్యూటి సిఎం భట్టితో బిసి మంత్రుల భేటీ

**హైదరాబాద్ ,మార్చి 15 :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఛాంబర్‌లో కాంగ్రెస్ బీసీ ఎమ్మెల్యేలు సోమవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మహేష్ గౌడ్, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీలకు జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులపై చర్చించారు. బీసీ ప్రైవేట్ బిల్‌పై కూడా చర్చ జరిగింది. తెలంగాణ బ్జడెట్ సమావేశాల నేపథ్యంలో సీఎల్పీ సోమవారం సమావేశం అయింది. సమావేశం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతలకు దిశా నిర్దేశర చేశారు. అసెంబ్లీ సమావేశాలకు సభ్యులంతా తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. ఏదో ఒక సాకు చెప్పి సభ్యులు గైర్హాజరు కావద్దని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు వివిధ అంశాలపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. సీఎల్పీకి పలువురు ఎమ్మెల్యేలు హాజరు కాకపోవడంపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రామప్ప దేవాలయంను సందర్శించిన జర్మనీ దేశస్తులు







**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 16( పీపుల్స్ న్యూస్):** మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయాన్ని సోమవారం జర్మనీ దేశానికీ చెందిన మిచెల్, లుడ్విగ్ లు సందర్శించారు. ఈ సందర్భంగా వాళ్లు ఆలయంలో పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్లు తీర్థప్రసాదాలు అందజేశారు. రామప్ప చరిత్ర శిల్పకళ ప్రాముఖ్యతను టూరిజం గార్డ్ గోరంట్ల విజయకుమార్ వివరించారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ ఆలయ శిల్పకళ చాలా వండర్ఫుల్ గా ఉందని కొనియాడారు. అనంతర రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట టూరిస్ట్ పోలీసులు శ్రీనివాస్, బద్రు, పురావస్తు శాఖ దేవాదాయ శాఖ సిబ్బంది ఉన్నారు.

## ప్రజావాణి ని గ్రామస్తులు సద్వినిగం చేసుకోవాలి సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న





**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 16( పీపుల్స్ న్యూస్)** ములుగు జిల్లా గోవిందరావు పేట మండలం గాంధీనగర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న ఆధ్వర్యం లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ నుండి లైన్ ఇన్స్పెక్టర్ రామచందర్ పోలీసు శాఖ నుండి విలేజ్ పోలీస్ ఆఫీసర్ నరోత్తం రెడ్డి ఏఎస్ఐ హాజరైనారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రజావాణి మంచి వేదిక అని ఈ అవకాశాన్ని గ్రామస్తులు సభ్యులు చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి భారతి, ఉప సర్పంచ్ వల్లపు మహేష్, వార్డు సభ్యులు,కూరాకుల సురేష్,లాకావత్ ఈర్య, లిక్కి కుమారస్వామి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

### ములుగు ఎస్సై యు ఉపేందర్ రావ్



**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 16(పీపుల్స్ న్యూస్)** ములుగు జిల్లా కేంద్రంలో మార్కెట్ సమీపంలో గల సయ్యద్ రఫీ s/o ఖాజా మూయినుద్దీన్ అనే వ్యక్తి ఇంట్లో28.55 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టి వేయడం జరిగింది సయ్యద్ రఫీ ఇండ్ల శంకర్ S/o రాజయ్య R/o జాకారం అనే వ్యక్తులు ఇద్దరు కలిసి ములుగు చుట్టుపక్కల ప్రాంతాల్లోనే వినియోగదారులు రేషన్ షాపు నుండి ప్రభుత్వం సరఫరా చేసే బియ్యాన్ని తక్కువ ధరకు కొని వాటిని మహారాష్ట్రకు ఎగుమతి చేయడం జరుగుతుంది, అనే నమ్మదగిన సమాచారాన్ని అందుకున్న ములుగు ఎస్సై యు ఉపేందర్ రావు తన సిబ్బందితో దాడు నిర్వహించగా సయ్యద్ రఫీ అనే వ్యక్తి ఇంట్లో 28.55 క్వింటాళ్ల అక్రమంగా నిల్వచేసిన ప్రభుత్వం సరఫరా చేసే బియ్యాన్ని పట్టి వేయడం జరిగింది, వెంటనే అట్టి బియ్యాన్ని నిబంధనల ప్రకారం ప్రభుత్వ గోదాముకు తరలించడం జరిగింది అదే విధంగా అట్టి వ్యక్తిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేయడం జరుగుతుంది అని ములుగు ఎస్సై తెలిపినారు ఇట్టి దాడి లో ములుగు ఎస్సై యు. ఉపేందర్ రావు తో పాటు రెండవ ఎస్సై బి. చంద్రశేఖర్ సివిల్ టీజీఎస్పీ సిబ్బంది పాల్గొనడం జరిగింది

## మానవత్వం చాటుకున్న మొగుళ్లపల్లి ఎస్సై సురేష్

**మొగుళ్ళ పల్లి ప్రతినిధి మార్చి 16 (పీపుల్స్ న్యూస్):** గత రెండు రోజుల క్రితం కోర్కిశాల గ్రామంలో వ్యవసాయ బావి పూటీక తీస్తున్న సందర్భంలో ప్రమాదవశాత్తు ట్రైను బావిలో పడి ముగ్గురు రైతులు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై సురేష్ మొగుళ్లపల్లి తన సిబ్బందితో కేవలం 15 నిమిషాల టైంలో హుటాహుటిన సంఘటన జరిగిన స్థలానికి చేరుకొని బావిలో పడి ఉన్న మృతదేహాలను గ్రామంలోని స్థానికుల సహకారంతో తీవ్ర గాయాలతో ఉన్న మోహన్ రావు ప్రాణాలు కాపాడి అలాగే మృతదేహాలను బయటకు తీసి అంబులెన్స్ ద్వారా చిట్యాల హాస్పిటల్ కి తరలించిన ఎస్సై కి అలాగే పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్స్ అందరికీ ధన్యవాదాలు

# జిల్లాస్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

### బాలల హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు.





**ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 16( పీపుల్స్ న్యూస్):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలలో భాగంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సమావేశమును జిల్లా సంక్షేమ అధికారి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు హాజరై మాట్లాడుతూ మన జిల్లాలో నూతనంగా జిల్లా బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ జిల్లా బాలల పరిరక్షణ కమిటీ జిల్లా కలెక్టర్ చైర్మన్ గా 14 మంది జిల్లా అధికారులు సభ్యులుగా ఉంటారన్నారు. జిల్లాలో ఉన్న మండల, గ్రామ, వార్డు బాలల పరిరక్షణ కమిటీలను సమన్వయం పరుస్తూ జిల్లాలోని బాలలకు సంబంధించిన సమస్యలు పరిష్కరిస్తుందని అన్నారు.జిల్లాలోని బాలల రక్షణ పై అవగాహన కల్పించడం, ఆరు సంవత్సరాల పైబడిన బాలలందరూ బడికి వెళ్లేలా చూడడం, బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారిని తిరిగి బడిలో చేర్పించడం, బాలల హక్కులకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించడం, గ్రామ సభల్లో బాలల గురించి చర్చించేలా చూడటం, బాల్యవివాహాల వల్ల,పిల్లలను పనిలోకి పంపించడం వల్ల ఎదురయ్యే అనర్థాలను గుర్తించి అవగాహన కార్యక్రమాల నిర్వహిస్తూ జిల్లాలోని అన్ని గ్రామాలను బాలల స్నేహపూర్వక గ్రామంగా, బాలల ఆదర్శ గ్రామాలుగా మార్చేందుకు కృషి దిశగా జిల్లా బాలల పరిరక్షణ కమిటీ చర్యలు తీసుకుంటుందని తెలిపారు.జిల్లాలోని బాలల హక్కుల సంరక్షణ కొరకు పని చేసే జిల్లా బాలల పరిరక్షణ విభాగం చైల్డ్ హెల్ప్ లైన్ తదితర సంస్థలని పర్యవేక్షిస్తూ ఉన్నతమైన సేవలను బాలలకు అందేలాగా ఈ కమిటీ చూస్తుందనీ జిల్లా సంక్షేమ అధికారిని ప్రేమ లత తెలిపారు.జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె ఓంకార్ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ ద్వారా జిల్లాలో చేపట్టిన వివిధ కార్యక్రమాలను కమిటీ సభ్యులకు వివరించారు. అనంతరం అదనపు కలెక్టర్ కమిటీ సభ్యులతో కలసి పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వివిధ జిల్లా అధికారులు జిల్లా బాలల పరిరక్షణ విభాగం సిబ్బంది చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి బౌద్ధ స్తూపం వద్ద మౌలిక వసతుల కోసం వినతి



**ఖమ్మం / నేలకొండపల్లి /మార్చ్ 16/(పీపుల్స్ న్యూస్ ):** ఖమ్మం జిల్లా నెలకొండపల్లి ప్రాంతంలో ఉన్న చారిత్రాత్మక బౌద్ధ స్తూపం వద్ద మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ ఆల్ ఇండియా భిక్కు సంఘ ప్రతినిధులు జిల్లా పరిపాలన అధికారిని కలిసి వినతి పత్రం సమర్పించారు. గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా భిక్కు సంఘ కోఆర్డినేటర్ భిక్కు సద్ధారక్కిత ఈ వినతి పత్రాన్ని అందజేశారు.నెలకొండపల్లి బౌద్ధ స్తూపం దేశ విదేశాల నుండి వచ్చే పర్యాటకులు, భక్తులను ఆకర్షించే ప్రముఖ బౌద్ధ వారసత్వ క్షేత్రంగా ఉన్నప్పటికీ అక్కడ తాగునీరు, ప్రజా మరుగుదొడ్లు, విద్యుత్ మరియు సరైన లైటింగ్ వంటి ప్రాథమిక సదుపాయాలు లేకపోవడం వల్ల సందర్శకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు మరియు చిన్నపిల్లలు ఎక్కువగా ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.ఇప్పటికే పలుమార్లు సంబంధిత అధికారులకు వినతులు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల నెలకొండపల్లి బౌద్ధ స్తూపం వద్ద వెంటనే తాగునీటి సదుపాయం ఏర్పాటు చేయడం, ప్రజా మరుగుదొడ్లు నిర్మించడం, విద్యుత్ మరియు సరైన లైటింగ్ సదుపాయాలు కల్పించడం వంటి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ సదుపాయాలు ఏర్పాటు చేస్తే పర్యాటకులకు సౌకర్యం కలగడంతో పాటు చారిత్రాత్మక బౌద్ధ వారసత్వ స్థలానికి మరింత ప్రాధాన్యం పెరుగుతుందని భిక్కు సంఘ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ విషయంపై జిల్లా పరిపాలన అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఫతేనగర్ భగత్ సింగ్ పార్క్ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

### -- ముఖ్య అతిథితో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో కలిసి మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్





**బాలానగర్ : మార్చి 16 ( పీపుల్స్ న్యూస్):** మల్కాజ్గిరి మున్సిపల్ కమిషనరేట్ పరిధిలోని కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ డివిజన్ పరిధిలో భగత్ సింగ్ పార్క్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ నిర్వహించగా ముఖ్య అతిథిగా కూకట్పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. ఈ వేడుకలకు 800కి పైగా మహిళలు పెద్ద సంఖ్యలో హాజరైన ప్రతి మహిళకు మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ సొంత నిధుల తో చీరలను బహుకరించారు. మహిళల ఉత్సాహ భరితం మైన పాల్గొన్న ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ మహిళలు కుటుంబం మరియు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. సమాజ పురోగతిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని, కుటుంబాన్ని సమర్థంగా నడిపిస్తూ సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తున్నా రని ఆయన పేర్కొన్నారు. మహిళల శక్తి దేశ అభివృద్ధికి పునాది అని చెప్పిన ఆయన, మహిళలు విద్య, ఉద్యోగాలు, వ్యాపార రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహిళల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని ఆయన తెలిపారు. ముఖ్యంగా కళ్యాణ లక్ష్మి వంటి పథకాలు పేద కుటుంబాల అమ్మాయిల వివాహాలకు ఎంతో సహాయ పడు తున్నాయని, ఈ పథకం ద్వారా వేలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను తీసుకువచ్చి మహిళలను ప్రోత్సహిస్తోందని చెప్పారు. నేటి కార్యక్రమ నిర్వాహకుడు పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ ఫతేనగర్ ప్రాంతంలోని మహిళల అభివృద్ధి కోసం తాను ఎప్పుడూ కృషి చేస్తానని తెలిపారు.మహిళలు సమాజంలో గొప్ప స్థానం సంపాదించాలని, వారికి అవసరమైన అవకాశాలు కల్పించేందుకు నాయకులు ముందుకు రావాలని ఆయన అన్నారు. మహిళల శక్తి సమాజాన్ని ముందుకు నడిపించే గొప్ప శక్తి అని, మహిళలు శక్తివంతంగా ఎదిగితే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళల కోసం ప్రత్యేకంగా వినోదాత్మక ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని ఆనందంగా జరుపుకున్నారు. కార్యక్రమం అంతటా మహిళల ఉత్సాహం, ఐక్యత ప్రత్యేకంగా కనిపించింది. చివరిగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఫతేనగర్ ప్రాంతంలో ఈ వేడుకలు మహిళలకు ప్రేరణగా నిలిచాయని నిర్వాహకులు తెలిపారు.

# ఇరాన్‌పై అమెరికా--ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ సీపీఐ నిరసన ర్యాలీ

### -- సీపీఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ



**బాలానగర్ : మార్చి 16 ( పీపుల్స్ న్యూస్) :** సీపీఐ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు కూకట్‌పల్లి మండలంలో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు చేపడుతున్న దాడులను ఖండిస్తూ సీపీఐ నాయకులు, కార్యకర్తలు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. గ్యాస్ ధరల పెంపును వెంటనే తగ్గించాలని, యుద్ధాన్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ శ్రీశ్రీ నగర్ సీపీఐ పార్టీ కార్యాలయం నుండి ప్రశాంతి నగర్ మెయిన్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రపంచంలో యుద్ధ వాతావరణం కొనసాగడం వల్ల సామాన్య ప్రజల జీవన విధానంపై తీవ్ర ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దాడులను తక్షణమే నిలిపివేయాలని, అంతర్జాతీయ స్థాయిలో శాంతి నెలకొల్పాలని కోరారు. పెరుగుతున్న గ్యాస్ ధరలు ప్రజలపై భారంగా మారుతున్నాయని, వెంటనే వాటిని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమం శ్రీశ్రీ నగర్ సీపీఐ శాఖ అధ్యక్షుడు మరియు కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సీపీఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ హాజరై మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం యుద్ధాలను నిలిపివేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంగన్న, జి. రాములు, ఉమాదేవి, కిష్టప్ప, పాండు, కే. నారాయణ తదితరులు పాల్గొన్నారు. ప్రపంచ శాంతి వర్ధిల్లాలని, యుద్ధాలను ఆపాలని నినాదాలు చేస్తూ సీపీఐ నాయకులు తమ నిరసనను తెలియజేశారు.

## రంజాన్ పర్వదిన మాసం సందర్భంగా శాంతి, సహనానికి ప్రతీక

**-- టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**



**బాలానగర్ : మార్చి 16 ( పీపుల్స్ న్యూస్)** కూకట్‌పల్లి నియోజకవర్గం మూసా పేట సర్కిల్ భరత్ నగర్ కాలనీలో సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ముస్లిం సోదరులకు స్వయంగా కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు అత్యంత పవిత్రమైన మాసం రంజాన్ అని, ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, సేవా కార్యక్రమాలతో ఈ నెలను ఆచరించడం గొప్ప సంప్రదాయం అని అన్నారు. సమాజంలో శాంతి, సౌహార్ధం, పరస్పర గౌరవాన్ని పెంపొందించే ఈ పవిత్ర మాసాన్ని శాంతి యుత వాతావరణంలో జరుపుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి కుటుంబాలకు ఆయురారోగ్యాలు, శ్రేయస్సు కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు ఖలీల్ ఆధ్వర్యంలో బియ్యం, పప్పులు తదితర ఆహార పదార్థాలను ముస్లిం కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖలీల్, మహమ్మద్ షరీఫ్, బాకీ బాయ్, తూము సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై లైంగిక దాడి కి పాల్పడిన నింధితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష.



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, మార్చి 16 (పీపుల్స్ న్యూస్) :** అపరిపక్వ బాలికపై తీవ్ర లైంగిక దాడి కి పాల్పడిన నింధితుడికి దోషిగా తేల్చి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష తో పాటు రూ॥42,000/- జరిమానా విధించారు. బాధితురాలికి రూ. 5 లక్షల పరిహారంఇవ్వాలని ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు తీర్పు వెలువరించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..... పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో రంగారెడ్డి జిల్లా , బాలాపూర్ మండలం, జల్పల్లి గ్రామానికి చెందిని మెత్రే అజయ్ (26), ఆటో డ్రైవర్, తన సంరక్షణలో ఉన్న అపరిపక్వ బాలికపై తీవ్ర లైంగిక దాడి చేయడం వల్ల పోక్సో చట్టంలోని కఠిన నిబంధనలు వర్తింపజేయబడ్డాయి ఈ కేసును అప్పటి మహేశ్వరం ఏసీపీ బి. శ్రీనివాస్, (ప్రస్తుతం డీఎస్పీ నాగర్‌కర్నూల్) పి. లక్ష్మీకాంత్ రెడ్డి, అప్పటి ఏసీపీ మహేశ్వరం (ప్రస్తుతం ఏసీబీ హైదరాబాద్) విచారణ చేశారు. కోర్టులో ప్రభుత్వ తరఫున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు శోభా రాణి పి. సత్యనారాయణ సమర్ధవంతంగా వాదనలు వినిపించారు. విచారణాధికారులు, ప్రాసిక్యూషన్ బృందం, కోర్టు డ్యూటీ అధికారులు మరియు పోలీస్ సిబ్బంది సమన్వయంతో ఈ కేసులో విజయవంతంగా శిక్ష విధింపబడింది మహిళలు మరియు బాలలపై జరిగే నేరాలపై కఠిన చర్యలు తీసుకోవడంలో తెలంగాణ పోలీస్ శాఖ కట్టుబడి ఉంది. శాస్త్రీయ ఆధారాలతో మరియు సమర్థవంతమైన విచారణ ద్వారా న్యాయం సాధించేందుకు తెలంగాణ పోలీస్ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది.

## రాజ్య సభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షల వెలువ.





**పటాన్ చెరు, మార్చి 16 (పీపుల్స్ న్యూస్):** తెలంగాణ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ముఖ్యమంత్రి రాజకీయ సలహాదారు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేం నరేందర్ రెడ్డిని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ సోమవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేం నరేందర్ రెడ్డి కి రాజ్యసభ సీటు దక్కడం నమ్మకానికి దక్కిన గౌరవం అని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని మరోసారి నిరూపితమైందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మాజీ కౌన్సిలర్ గుండ్ల మహేందర్ రెడ్డి, ఇస్నాపూర్ కౌన్సిలర్ సంగనగారి గోపాల్ తదితరులు పాల్గొన్నారు..

## ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక

**మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి.**






**శేర్లింగంపల్లి, మార్చి 16 (పీపుల్స్ న్యూస్) :** ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకలని బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్,మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి అన్నారు. చందానగర్ డివిజన్ వేముకుంట బస్తీలో బొబ్బ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్,మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం మైనారిటీ మహిళలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌస్,శేఖర్,ప్రమోద్,సునిత,శిరీన్ తదితరులు పాల్గొన్నారు.


## విశ్వసాయి టౌన్‌షిప్‌లో రోడ్ల ఆక్రమణలు

**చర్యలు తీసుకోవాలని నివాసితుల డిమాండ్.**
**వ్యక్తులపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్.**





HYDRAA PRAJAVANI COMPLAINT DETAILS
Complaint Number
752/2026/CYB/HYDRAA
Unit
CYBERABAD
Zone
Balanagar - Medchal
Division
MEDCHAL
Complaint Type
ROADS ENCROACHMENT
Name
S Santosh
Phone
9000554499
Address
389/14, Suraram Colony, Jeedimetla, HYD.
Description
Encroachment of 30 feet road at Viswa Sai Township, Dundigal.
Created On
Feb 09, 2026, 12:24:19 pm
Attachment
(http://adoi.in/pvc/uploads/Complaints/1608/cFile_1770623660.pdf)



Vishwasai Township Association
(Regd. No. 1493-2017)
Sy. Nos. 615,616,617,618,619 R/ 620 And 621. Dundigal Village, Gandimaisamma, Medchal-Malkajgiri, Telangana.

President: Srinivasa Rao Ph. No: 9000507733
Vice President: Venkat Reddy V Ph. No: 9000554499
General Secretary: Narasimha Raju Ph. No: 9848682525
Joint Secretary: S. Pavani Ph. No: 9441858951
Treasurer: K. Megha Reddy Ph. No: 8008345123
Organizer Secretary: C. Vengama Naidu Ph. No: 9030277466
Executive Members: B. Venkatesh - 97059 39896, Jagan - 99492 10554, Gopal Reddy - 73860 66672, Srinivas Reddy - 94408 50608, Satish Yadav - 97031 74828, Shankar Reddy - 83746 61166, Biresh Yadav - 90308 52657, Ravinder Reddy - 83416 68119, Kumar Goud - 93910 50457, Narasimhulu - 98662 39677

Date. 16/03/2026

**కుత్బుల్లాపూర్ : మార్చి 16 (పీపుల్స్ న్యూస్):** ప్రజల సౌకర్యార్థం కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు ఏర్పాటు చేసుకున్న రోడ్డు స్థలాన్ని కబ్జా చేస్తున్న ఘటనలు రోజురోజుకు అధికమవుతున్నాయి. వాహనాల రాకపోకలు సాగించేందుకు వీలుగా ఉండే రోడ్లను కబ్జా చేసి అక్రమ షెడ్లు నిర్మాణం చేస్తున్న ఘటన తాజాగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ గండి మైసమ్మ పరిధిలో ఉన్న విశ్వసాయి టౌన్‌షిప్‌లో జరుగుతున్న అక్రమ రోడ్ ఆక్రమణలపై నివాసితులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు నుంచి నాలుగు నెలలుగా ఈ సమస్యపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించడం లేదని టౌన్‌షిప్ అసోసియేషన్ సభ్యులు ఆరోపిస్తున్నారు. విశ్వసాయి టౌన్‌షిప్ అసోసియేషన్ ,అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు వెంకట్ రెడ్డి, జనరల్ సెక్రటరీ నరసింహ రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సి. వెంకమ్మ నాయుడు, ఖజాంచి మేఘా రెడ్డి, సభ్యుడు రవీందర్ రెడ్డి తదితరులు తెలిపిన వివరాల ప్రకారం... టౌన్‌షిప్‌లోని లేఅవుట్ రోడ్లను కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించి షెడ్లు నిర్మిస్తున్నారని చెప్పారు.
ఈ విషయమై ప్రాజావాణి ఫిర్యాదు వ్యవస్థ ద్వారా పలుమార్లు ఫిర్యాదులు సమర్పించడంతో పాటు మునిసిపల్ కార్యాలయం మరియు మునిసిపల్ కమిషనర్‌కు కూడా అధికారికంగా వినతిపత్రాలు అందజేసినట్లు వారు తెలిపారు. అయినప్పటికీ ఇప్పటి వరకు సంబంధిత అధికారులు రోడ్ ఆక్రమణలను తొలగించేందుకు ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని అసోసియేషన్ సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్లను ఆక్రమించి కమర్షియల్ షెడ్లు నిర్మించడం వల్ల టౌన్‌షిప్‌లో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని, నివాసితులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని వారు తెలిపారు. సమస్యపై అధికారులు కాలయాపన చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కాబట్టి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విశ్వసాయి టౌన్‌షిప్‌లో జరిగిన అక్రమ రోడ్ ఆక్రమణలను తొలగించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మరియు ఆమోదించబడిన లేఅవుట్ రోడ్లను రక్షించాలని టౌన్‌షిప్ అసోసియేషన్ సభ్యులు కోరారు.

## 25 నుండి హైదరాబాదులో అఖిల భారత పోలీస్ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు

**డిజిపి బి. శివధర్ రెడ్డి**





**హైదరాబాద్,క్రైమ్ బ్యూరో, మార్చి 16, (పీపుల్స్ న్యూస్) :** హైదరాబాద్ వేదికగా ప్రతిష్ఠాత్మకమైన 74వ బి.ఎన్. మల్లిక్ మెమోరియల్ అఖిల భారత పోలీస్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి వెల్లడించారు. ఈ నెల 25వ తేదీ నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు వైభవంగా జరగనున్న ఈ క్రీడా సంబరానికి తెలంగాణ పోలీస్ శాఖ ఆతిథ్యం ఇవ్వనున్నట్లు డిజిపి తెలిపారు. ఈ టోర్నీలో దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు మరియు కేంద్ర సాయుధ బలగాల నుంచి క్రీడాకారులు తరలివస్తున్నారని పేర్కొన్నారు. ఈ మెగా టోర్నీ కోసం నగరంలోని ఆరు ప్రధాన మైదానాలను సిద్ధం చేశామని, ఇందులో గచ్చిబౌలిలోని జి.ఎం.సి బాలయోగి స్టేడియం, అజీజ్ నగర్‌లోని హెచ్.ఎఫ్.సి గొగ్గిన్స్ స్పోర్ట్స్ ఎరీనా, మొయినాబాద్ లోని శ్రీనిధి ఫుట్‌బాల్ క్లబ్ గ్రౌండ్, శివరాంపల్లిలోని జాతీయ పోలీస్ అకాడమీ మైదానం, గోల్కొండలోని ఆర్టిలరీ సెంటర్ గ్రౌండ్ , తెలంగాణ పోలీస్ అకాడమీ మైదానాలు ఉన్నాయని వివరించారు. గచ్చిబౌలి మరియు హెచ్.ఎఫ్.సి మైదానాల్లో రాత్రి సమయాల్లోనూ మ్యాచ్‌లు నిర్వహించేందుకు వీలుగా ఫ్లడ్ లైట్ల సౌకర్యం ఉందని ఆయన తెలిపారు. మార్చి 24న టీమ్ మేనేజర్ల సమావేశం మరియు డ్రా ఆఫ్ లాట్స్ నిర్వహించి, 25వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభ వేడుకలను నిర్వహిస్తామని, తొలి మ్యాచ్ లో తెలంగాణ పోలీస్ జట్టు ఆడుతుందని వెల్లడించారు. పోటీల నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఒక ఐపిఎస్ అధికారితో పాటు 13 మంది డీఎస్పీ/అసిస్టెంట్ కమాండెంట్ స్థాయి అధికారులు, 23 మంది ఇన్‌స్పెక్టర్లు మరియు 35 మంది టీమ్ మేనేజర్లు పర్యవేక్షిస్తారని ఆయన పేర్కొన్నారు. ఏప్రిల్ 5న ముగింపు వేడుకలతో ఈ క్రీడా సంబరం ముగుస్తుందని వివరించారు. ఈ ఛాంపియన్‌షిప్ లో పాల్గొనేందుకు ఇప్పటి వరకు పురుషుల విభాగంలో 37 జట్లు, మహిళల విభాగంలో 9 జట్లు ముందుకు వచ్చాయని డిజిపి తెలిపారు. టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు దరఖాస్తు చేసుకునేందుకు ఈరోజే చివరి తేదీ కావడంతో, మొత్తంగా 46 జట్లు ఈ ఫుట్‌బాల్ సమరంలో తలపడనున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌లో ప్రదర్శించనున్న ప్రత్యేక లోగోలను డిజిపి ఖరారు చేశారు. ఈ సమావేశంలో ఆర్.బి.వి.ఆర్.ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, శాంతి భద్రతల అదనపు డిజిపి మహేష్ ఎం. భగవత్, గ్రేహౌండ్స్ అదనపు డిజిపి అనిల్ కుమార్, టీజీఎస్పీ అదనపు డిజిపి సంజయ్ కుమార్ జైన్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐ జి పిలు చంద్రశేఖర్ రెడ్డి, రమేష్ నాయుడు, హైదరాబాద్ అదనపు సి పి తఫ్సిర్ ఇక్బాల్, జాయింట్ సిపి శ్వేతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో ప్రజల సమస్యలను పరిష్కరించాలి

**మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్**







**సనత్ నగర్,మార్చి 16 (పీపుల్స్ న్యూస్) :** అధికారులు సమన్వయంతో వ్యవహరిస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. సోమవారం ఆయన అమీర్ పేట లోని బుద్ధానగర్ లో వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. కాలనీలో నూతనంగా చేపట్టిన స్ట్రామ్ వాటర్ లైన్ పనులను పరిశీలించారు. స్ట్రామ్ వాటర్ లైన్ నిర్మాణ పనులు సక్రమంగా జరగడం లేదని, లెవెల్స్ ప్రకారం పైప్ లైన్ ఏర్పాటు చేయడం లేదని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు వివరించారు. నిర్మాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోకపోతే భవిష్యత్ లో తాము ఇబ్బందులకు గురి కావాల్సి ఉంటుందని ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్ట్రామ్ వాటర్ లైన్ పనుల తో డ్రైనేజీ లైన్ కూడా దెబ్బతిన్నదని, మరమ్మతులు చేసేలా చూడాలని కోరారు. తమ కాలనీలో ఉన్న ఇనుప విద్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్ట్రామ్ వాటర్ లైన్ పనుల అనంతరం ఇబ్బందులు తలెత్తకుండా ముందుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దెబ్బతిన్న డ్రైనేజీ లైన్ మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. స్ట్రామ్ వాటర్, డ్రైనేజీ లైన్ లు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసిన తర్వాతనే రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విద్యుత్ స్తంభాలు కూడా వెంటనే ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా అభివృద్ధి పనులలో అధికారులకు తమవంతు సహకారం అందించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, డివిజం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు ప్రవీణ్ రెడ్డి, అశోక్ యాదవ్, కూతురు నర్సింహ, కట్టా బలరాం, లలిత, గోపీలాల్ చౌహాన్, వేణు గౌడ్, గొలుసుల సత్యనారాయణ, వనం శ్రీనివాస్, హరిసింగ్, జితేందర్ శుక్లా, కాలనీ వాసులు రోజారెడ్డి, బాజీ, అనిల్, కృష్ణ, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్ మాతృమూర్తిని పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు..





**పటాన్ చెరు,మార్చి 16 (పీపుల్స్ న్యూస్) :** గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో హైదరాబాద్ లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మాతృమూర్తి గూడెం మాణెమ్మ ని సోమవారం ఉదయం రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు పరామర్శించారు. చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. భగవంతుడి ఆశీస్సులతో త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. హరీష్ రావుతో పాటు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి , నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి లు పాల్గొని పరామర్శించారు. ఎమ్మెల్యే జిఎంఆర్ తో పాటు వారి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సూచించారు

# రైతులకు ఇచ్చిన మాట ప్రకారం అమరావతి నిర్మాణం



**అమరావతి, మార్చి16:** రైతులకు మాట ఇచ్చిన ప్రకారం రాజధాని అమరావతిని నిర్మిస్తామని ఆంధ్రప్రదేశ్ పురపాలిక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ స్పష్టం చేశారు. సోమవారం రాజధాని అమరావతిలో హెచ్ఓడీ టవర్ల నిర్మాణంలో కీలక ఘట్టం చోటు చేసుకుంది. టవర్ -1కు మొదటి స్టీల్ డయాగ్రిడ్‌ను అమర్చే పనులను మంత్రి నారాయణ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అమరావతిలో జీఏడీ, హెచ్‌డీలకు మొత్తం 5 టవర్లు డయాగ్రిడ్ టెక్నాలజీతో నిర్మిస్తున్నామని చెప్పారు.జీఏడీ టవర్ మొత్తం 47 అంతస్తులతో మిగిలిన టవర్లు 40 అంతస్తులతో నిర్మిస్తున్నట్లు ఆయన వివరించారు. మొత్తం 53 లక్షల చదరపు అడుగు బిల్టప్ ఏరియాతో ఈ ఐదు టవర్ల నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. అధికార యంత్రాంగం మొత్తం ఒకేచోట ఉండేలా ఈ టవర్ల నిర్మాణం ప్లాన్ చేశామని తెలిపారు. ప్రజలకు ఏ అవసరం ఉన్నా ఒకే చోట అన్ని కార్యాలయాలు ఉండేలా డిజైన్ చేసినట్లు పేర్కొన్నారు.2028 అక్టోబర్ నాటికి అన్ని టవర్ల నిర్మాణం పూర్తి చేస్తామని ప్రకటించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్వార్టర్ల నిర్మాణం దాదాపుగా పూర్తి కావచ్చిందని తెలిపారు. ట్రంక్ రోడ్లు, లేఅవుట్ రోడ్లతోపాటు ప్రైవేట్ సంస్థల నిర్మాణాలు సైతం ప్రారంభమయ్యాయన్నారు. రాజధాని అమరావతిలో డయాగ్రిడ్ విధానంలో ఐదు ఐకానిక్ భవనాలను ప్రభుత్వం నిర్మిస్తున్న సంగతి తెలిసిందే.

# మద్యం స్కాం కేసులో మరో కీలక పరిణామం.. మరో నిందితుడిని విచారిస్తున్న సిట్

అమరావతి, మార్చి 16 : ఏపీ మద్యం స్కాం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ7 నిందితుడిగా ఉన్న ముప్పిడి అవినాశ్‌రెడ్డిని సిట్ అధికారులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. గుంటూరు జిల్లా జైల్లో రిమాండ్‌లో ఉన్న అతన్ని విజయవాడలోని సిట్ కార్యాలయానికి తరలించి ప్రశ్నిస్తున్నారు. మద్యం ముడుపుల వ్యవహారంలో షెల్ కంపెనీల ద్వారా భారీగా నగదు లావాదేవీలు జరిగాయని సిట్ అధికారులు ఇప్పటికే వెల్లడించారు. ఈ నేపథ్యంలో ముప్పిడి అవినాశ్‌రెడ్డి పాత్రపై అధికారులు మరింత సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు.విజయవాడ సిట్ కార్యాలయంలో విచారణ..మద్యం కేసులో అరెస్టయిన ముప్పిడి అవినాశ్‌రెడ్డి గుంటూరు జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. కోర్టు అనుమతితో అతన్ని సిట్ అధికారులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. అనంతరం భద్రతా ఏర్పాట్ల మధ్య అతన్ని విజయవాడ సిట్ కార్యాలయానికి తరలించారు. అక్కడ ప్రత్యేక విచారణ గదిలో అధికారులు అతన్ని ప్రశ్నిస్తున్నారు. ఈ విచారణ రెండు రోజుల పాటు కొనసాగనుంది. రేపు, ఎల్లుండి కూడా ముప్పిడి అవినాశ్‌రెడ్డిని ప్రశ్నించనున్నారు. అతని నుంచి మరిన్ని కీలక వివరాలు రాబట్టాలని సిట్ అధికారులు భావిస్తున్నారు.ఏ7 నిందితుడిగా ముప్పిడి అవినాశ్‌రెడ్డిఈ కేసులో ముప్పిడి అవినాశ్‌రెడ్డి ఏ--7 నిందితుడిగా ఉన్నారు. మద్యం ముడుపుల వ్యవహారంలో అతను కీలక పాత్ర పోషించినట్లు సిట్ విచారణలో బయటపడినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అక్రమంగా




వచ్చిన డబ్బును షెల్ కంపెనీల ద్వారా తరలించడం, లావాదేవీలు నిర్వహించడం వంటి కార్యకలాపాల్లో అతని పాత్ర ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం మద్యం వ్యాపారంలో వచ్చిన ముడుపులను వివిధ మార్గాల్లో తరలించేందుకు ప్రత్యేకంగా కొన్ని కంపెనీలు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఈ కంపెనీల ద్వారా డబ్బును ఒకచోట నుంచి మరోచోటికి మళ్లించడం జరిగిందని సిట్ అధికారులు భావిస్తున్నారు.ఏ--1 రాజ్ కసిరెడ్డికి సమీప బంధువుముప్పిడి అవినాశ్‌రెడ్డి ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఏ1 రాజ్ కెసిరెడ్డికి సమీప బంధువు అని సిట్ అధికారులు తెలిపారు. కుటుంబ సంబంధం కారణంగానే మద్యం అక్రమాల వ్యవహారంలో అతనికి కీలక బాధ్యతలు అప్పగించినట్లు అనుమా నిస్తున్నారు. రాజ్ కెసిరెడ్డి నిర్వహించిన వ్యాపార కార్యకలాపాల్లో అవినాశ్‌రెడ్డి కీలకంగా పాల్గొన్నారని సిట్ అధికారులు భావిస్తున్నారు. ముఖ్యంగా అక్రమంగా వచ్చిన డబ్బును భద్రపరచడం, మళ్లించడం, షెల్ కంపెనీల ద్వారా అకౌంట్లలో చూపించడం వంటి వ్యవహారాల్లో అతని పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.మద్యం ముడుపుల తరలింపుమద్యం ముడుపులను నేరుగా తరలించకుండా వాటిని కంపెనీల పేర్లతో లావాదేవీలు జరిగినట్లు చూపించి అక్రమంగా మళ్లించినట్లు తెలుస్తోంది. వీటి ద్వారా అక్రమంగా వచ్చిన డబ్బును చట్టబ ద్ధంగా వచ్చినట్లుగా చూపించే ప్రయత్నం చేస్తారు. ఈ కేసులో కూడా అలాంటి పద్ధతి ఉపయోగించినట్లు సిట్ అధికారులు చెబుతున్నారు. ముప్పిడి అవినాశ్‌రెడ్డి ఈ షెల్ కంపెనీల నిర్వహణలో కీలకంగా వ్యవహరించినట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు సమాచారం. కంపెనీల ఖాతాల ద్వారా భారీ మొత్తంలో డబ్బు బదిలీలు జరిగాయని అధికారులు గుర్తించారు.

# అమరజీవి విగ్రహానికి స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం

అమరావతి, మార్చి 16: అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహావిష్కరణ ఒక చరిత్ర అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. పొట్టి శ్రీరాములు అందరివాడని భావించి.. ప్రతి ఒక్కరూ ఈ విగ్రహావిష్కరణ కోసం కృషి చేశారన్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలిపారు. రాజధాని అమరావతి పూర్తయితే ఈ విగ్రహం మరింత అద్భుతంగా కనిపిస్తుందన్నారు. రాజధానిలోని శాఖమూరులో అమరజీవి పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్‌గా నామకరణం చేశామని చెప్పారు. అహింసా మార్గంలో ఆయన ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. పొట్టి శ్రీరాముల త్యాగం ఈ తరం వాళ్లు తెలుసుకోవాలన్నారు. స్ఫూర్తికి మారు పేరు ఆర్యవైశ్య సంఘమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో పొట్టి శ్రీరాములు పనిచేశారని తెలిపారు. అలాగే అనేక సామాజిక ఉద్యమాల్లో ఆయన భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ చేసి రాష్ట్రాన్ని సాధించి పెట్టారని చెప్పారు.ఇక రాజధాని అమరావతి నిర్మాణంలో ఎంతోమంది రైతుల త్యాగం ఉందన్నారు. రాజధాని నిర్మాణానికి 29 వేల మంది రైతులు.. 33 వేల ఎకరాల భూమి ఇచ్చారని గుర్తు చేశారు. ప్రపంచంలో



ఎక్కడా లేని విధంగా భారీ ల్యాండ్ పూలింగ్‌కు సహకరించారని వివరించారు. రాజధాని లేని రాష్ట్రంలో వైసీపీ.. మూడు ముక్కలాట ఆడిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిని గత పాలకులు స్మశానం అని అవహేళన చేశారని తెలిపారు.పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల ఆయన భారీ విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. 6 నెలల్లో మొదటి దశ పనులు పూర్తి చేశారని వివరించారు. రెండో దశ పనులను కూడా త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ విగ్రహం కోసం 26 టన్నుల కాంస్యం, 42 టన్నుల ఐరన్ వినియోగించారని సీఎం చంద్రబాబు చెప్పారు.గత ప్రభుత్వం పాలనతో బ్రాండ్ దెబ్బతిన్నదని.. తెలుగు జాతి ఇబ్బంది పడిందని గుర్తించి తాను, పవన్ కళ్యాణ్ ఇద్దరం కలసి నిలబడి.. బీజేపీతో కలిసి కూటమిగా జత కట్టామని వివరించారు. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేసిందన్నారు. 2027 గోదావరి పుష్కరాలకంటే ముందు పోలవరాన్ని జాతికి అంకితం చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. అమరావతిని మూడు ఏళ్లలో ఒక స్థాయికి తీసుకు వస్తామని స్పష్టం చేశారు. అమరావతిలో ఖర్చు ప్రభుత్వం డబ్బు కాదని.. ఇది ల్యాండ్ మానిటైజేషన్ ప్రాజెక్ట్ అని ఏపీ సీఎం వివరించారు.అమరావతి వల్ల సంక్షేమం సక్రమంగా జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మొన్నటి వరకూ ఆర్య వైశ్యులు వ్యాపారాలు చేసుకోవాలన్నా భయపడుతూ చేసుకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. రూ. 10 సంపాదిస్తే అందులో రూ.2 దానం చేసేది ఆర్య వైశ్య కులమని తెలిపారు. ఆర్య వైశ్యులను అనేక విధాలుగా పిలుస్తారని.. అందరిని అదే పేరుతో పిలచేలా త్వరలోనే జీవో జారీ చేస్తామని ప్రకటించారు. పొట్టి శ్రీరాములకు నిజమైన నివాళి ఇవ్వడమంటే.. ఏపీని నెంబర్ వన్‌గా నిలపడమేనని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు.లుగు జాతి కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవితెలుగు జాతి కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మద్రాస్ ప్రెసిడెన్సీలో తెలుగు ప్రజల ఇబ్బందులను ఆయన గుర్తించి.. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని ఆయన పేర్కొన్నారు.

# ఒక మనిషి త్యాగం ఒక జాతి గౌరవం.. ఒక రాష్ట్రం



**అమరావతి, మార్చి 16:** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా అమరావతిలోని శాఖమూరులో 58 అడుగుల ఎత్తైన భారీ విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ పాల్గొని ప్రసంగించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను 'ఉస్తాద్ భగత్ సింగ్' అని మంత్రి సంబోధించారు. 'ఒక మనిషి త్యాగం ఒక జాతి గౌరవం. ఒక మనిషి మరణం ఒక రాష్ట్రం' అని అమరజీవి త్యాగాన్ని స్మరించుకున్నారు. 'అమరజీవి... చిరంజీవి' అని పేర్కొన్నారు. ఈ విగ్రహానికి 'ఏపీ ఆత్మగౌరవం స్టాట్యూ ఆఫ్ సాక్రిఫైస్' అనే పేరు పెట్టాలని కోరినట్లు లోకేశ్ తెలిపారు.యువగళం పాదయాత్రలో ఆర్యవైశ్య సోదరులను కలసి హామీ ఇచ్చానని.. 'అమరావతిలోనే పొట్టి శ్రీరాములు విగ్రహం పెడతామని చెప్పి.. చేసి చూపించాం' అని మంత్రి గుర్తుపెట్టుకునే విధంగా ఇక్కడ విగ్రహం ఏర్పాటు చేశామని వెల్లడించారు. అనుకున్న సమయానికి విగ్రహం సిద్ధం చేశామని మంత్రి తెలిపారు.ఆర్యవైశ్య సోదరులను ఆదర్శంగా తీసుకోవాలని సీఎం క్యాబినెట్‌లో చెప్పానని లోకేశ్ పేర్కొన్నారు. దళితులకు ఆలయ ప్రవేశం కోసం అమరజీవి కృషి చేశారని తెలిపారు. ఆయన స్ఫూర్తితోనే యువగళం పాదయాత్ర చేశానని చెప్పుకొచ్చారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం మొదటి అడుగు ఆయనే వేశారన్నారు. పొట్టి శ్రీరాములు పేరుతో ఒక కాయిన్ రిలీజ్ చేయాలని కోరానని.. కేంద్రంతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ చల్లగా ఉండాలి

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**జానకంపేటలో ఘనంగా మల్లన్న జాతర**









**పటాన్ చెరు : మార్చి 16 (పీపుల్స్ న్యూస్)** మల్లన్న స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని జానకంపేట గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, జాతర కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే జీఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ సర్పంచ్ పాండు, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


# మహిళపై అత్యాచారం, హత్య కేసులో కోర్టు సంచలన తీర్పు

**రాజమండ్రి, మార్చి 16:** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన కడియం నర్సరీలో మహిళపై సామూహిక అత్యాచారం, హత్య కేసులో రాజమండ్రి జిల్లా కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నర్సరీలో పనిచేసే మహిళపై అత్యాచారం చేసి హత్య చేసిన నలుగురు నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు వెల్లడించింది. ఈ కేసు 2024 అక్టోబర్‌లో చోటుచేసుకుని ఏపీవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. జిల్లా కోర్టు న్యాయమూర్తి నిందితులపై ఉన్న ఆధారాలు, పోలీసుల దర్యాప్తు నివేదికలను పరిశీలించిన అనంతరం ఈ సంచలన తీర్పును ప్రకటించారు. నిందితులు అందరూ 19 ఏళ్ల నుంచి 26 సంవత్సరాల మధ్య యువకులని పోలీసులు తెలిపారు.కడియం మండలం బుర్రిలంకలో ఘటన.ఈ దారుణ ఘటన తూర్పుగోదావరి జిల్లాలోని కడియం మండలం బుర్రిలంక గ్రామ పరిధిలోని ఓ నర్సరీలో జరిగింది. అక్కడ పనిచేస్తున్న 43 ఏళ్ల మహిళపై నలుగురు యువకులు దారుణంగా అత్యాచారం చేసి అనంతరం హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. మహిళ ప్రతిరోజు మాదిరిగానే నర్సరీ పనులకు వెళ్లిన సమయంలో నిందితులు ఆమెపై దాడి చేసి గ్యాంగ్‌రేప్‌నకు పాల్పడ్డారు. అనంతరం తమ నేరాన్ని దాచేందుకు ఆమెను హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మహిళల భద్రతపై కూడా పెద్ద చర్చ జరిగింది.అక్టోబర్ 15న మిస్సింగ్ కేసు.ఈ ఘటనపై మీడియాతో మాట్లాడిన జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ కేసు వివరాలను వెల్లడించారు. బాధిత మహిళ అక్టోబర్ 15వ తేదీన



కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో మిస్సింగ్ కేసు నమోదు చేసి వెంటనే దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు. బాధిత మహిళ చివరిసారిగా ఎక్కడ కనిపించిందో, ఎవరిని కలిసిందనే వివరాలను సేకరించామని అన్నారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఈ కేసును ముమ్మరంగా దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.అక్టోబర్ 16న ఆలమూరులో మృతదేహం గుర్తింపుపోలీసుల దర్యాప్తులో భాగంగా అక్టోబర్ 16వ తేదీన ఆలమూరు ప్రాంతంలో ఓ మృతదేహాన్ని గుర్తించారు. అనంతరం అది కనిపించకుండా పోయిన మహిళదేనని పోలీసులు నిర్ధారించారు. మృతదేహాన్ని పరిశీలించిన తర్వాత ఇది సాధారణ మరణం కాదని, అత్యాచారం చేసి హత్య చేసినట్లు అనుమానాలు వ్యక్తమయ్యాయి. దీంతో పోలీసులు కేసును మరింత వేగంగా విచారించారు. ఫోరెన్సిక్ ఆధారాలు, స్థానిక సమాచారంతో నిందితులను గుర్తించే దిశగా పోలీసులు దర్యాప్తు చేశారు.అక్టోబర్ 30న నలుగురు నిందితుల అరెస్ట్ఈ కేసు దర్యాప్తులో కీలక ఆధారాలు లభించడంతో అక్టోబర్ 30వ తేదీన పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. అనంతరం వారిని కోర్టులో హాజరుపరిచారు. నిందితులు అందరూ యువకులేనని పోలీసులు తెలిపారు. వారి వయస్సు 19 నుండి 26 సంవత్సరాల మధ్య ఫోరెన్సిక్ నివేదికలు, ఇతర సాక్ష్యాల ఆధారంగా కేసు దర్యాప్తు పూర్తి చేశారు.నిందితులకు జీవిత ఖైదుఈ కేసులో ఉన్న ఆధారాలు, సాక్ష్యాలను పరిశీలించిన అనంతరం రాజమండ్రి జిల్లా కోర్టు న్యాయమూర్తి నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. ఈ తీర్పు బాధిత కుటుంబానికి కొంత న్యాయం జరిగిందని పోలీసులు తెలిపారు. మహిళలపై జరుగుతున్న నేరాలకు ఇది గట్టి హెచ్చరికగా ఉండాలని అధికారులు పేర్కొన్నారు. ఈ కేసులో పోలీసులు వేగంగా దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో సాక్ష్యాలతో నిరూపించడం వల్లే త్వరగా తీర్పు వచ్చిందని బాధితురాలి కుటుంబ సభ్యులు చెప్పారు.జిల్లాలో తగ్గిన పోక్సో కేసులుమీడియా సమావేశంలో రాజమండ్రి ఎస్పీ నరసింహ కిషోర్ మరో ముఖ్య అంశాన్ని కూడా ప్రస్తావించారు. ఇటీవల రాజమండ్రి జిల్లాలో పోక్సో కేసులు తగ్గాయని తెలిపారు. పిల్లలపై జరిగే లైంగిక నేరాలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. అవగాహన కార్యక్రమాలు, పర్యవేక్షణ పెంచడం వల్ల ఈ కేసులు తగ్గుతున్నాయని వివరించారు.

# పొట్టి శ్రీరాములు ఆశయ సాధనకు కృషి చేద్దాం: హోంమంత్రి అనిత



**అనకాపల్లి, మార్చి 16:** నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకల్లో హోం మంత్రి వంగలపూడి అని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు హోం మంత్రి. అనంతరం అనిత మాట్లాడుతూ.. మహానుభావుడు, త్యాగశీలి అమరజీవి పొట్టి శ్రీరాములు అని అన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగం, స్ఫూర్తి యావత్ తెలుగు జాతికి ఆదర్శమని తెలిపారు. 58 రోజుల కఠోర ఉపవాస దీక్ష అనంతరం పొట్టి శ్రీరాములు తుది శ్వాస విడిచారన్నారు.అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగఫలమే ఆంధ్ర రాష్ట్ర అవతరణ అని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజల కోసం తన ప్రాణాన్ని తృణప్రాయంగా వదిలిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని హోంమంత్రి కొనియాడారు. పొట్టి శ్రీరాములు త్యాగానికి ప్రతీకగా ప్రజా రాజధాని అమరావతిలో అమరజీవి 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలన్నారు. ఆ మహనీయుని ఆశయ సాధనకు మనమంతా కృషి చేద్దామని హోంమంత్రి అనిత పిలుపునిచ్చారు.

# 240 ప్రాంతాల్లో అభివృద్ధి పనులు.. ప్రజలే ప్రారంభిస్తారు



**నెల్లూరు, మార్చి 16:** జిల్లాలో అభివృద్ధి పనులపై నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి() కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడునిర్వహించిన సమావేశంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి ఉత్తమ ర్యాంక్ లభించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నియోజకవర్గంలో రూ.613 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వీటిలో కొన్ని పూర్తయ్యాయని.. మరికొన్ని శరవేగంగా కొనసాగుతున్నాయని వివరించారు.నగర పరిధిలో మొదటి ఏడాది రూ.42 కోట్లతో 339 అభివృద్ధి పనులను 60 రోజుల్లోనే పూర్తి చేశామని ఎమ్మెల్యే తెలిపారు. రెండో ఏడాది రూ.27 కోట్లతో 240 పనులు చేపట్టామని.. చెప్పిన ప్రకారం వాటిని కూడా 60 రోజుల్లో పూర్తి చేసినట్లు వెల్లడించారు. పడారుపల్లిలో ఈ పనుల ప్రారంభోత్సవం జరుగనుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్, జిల్లా ప్రజాప్రతినిధుల సహకారంతోనే ఇది సాధ్యమైనట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.స్థానిక నేతలు, ప్రజాప్రతినిధులు కష్టపడి పనిచేశారని ఆయన తెలిపారు. అభివృద్ధి పనుల్లో ప్రజలను భాగస్వాములను చేశామని వివరించారు.

# మాజీ సర్పంచ్ భర్త కంట..
# గ్రామ కంఠ

## విలువైన భూమి మాయం..? పట్టించుకోని అధికారులు - న్యాయం కోరుతూ రోడ్డెక్కిన గ్రామస్తులు







**జిన్నారం : మార్చి 16 (పీపుల్స్ న్యూస్)** సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ పరిధిలోని మంగంపేట గ్రామంలో గ్రామ కంఠస్థలం కబ్జా వ్యవహారం తీవ్ర వివాదంగా మారింది. గ్రామానికి చెందిన సుమారు 900 గజాల గ్రామ కంఠ భూమిని మాజీ సర్పంచ్ భర్త ఆక్రమించి ఇతరులకు అమ్ముకున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తు న్నారు. ప్రస్తుతం ఈ భూమి మార్కెట్ విలువ కోట్ల రూపాయలకు చేరుకుందని వారు చెబుతున్నారు. గ్రామ అభివృద్ధికి సహకరి ంచాల్సిన స్థానంలో ఉన్న మాజీ సర్పంచ్ కుటుంబమే గ్రామానికి చెందిన ప్రభుత్వ భూమిని కబ్జా చేయడం బాధాకరమని గ్రామ స్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామకంఠంగా నమోదైన ఈ స్థలాన్ని అక్రమంగా స్వాధీనం చేసుకుని కొంతమందికి విక్రయించారని వారు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు స్థానిక అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామ స్తులు వాపోతున్నారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరో పిస్తూ గ్రామస్తులు ఆందోళనకు దిగారు. గ్రామానికి చెందిన ప్రభు త్వ భూములను రక్షించాలని, కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, భూమిని తిరిగి గ్రామానికి అప్పగించాలని గ్రామ స్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచా రణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ వ్యవహారం ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

**న్యాయం చేయాలంటూ గ్రామస్తుల ఆవేదన..**

మంగంపేట గ్రామంలో ప్రజలందరూ అవసరాల కోసం ఉండే 900 గజాల స్థలం కబ్జాకు గురై ప్రైవేటు వ్యక్తి కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు సంగారెడ్డి కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించుకుని విక్రయాలు జరుపుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై సంబంధిత అధికారులకు పలుమార్లు సమాచారం అందించినా వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులువిమర్శిస్తున్నారు. ప్రభుత్వానికి, గ్రామ ప్రజలకు చెందాల్సిన భూమి కబ్జాకు గురై ప్రైవేటు వ్యక్తులు లాభాలు పొందుతున్నప్పటికీ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. వెంటనే విచారణ చేపట్టి కబ్జాను తొలగించి ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



## ఇరాన్‌తో అలాంటి ఒప్పందం ఏదీ లేదు: మంత్రి జైశంకర్



**న్యూ ఢిల్లీ :** భారత్‌లో రిజిస్టర్ అయిన చమురు రవాణా నౌకల కోసం ఇరాన్‌తో ఎలాంటి సమగ్ర ఒప్పందం లేదని భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ తెలిపారు. ఇటీవల జరిపిన చర్చలు ఫలప్రదం కావడంతో హోర్ముజ్ జలసంధి మీదుగా రెండు భారత ఆయిల్ ట్యాంకర్‌లను ఇరాన్ అనుమతించిందని చెప్పారు. అమెరికా, ఇజ్రాయెల్, వాటి మిత్ర దేశాల చమురు రవాణా నౌకలను హోర్ముజ్ మీదుగా ఇరాన్ అనుమతించట్లేదన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత్‌కు రావాల్సిన నౌకలు కూడా అక్కడ నిలిచిపోయాయి. దీంతో రంగంలోకి దిగిన మంత్రి జైశంకర్ ఇరాన్‌తో చర్చలు జరపడంతో రెండు భారతీయ నౌకలకు అనుమతి లభించింది. ఈ విషయంలో అసలేం జరిగిందో మంత్రి జైశంకర్ తాజాగా స్పందించారు. 'నేను ప్రస్తుతం వారితో చర్చలు జరుపుతున్నాను. నా ప్రయత్నాలు కొంత ఫలితాన్ని ఇచ్చాయి. కాబట్టి, సహజంగానే ఈ దిశగా మరిన్ని ప్రయత్నాలు ఉంటాయి' అని మంత్రి అన్నారు. భారత నౌకలను అనుమతించినందుకు బదులుగా ఇరాన్ ప్రత్యేకంగా ఏమీ ఆశించలేదని తెలిపారు. 'ఇది ఇచ్చి పుచ్చుకునే అంశం కాదు. ఇరాన్, భారత్‌ల మధ్య దౌత్య సంబంధాలు ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితులపై ఇరు దేశాలు విచారం వ్యక్తం చేస్తున్నాయి' అని చెప్పారు. ప్రస్తుతం ఇరాన్‌తో చర్చలు తొలి దశలోనే ఉన్నాయని మంత్రి జైశంకర్ తెలిపారు. భారత్ జెండాలు ఉన్న నౌకలు ఆ ప్రాంతంలో ఇంకా ఉన్నాయని చెప్పారు. కాబట్టి, ఇరు దేశాల మధ్య చర్చలు కొనసాగుతున్నాయని అన్నారు. అయితే, భారతీయ నౌకలకు అనుమతి కోసం ఇరాన్‌తో పూర్తిస్థాయి ఒప్పందం ఏదీ లేదని స్పష్టం చేశారు. మధ్య ప్రాచ్యంలో ఉద్రిక్తతలకు చర్చలే పరిష్కారమని కూడా మంత్రి స్పష్టం చేశారు. భారత్ అభిప్రాయం ఇదేనని అన్నారు. తార్కిక దృష్టితో అంతా కలసికట్టుగా శ్రమించి పరిష్కారం కనుగొనాలని సూచించారు.

## ఆపరేషన్ సింధూర్‌పై సోషల్ మీడియాలో పోస్టు.. అశోకా యూనివర్సిటీ ప్రొఫెసర్ కేసు కొట్టివేత




**న్యూఢిల్లీ:** ఆపరేషన్ సింధూర్‌పై సోషల్ మీడియాలో అశోకా యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ అలీ ఖాన్ మొహమ్మద్ వివాదాస్పద పోస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ కేసులో ఆయనకు భారీ ఊరట దక్కింది. ఆపరేషన్ సింధూర్‌పై కామెంట్ చేసిన ప్రొఫెసర్‌ను ప్రాసిక్యూట్ చేయడం లేదని హర్యానా ప్రభుత్వం ఇవాళ సుప్రీంకోర్టుకు చెప్పింది. సుప్రీంకోర్టులో ఈ కేసుపై ఇవాళ విచారణ జరిగింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి ధర్మాసనం ఈ కేసును విచారించింది. తొలి అవకాశంగా భావిస్తూ, ప్రొఫెసర్ అలీఖాన్‌పై చర్యలు తీసుకోవడం లేదని, ఆ కేసును మూసివేస్తున్నామని అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు తెలిపారు. అదనపు సొలిసిటర్ జనరల్ ఇచ్చిన వివరణ ఆధారంగా సుప్రీం బెంచ్ ఆ ప్రొఫెసర్‌పై క్రిమినల్ కేసు దర్యాప్తును కొట్టివేస్తున్నట్లు పేర్కొన్నది. అలీఖాన్ మొహమ్మద్‌పై సోనిపేట్ కోర్టులో ఓ కేసు పెండింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా భవిష్యత్తులో జాగ్రత్త వహించాలని కోర్టు చెప్పింది. కొన్ని సందర్భాల్లో ఏదో ఒకటి రాయడం పెద్ద సమస్యను సృష్టిస్తుందని, కొన్ని సందర్భాలు చాలా సున్నితమైనవని, అలాంటి సమయాల్లో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఉన్నత చదువులు చదివిన వ్యక్తి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవాలని సీజేఐ అన్నారు. ప్రాసిక్యూట్ చేయవద్దు అని ప్రభుత్వం భావించిన తక్షణమే.. మళ్లీ ఏదో ఒకటి రాయాలన్న ఆలోచన సరికాదు అని, ప్రభుత్వం పెద్ద మనసుతో ప్రవర్తించినప్పుడు, ఆ బాధ్యత తాను కూడా తీసుకోవాలని సుప్రీం బెంచ్ జనవరి 6వ తేదీ నాటి తీర్పులో పేర్కొన్నది.

గత ఏడాది మే 18వ తేదీన అలీఖాన్‌ను హర్యానా పోలీసులు అరెస్టు చేశారు. అతనిపై రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. బీఎన్ఎస్ 152, 353, 79, 196 సెక్షన్ల కింద ఆ ప్రొఫెసర్‌ను బుక్ చేశారు. దేశ ప్రజలకు మీడియా సమావేశం ద్వారా ఆపరేషన్ సింధూర్ గురించి ఐఏఎఫ్ వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, కల్నల్ ఖురేషి చెప్పిన విషయం తెలిసిందే. అయితే ప్రొఫెసర్ అలీఖాన్ తన సోషల్ మీడియా పోస్టులో ఆ మీడియా బ్రీఫింగ్స్‌ను తప్పుపట్టారు. ఆ నేపథ్యంలో ఆయనపై కేసులను నమోదు చేశారు.

## వారిద్దరి కోసం బ్రిక్స్ అధ్యక్ష పదవి విలువను మోదీ తగ్గిస్తున్నారు



బ్రిక్స్ కూటమికి అధ్యక్షత వహిస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోదీ పశ్చిమాసియా వివాదంపై సమష్టి ప్రకటన విడుదల చేయకపోవడంపై కాంగ్రెస్ మండిపడింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ప్రసన్నం చేసుకోవడానికి, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో తన స్నేహపూర్వక సంబంధాన్ని కొనసాగించాలనే కోరికతో నరేంద్ర మోదీ బ్రిక్స్ కూటమి అధ్యక్ష పదవి స్థాయిని తగ్గిస్తున్నారని ఆరోపించింది. ఈ మేరకు కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. "2026లో బ్రిక్స్ కూటమికి అధ్యక్షత వహిస్తామని భారత్ గొప్పలు చెప్పుకుంటోంది. కానీ ఇప్పటివరకు ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా చేసిన వైమానిక దాడులపై స్పందించలేదు. అలాగే గల్ఫ్ దేశాలలోని సైనికేతర లక్ష్యాలపై ఇరాన్ చేస్తున్న దాడులు, హిందూ మహాసముద్రంలో అమెరికా నేవీ ఇరాన్ నేవీకి చెందిన యుద్ధనౌకపై చేసి దాడిపై సమష్టి ప్రకటన విడుదల చేయడానికి భారత ప్రభుత్వం ధైర్యం చేయలేదు. యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను శాంతింపజేయడానికి, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో తన స్నేహపూర్వక సంబంధాన్ని కొనసాగించాలనే కోరికతో మోదీ బ్రిక్స్ అధ్యక్ష పదవి విలువ, హోదాను తగ్గిస్తున్నారు." అని జైరాం రమేశ్ పేర్కొన్నారు. 'దౌత్య మార్గం, చర్చలతోనే సమస్య పరిష్కారం'"2025 జూన్ 13 నుంచి ఇరాన్‌పై జరుగుతున్న సైనిక దాడులపై మేము తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాం. ఈ దాడులు అంతర్జాతీయ చట్టాలు, ఐక్యరాజ్యసమితి చార్టర్‌ను ఉల్లంఘిస్తూ చేస్తున్నవే. ఇరుపక్షాలు హింసా మార్గాన్ని వీడి శాంతిని పునరుద్ధరించాలి. ఘర్షణలను దౌత్యమార్గాలు, చర్చలు ద్వారా పరిష్కరించుకోవాలి." అని జైరాం రమేశ్ స్పష్టం చేశారు. ఖమేనీ హత్యపై మోదీ మౌనం వహిస్తున్నారు : కాంగ్రెస్ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ హత్యపై మౌనం వహిస్తున్నారని గత వారం కూడా ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ విరుచుకుపడింది. ఒక రాజీపడిన ప్రధాని (మోదీని ఉద్దేశించి) తన అమెరికన్, ఇజ్రాయెల్ స్నేహితుడిని వ్యతిరేకించకుండా ఉండాల నుకుంటు న్నారని ఆరోపించింది. గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులను భారత్ ఖండించిందని, కానీ ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ చేపట్టిన దాడులపై సైలెంట్‌గా ఉండిపోయిందని విమర్శలు గుప్పించి ంది. పార్లమెంట్‌లో చర్చకు డిమాండ్ప శ్చిమాసియాలోని పరిస్థితులు, దాని వల్ల భారతదేశంపై పడే ప్రభావంపై పార్లమెంట్ ఉభయ సభలలో చర్చ జరగాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. అయితే పార్లమెంట్ ఉభయ సభల్లో పశ్చిమా సంక్షోభంపై చర్చకు మోదీ సర్కార్ భయపడుతోందని పేర్కొంది. అలాంటి చర్చను అనుమతించడానికి మొండిగా వ్యవహరిస్తోందని మండిపడింది. దీంతో భారత ప్రభుత్వ విదేశాంగ విధానం బహిర్గతమైందని పేర్కొంది. జైశంకర్ కీలక ప్రకటనగత సోమవారం పార్లమెంటు ఉభయ సభలలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ పశ్చిమాసియా యుద్ధం గురించి కీలక ప్రకటన చేశారు. పార్లమెంట్‌ను కుదిపేసిన పశ్చిమాసియా యుద్ధంఅయితే జైశంకర్ ప్రకటన పట్ల కాంగ్రెస్ అసంతృప్తి వ్యక్తం చేసింది. పశ్చిమాసియా సంక్షోభంపై చర్చ జరపాలని డిమాండ్ చేసింది. పశ్చిమాసియా పరిస్థితిపై పార్లమెంటులో జైశంకర్ చేసిన ప్రకటనను నిరర్థకమైనదిగా అభివర్ణించింది. నరేంద్ర మోదీ విదేశాంగ విధానం బాగోలేదని ఆరోపించింది. ఈ క్రమంలో కాంగ్రెస్ ఎంపీలు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశారు. కాంగ్రెస్ ఎంపీలు లోక్‌సభలో నిరసనలు చేశారు. ఆ సమయంలో ప్లకార్డులను ప్రదర్శించారు.

## అసెంబ్లీ ఎన్నికల వేళ బెంగాల్‌లో ఈసీ కీలక నిర్ణయం




**బెంగాల్ :** నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికల కు ఆదివారం షెడ్యూల్ విడుదలైంది. ఆదివారం కేంద్ర ఎన్నికల సంఘం దేశ రాజధాని ఢిల్లీలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి.. పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం రాష్ట్రాలతోపాటు కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో పశ్చిమబెంగాల్ ఎన్నికలకు సంబంధించి ఈసీ ఇవాళ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందిని చక్రవర్తిని ఆ బాధ్యతల నుంచి తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఆ స్థానంలో దుష్యంత్ నరియాలను నియమించింది. మరోవైపు హోంశాఖ కార్యదర్శి జగదీశ్ ప్రసాద్ మీనాపైనా ఈసీ వేటు వేసింది. ఈఎన్నికలు పూర్తయ్యేంతవరకు నందిని చక్రవర్తి, జగదీశ్ ప్రసాద్ మీనాకు ఎలాంటి పోలింగ్ సంబంధిత విధులు అప్పగించవద్దని పశ్చిమబెంగాల్ సర్కారును ఈసీ ఆదేశించింది. అసెంబ్లీ ఎన్నికలు ముగిసేవరకు ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి విధుల్లో ఈ అధికారులు పాల్గొనకూడదని ఈసీ తను రాసిన లేఖలో పేర్కొన్నది. ఎన్నికల సన్నద్ధతను సమీక్షించిన తర్వాత ఆ ఇద్దరినీ విధులకు దూరంగా ఉంచినట్లు తెలిపింది. తమ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలియజేసింది ఇక బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23న, 29న రెండు విడతలుగా జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు ఉండనుంది. కాగా ఇటీవల ఓటర్ల జాబితా, సవరణల లాంటి విషయాల్లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం, ఎలక్షన్ కమిషన్‌ల మధ్య తీవ్ర విభేదాలు నెలకొన్నాయి.

## ప్రధాని మోదీ వెళ్లిపోగానే .. ఇరాన్‌పై దాడికి క్యాబినెట్ ఆమోదించింది

**న్యూఢిల్లీ:** భారత ప్రధాని నరేంద్ర మోదీ ఫిబ్రవరిలో ఇజ్రాయెల్ టూర్‌కు వెళ్లి వచ్చిన రెండు రోజులుకే ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దళాలు దాడికి దిగిన విషయం తెలిసిందే. అయితే ప్రధాని మోదీ పర్యటన ముగిసిన కొన్ని గంటల్లోనే ఇరాన్‌పై అటాక్ జరగడం పట్ల భిన్నమైన కథనాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌లోని ఇజ్రాయెల్ అంబాసిడర్ రూవెన్ అజర్) క్లారిటీ ఇచ్చారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లారు. ప్రధాని మోదీ చేపట్టిన ఉన్నత స్థాయి దౌత్య పర్యటనకు ముందే.. ప్రాంతీయంగా ఉద్రిక్త పరిస్థితులు ఉన్నట్లు అజర్ వెల్లడించారు. ప్రధాని మోదీ ఫిబ్రవరి 25, 26 తేదీల్లో ఇజ్రాయెల్‌లో పర్యటించారు. అయితే ఆ సమయం కన్నా ముందే.. తమ ప్రాంతంలో పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు అందరికీ తెలిసిందే అని అజర్ అన్నారు. వ్యూహాత్మక అంచనాలు వేసిన తర్వాతే ఇరాన్‌పై అమెరికాతో కలిసి దాడికి దిగినట్లు అంబాసిడర్ రూవెన్ అజర్ చెప్పారు. దాడి అంశాన్ని పరిగణలోకి తీసుకుంటే, ప్రధాని మోదీ వచ్చి వెళ్లిన తర్వాతే మిలిటరీ ఆపరేషన్ చేపట్టే అవకాశం వచ్చిందని ఆయన అన్నారు.

## రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో.. ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మిస్సింగ్




ఆర్జేడీ, కాంగ్రెస్ నేతృత్వంలోని మహాకూటమి ఎమ్మెల్యేల బలం


**పాట్నా:** రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మిస్సింగ్ అయ్యారు. పార్టీతో వారు కాంటాక్ట్‌లో లేకుండా పోయారు. వారి ఫోన్లు స్విచ్చాఫ్‌లో ఉన్నాయి. దీంతో ఆ ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అధికార పార్టీ అభ్యర్థికి మద్దతుగా ఓటు వేసే అవకాశమున్నట్లు తెలుస్తున్నది. రాజ్యసభ ఎన్నికల్లో పోటీలో ఉన్న బీహార్ సీఎం నితీశ్ కుమార్, జేడీయూ నేత రామ్‌నాథ్ ఠాకూర్, బీజేపీ నేతలు నితిన్ నబిన్, శివం కుమార్ విజయం దాదాపు ఖాయమని తెలుస్తున్నది. కాగా, బీహార్ నుంచి ఐదో స్థానం కోసం ఎన్డీయే అభ్యర్థి ఉపేంద్ర కుష్వాహ, మహాకూటమి అభ్యర్థి ఏడీ సింగ్ మధ్య తీవ్ర పోటీ నెలకొన్నది. 35. ఆ కూటమి అభ్యర్థి ఏడీ సింగ్ విజయం సాధించాలంటే కనీసం 41 మంది శాసనసభ్యుల మద్దతు అవసరం. ఈ నేపథ్యంలో ఏఐఎంఐఎంకు చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు ఆర్జేడీ అభ్యర్థికి మద్దతు తెలిపారు. ఒక బీఎస్పీ ఎమ్మెల్యే మద్దతు కూడా తమకు లభిస్తుందని మహా కూటమి ఆశిస్తున్నది. మరోవైపు ఎన్డీయే అభ్యర్థి ఉపేంద్ర కుష్వాహ గెలవాలంటే మహా కూటమికి చెందిన కనీసం ముగ్గురు ఎమ్మెల్యేల ఓట్లు అవసరం. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వాల్మీకినగర్ ఎమ్మెల్యే సురేంద్ర కుష్వాహా, ఫోర్బ్స్‌గంజ్ ఎమ్మెల్యే మనోజ్ బిశ్వాస్, మణిహరి ఎమ్మెల్యే మనోహర్ ప్రసాద్ ఓటింగ్‌కు గైర్హాజరయ్యారు.

# బంధం కుంటను బంధించింది ఎవరు..?

## డంపింగ్ చేసి ప్రవాహాన్ని అడ్డుకున్న అక్రమార్కులు..! చెరువులను కాపాడతామన్న హైడ్రా ఎక్కడ..?







**కుత్బుల్లాపూర్ : మార్చి 16 (పీపుల్స్ న్యూస్)**

కుత్బుల్లాపూర్ ప్రాంత ప్రజల జీవనంతో ముడిపడిన బంధం కుంట నేడు కబ్జాల బారిన పడుతూ తన అసలు స్వరూపాన్ని కోల్పోతోంది. కుత్బుల్లాపూర్ రెవెన్యూ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న ఈ కుంట గతంలో స్థానికులకు ప్రధాన ఆధారంగా నిలిచేది. దశాబ్దాలుగా ఈ చెరువుతో ప్రజలకు అనుబంధం ఉందని పెద్దలు గుర్తు చేస్తున్నారు. స్థానికుల మాటల్లో చెప్పాలంటే, ఒకప్పుడు ఈ చెరువులోనే బట్టలు శుభ్రం చేసుకునేవారని, పశువుల దాహార్తిని తీర్చడానికి కూడా ఈ నీరు ఉపయోగపడేదని వారు చెబుతున్నారు. వర్షాకాలంలో చెరువు నిండితే పరిసర ప్రాంతాలు పచ్చగా మారేవి. కానీ కాలక్రమేణా పరిస్థితి పూర్తిగా మారిపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం చెరువు పరిధిలో భారీగా మట్టి, చెత్త డంపింగ్ చేసి ప్రవాహ మార్గాలను అడ్డుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. కొందరు అక్రమార్కులు చెరువు భూమిని కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు చెబుతున్నారు.

ఫలితంగా ఒకప్పుడు విశాలంగా ఉన్న బంధం చెరువు నేడు క్రమంగా కరిగిపోతూ కనుమరుగవుతున్నదని వారు అంటున్నారు.చెరువులు, కుంటలను కాపాడేందుకు ఏర్పాటుచేసిన హైడ్రా ఇటువైపు తిరిగి చూడకపోవడం పై స్థానికుల్లో ఆగ్రహాన్ని నింపుతుంది. ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పలుమార్లు ప్రకటించినప్పటికీ ఇక్కడ మాత్రం పరిస్థితి మారలేదని ప్రజలు విమర్శిస్తున్నారు.

ముఖ్యంగా చెరువులను రక్షించేందుకు ఏర్పాటు చేసిన హైడ్రా అధికారులు ఇప్పటికైనా స్పందించి బంధం కుంట ను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెరువు ఆక్రమణలను తొలగించి, ప్రవాహ మార్గాలను పునరుద్ధరించి బంధం కుంటలు పునర్జీవం తేవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. లేదంటే భవిష్యత్తులో ఈ చెరువు పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.


# గ్రీన్ హైడ్రోజన్ రంగంలో రాబోయే ఐదేళ్లలో 6 లక్షల ఉద్యోగాలు - కోర్సులు ఇవే



ప్రత్యామ్నాయ ఇంధన వనరుల అన్వేషణ నూతన రంగాలనూ, సరికొత్త కెరియర్లను సైతం సృష్టిస్తోంది. అందులో గ్రీన్ హైడ్రోజన్(హరిత ఇంధనం) ఎనర్జీ ఒకటి. మరో ఐదేళ్లలో ఈ రంగంలో భారీ సంఖ్యంలో 6 లక్షల ఉద్యోగాలు లభిస్తాయని అంచనా వేస్తున్నారు. కొన్ని బ్రాంచీల్లో ఇంజినీరింగ్, డిప్లొమా, ఐటీఐ చదువు పూర్తి చేసిన అభ్యర్థులు ఇందులో రాణించగలిగే అవకాశం ఉంది.ఎలాంటి ఉద్యోగాలు : భారత దేశంలో ఇప్పటికీ కూడా హైడ్రోజన్ ఎనర్జీ రంగం ఇంకా ప్రారంభ దశలోనే ఉంది. అందువల్ల పరిశోధన, అభివృద్ధి (ఆర్అండ్డీ)కి చాలా అద్భుతమైన అవకాశాలున్నాయి. టెక్నాలజీ కోర్సులతో పాటు రిసెర్చ్?పై ఆసక్తి ఉన్న యువతను ఈ రంగంలోని సంస్థలు ప్రోత్సహిస్తున్నాయి. హైడ్రోజన్ ఎనర్జీ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాలు మాత్రం ఉత్పత్తి చేయడానికి అధిక వ్యయం. అందువల్ల దీన్ని వినియోగించడానికి చాలా మంది వెనకాడుతున్నారు. పెద్ద సంస్థలు ఒక పక్క హైడ్రోజన్ ఎనర్జీని ప్రోడక్షన్ చేస్తున్నా ఉత్పత్తి వ్యయం తగ్గించేందుకు రకరకాల పరిశోధనలపై దృష్టి పెట్టాయి. ఎలక్ట్రాలసిస్ ప్రక్రియను సులభతరం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నాయి. ఈ తరహా పరిశోధనలపై ఆసక్తి ఉన్నవారు ఇందులో ఉన్నత స్థాయిలో రాణించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.ఇంజినీరింగ్, టెక్నికల్ విద్యార్హతలు ఉన్నవారు హైడ్రోజన్ ప్రొడక్షన్ ఇంజినీర్లు, సేఫ్టీ ఇంజినీర్, ప్రాజెక్ట్ మేనేజర్, రెన్యువబుల్ ఎనర్జీ కన్సల్టెంట్స్, ఎలక్ట్రోలైజర్ స్పెషలిస్ట్, ప్రాసెస్ ఇంజినీర్, బిజినెస్ డెవలప్మెంట్ స్పెషలిస్టుగా స్థిరపడొచ్చు. ఉత్పత్తి పరంగా కార్యకలాపాల్లో నిర్వహణ సిబ్బంది, రవాణా ఏర్పాట్ల పర్యవేక్షణకు పెద్ద సంఖ్యలో మ్యాన్?పవర్? అవసరం పడనుంది.
ఏ కోర్సులు చేస్తే మేలు? : కెమికల్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజినీరింగ్లో సబ్జెక్టు పరంగా బలంగా ఉన్నవారికి వేర్వేరు డిపార్ట్?మెంట్?లలో అవకాశం కల్పిస్తున్నారు. ప్రాథమికంగా ఈ బ్రాంచీల్లో ఇంజినీరింగ్ చేసి హైడ్రోజన్ ఎనర్జీ రంగంలోకి ప్రవేశించేందుకు అదనపు అర్హతలను కూడా కావాలనుకుంటున్న వారికి సర్టిఫికెట్, పీజీ డిప్లొమా కోర్సులు వివిధ ప్లాట్?ఫాంలలో అందుబాటులో ఉన్నాయి.ఐఐటీ ముంబయి : హైడ్రోజన్ ఎనర్జీలో కీలకమైన ఉత్పత్తి, రవాణా, భద్రత, నిల్వ, అనే నాలుగు విభాగాలపై అవగాహన కల్పించేలా నేషనల్ ప్రోగ్రామ్ ఆన్ టెక్నాలజీ ఎన్హ్యాన్స్మెంట్ లెర్నింగ్ (ఎన్పీటీఈఎల్) ఆధ్వర్యంలో స్వయం వేదికగా ఐఐటీ ముంబయి సంస్థ ఆన్లైన్ కోర్సును తెచ్చింది మరికొన్ని ఐఐటీల్లోనూ ఈ తరహా కోర్సులు చేసే అవకాశం ఉంది.

ఐఐటీ చెన్నై : పెట్రోలియం ఇంజినీరింగ్ అండ్ హైడ్రోజన్ ఎనర్జీలో పీజీ డిప్లొమా కోర్సును ఐఐటీ చెన్నై అందిస్తోంది.
కావాల్సిన నైపుణ్యాలు : గ్రీన్ హైడ్రోజన్ ఎనర్జీ రంగంలో మంచి అవకాశాలను అందుకోవాలంటే ఎలక్ట్రాలసిస్ ప్రక్రియ సహా కెమికల్, మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్లో ఏదైనా ఒకదానిలో మంచి పట్టు ఉండాలి. దీనితో పాటు సాలిడ్ ఆక్సైడ్ ఎలక్ట్రోలైజర్ సెల్ టెక్నాలజీ, ప్రోటాన్ ఎక్స్ఛేంజ్ మెంబరెన్స్, ఆల్కలైన్ నేర్చుకోవాలి.
హైడ్రోజన్ కంప్రెషన్, నిల్వ, రవాణా,హైడ్రోజన్ ఎనర్జీని ప్రోడక్షన్ చేస్తున్నా ఉత్పత్తి వ్యయం తగ్గించేందుకు రకరకాల పరిశోధనలపై దృష్టి పెట్టాయి. ఎలక్ట్రాలసిస్ ప్రక్రియను సులభతరం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నాయి. ఈ తరహా ఇంధన సెల్ టెక్నాలజీపై స్కిల్స్ కావాలి.హైడ్రోజన్ ప్లాంట్లు, పైప్ లైన్లు, రీఫ్యూయలింగ్ స్టేషన్లను డిజైనింగ్ చేయగల కెపాసిటీ పెంచుకోవాలి.
హైడ్రోజన్ లీకేజీని నివారించేందుకు మెటీరియల్ సైన్సెస్పై అడ్వాన్స్?గా అవగాహన ఉండాలి.క్యాడ్ (సీఏడీ) వినియోగం సిమ్యులేషన్ టూల్స్, ప్రాసెస్ ఆటోమేషన్ టెక్నాలజీ నేర్చుకుని ఉండాలి.
"ప్రభుత్వం గ్రీన్ హైడ్రోజన్ ఎనర్జీ రంగంపై దశలవారీగా మరో ఐదేళ్లలో భారీ ఎత్తున 8 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతోంది. 2030 నాటికి ఏడాదికి 50 లు. టెక్నాలజీ కోర్సులతో పాటు రిసెర్చ్?పై ఆసక్తి ఉన్న యువతను ఈ రంగంలోని సంస్థలు ప్రోత్సహిస్తున్నాయి.
హైడ్రోజన్ ఎనర్జీ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాలు మాత్రం ఉత్పత్తి చేయడానికి అధిక వ్యయం. అందువల్ల దీన్ని వినియోగించడానికి చాలా మంది వెనకాడుతున్నారు. పెద్ద సంస్థలు ఒక పక్క హైడ్రోజన్ ఎనర్జీని ప్రోడక్షన్ చేస్తున్నా ఉత్పత్తి వ్యయం తగ్గించేందుకు రకరకాల పరిశోధనలపై దృష్టి పెట్టాయి. ఎలక్ట్రాలసిస్ ప్రక్రియను సులభతరం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నాయి. ఈ తరహా పరిశోధనలపై ఆసక్తి ఉన్నవారు ఇందులో ఉన్నత స్థాయిలో రాణించే అవకాశాలు మెండుగా ఉన్నాయి.ఇంజినీరింగ్, టెక్నికల్ విద్యార్హతలు ఉన్నవారు హైడ్రోజన్ ప్రొడక్షన్ ఇంజినీర్లు, సేఫ్టీ ఇంజినీర్, ప్రాజెక్ట్ మేనేజర్, రెన్యువబుల్ ఎనర్జీ కన్సల్టెంట్స్, ఎలక్ట్రోక్షల మెట్రిక్ టన్నుల హైడ్రోజన్ ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నందున దాదాపు ఊహించని స్థాయిలో 6 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. శిలాజ ఇంధనానికి ప్రత్యామ్నాయంగా హైడ్రోజన్ ఎనర్జీకి క్రమాంగా డిమాండ్ పెరుగుతోంది. అందువల్ల ఈ రంగంలోకి ప్రవేశించే యువత భవిష్యత్తుకు ఆర్థిక మాంద్యాలు ఏ మాత్రం అడ్డురావు" -యస్.వి. సురేష్, సంపాదకులు, ఉద్యోగ సోపానం

# తీర్థయాత్రలు వయసు మళ్లిన వారే చేయాలా అసలు పురాణాలు చెప్పే నిజం ఏంటి?



హిందూ సంప్రదాయంలో పూజలకు, వ్రతాలకు ఎంత గొప్ప స్థానం ఉందో తీర్థయాత్రలకు కూడా అంతే గొప్ప స్థానముంది. తీర్థయాత్రల వల్ల పుణ్యం, పురుషార్థం దక్కుతాయి. ఆధ్యాత్మిక జ్ఞాన సముపార్జనకు తీర్థయాత్రలు చేయాలని పురాణాలు చెబుతున్నాయి. పురాణ పురుషులెందరో తీర్థయాత్రల వలన ముక్తి పొందారని తెలుస్తోంది. ఈ సందర్భంగా తీర్థయాత్రలు ఎందుకు చేయాలి? తీర్థయాత్రలు వయసు మళ్లిన వారే చేయాలా? అనే ఆసక్తికరమైన విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

### తీర్థయాత్రలు ఎవరు చేయాలి?

సాధారణంగా క్షేత్ర దర్శనం అనేది వయసుమళ్లిన వాళ్లు మాత్రమే చేయాలని అనుకుంటూ ఉంటారు. నిజానికి పుణ్య తీర్థాలు వయసులో ఉండగానే దర్శించాలి. ఆ జ్ఞాపకాలు పంచే అనుభూతిని వయసుమళ్లిన తరువాత అనుభవించాలి. వయసు మళ్లిన తరువాత కావాల్సినంత సమయం ఉంటుంది కానీ శరీరం సహకరించకపోవచ్చు. ఒంట్లో సత్తువ ఉన్నప్పుడు దివ్య క్షేత్రాలు దర్శిస్తూ పుణ్యం సంపాదించుకోవాలి.

### తీర్థయాత్రలు ఆవశ్యకత

సర్వాంతర్యామి అయిన భగవంతుని వెదుక్కుంటూ అంతంత దూరాలు వెళ్లడం అవసరమా? అనుకునేవారు లేకపోలేదు. దేవుడు అడుగడుగునా వున్నాడు నిజమే కానీ పుణ్య క్షేత్రాలకు స్థల మహాత్మ్యం ఉంటుంది. దేవతలు, ఋషులు, మహా పురుషుల పాద ధూళితో ఆ ప్రదేశాలు మరింత పవిత్రమమై ఉంటాయి. అక్కడి నీరు ఎన్నో ఔషధ గుణాలు సంతరించుకుని ఉంటుంది. అందుకే పుణ్యక్షేత్రాల సందర్శనకు భారతీయ సంప్రదాయం పెద్ద పీట వేసింది.

### పురాణ పురుషులు చేసిన తీర్థయాత్రలు

వనవాసం సమయంలో పాండవులు శ్రీకృష్ణుని ఆదేశం మేరకు అనేక పుణ్యక్షేత్రాలు సందర్శించినట్లుగా మహా భారతంలో వివరించి ఉంది. అలాగే పరశురాముడు, ఇతర పురాణ పురుషులు, మహర్షులు ఎందరో తీర్థయాత్రలు చేసి ముక్తిని పొందినట్లుగా పురాణాలు చెబుతున్నాయి. అలాగే శ్రీరాముడు కూడా రావణ సంహారం తరువాత బ్రహ్మహత్యా దోషం పోగొట్టుకోవడానికి అనేక తీర్థయాత్రలు చేసినట్లుగా తెలుస్తోంది. సాక్షాత్తు పరమశివుడే బ్రహ్మ శిరస్సు ఖండించిన పాపాన్ని పోగొట్టుకోవడానికి బ్రహ్మ కపాలం చేత ధరించి అనేక పుణ్యక్షేత్రాలు దర్శించినట్లుగా శివపురాణంలో వివరించి ఉంది. మహాభారతంలో కురుక్షేత్ర యుద్ధానికి ముందు బలరాముడు కూడా తీర్థయాత్రలకు వెళ్లినట్లుగా వివరించి ఉంది.

### చరిత్ర చెప్పిన సత్యం

ఇలా మన పురాణాలు, ఇతిహాసాల్లో తీర్థయాత్రలు చేస్తూ మోక్షాన్ని పొందిన వారు అనేకమంది కనిపిస్తారు. రామాయణంలో అంధులైన తన తల్లిదండ్రులను కావడిలో మోసుకుని వెళ్తూ తీర్థయాత్రలు చేయించిన శ్రవణ కుమారుని కథ మనందరికీ తెలిసిందే! అలాగే మనుచరిత్రలో సిద్ధుడు తీర్థయాత్రలు చేసి కేదారేశుని, హింగులాంబిక దేవిని దర్శించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. ఇలా తీర్థయాత్రలతో ముక్తి పొందిన వారి గురించి మన పురాణేతిహాసాలు వివరిస్తున్నాయి.

### పుణ్యం - పురుషార్థం

ఆధ్యాత్మిక చింతన పెంచే తీర్థయాత్రలు పుణ్యపురుషార్థాల సాధనకు సోపానాలు. యాత్రల ద్వారా పుణ్యం లభిస్తుందన్న విషయం తెలిసిందే! అయితే పురుషార్థం అంటే ఏమిటి? వివిధ ప్రాంతాలను సందర్శించడం ద్వారా ఆయా ప్రాంతాల ప్రజల జీవన విధానాలు, ఆ ప్రాంతాల సామాజిక ఆర్థిక పరిస్థితులపై అవగాహన కలుగుతుంది. అంతేకాదు తీర్థయాత్రలు చేసే సమయంలో ఇతర యాత్రికులతో కలిసిమెలిసి ఉండడం వలన సామాజిక సంబంధాలు కూడా మెరుగు పడతాయి. దీనినే పురుషార్థం అంటారు.

### పఠనం, శ్రవణం కూడా మోక్ష కారకము!

తీర్థక్షేత్రాలను దర్శించడం మాత్రమే కాదు వాటి గురించిన విశేషాలు చదవడం, ఇతరులకు ఆ వివరాలు వివరించి చెప్పడం, ఇతరుల ద్వారా క్షేత్ర మహత్యాన్ని వినడం వంటివి కూడా మోక్ష కారకలే అని శాస్త్రం చెబుతోంది.

### దర్శనీయ స్థలాలు

ఇక మన దేశంలో తీర్థయాత్రలు గా భావించే పుణ్య ప్రదేశాలు అనేకం ఉన్నాయి. అలాంటి దర్శనీయ స్థలాల్లో ద్వాదశ జ్యోతిర్లింగాలు, అష్టాదశ శక్తిపీఠాలు, పంచారామాలు, చార్ ధామ్, పంచభూత క్షేత్రాలు మొదలైనవి ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా హిందువుగా జన్మించిన ప్రతి ఒక్కరు సప్త మోక్ష ధామాలుగా ప్రసిద్ధి చెందిన అయోధ్య, మథుర, కంచి, మాయ, అవంతి, కాశీ, ద్వారకా అనే సప్త మోక్ష క్షేత్రాలను తప్పకుండా దర్శించాలని అంటారు.

### తీర్థయాత్రల్లో ఎలా మెలగాలి?

పుణ్యం కోసం చేసే తీర్థయాత్రలలో ఎలా నడుచుకోవాలో మన ధర్మశాస్త్రం చెప్పింది. తీర్థయాత్రలు చేసే సమయంలో అసూయ, ద్వేషం, అసత్యం అనే దుర్గుణాలను విడిచి పెట్టాలి. శక్తికొద్దీ దానధర్మాలు లభిస్తాయి. అదే ముక్తిమార్గం.

### శుభం భూయాత్!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# మరికొన్నాళ్లు వంటగ్యాస్ సంక్షోభం

దేశంలో గ్యాస్ కోసం ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు. కమర్షిల్ గ్యాస్ అస్సలు లభించడం లేదు. దీంతో హోటల్ పరిశ్రమ కుదేలయ్యింది. దేశవ్యాప్తంగా హోటళ్లు మూతపడ్డాయి. కార్మికులు రోడ్డున పడ్డారు. తిరిగి క ట్టెల పొయ్యిలను ఆశ్రయిస్తున్నారు. తీవ్ర కాలుష్యంతో ఢిల్లీలో కట్లె పొయ్యిలను అనుమతించని ప్రభుత్వం తిరిగి అక్కడ కట్టెల పొయ్యిలకు అనుమతించింది. దీంతో గ్యాస్ సంక్షోభం ఎంత తీవ్రంగా ఉందో తెలుసుకోవచ్చు. దీనికి ఎవరిని నిందించి కూడా ప్రయోజనం లేదు. ఉన్న గ్యాస్‌ను సరఫరా చేస్తున్నారు. పానిక్ బుకింగ్స్ వల్ల చాలామందికి ఇబ్బంది ఎదురవుతోంది. అలాగే సిలిండర్లను బ్లాక్‌లో అమ్ముకుం టున్నారు. దీనికి ముందుగా చెక్ పెట్టాలి. గ్యాస్ సరఫరాలపై విజిలెన్స్ నిఘా పెట్టాలి. నల్లబజారుకు తరలకుండా చూడాలి. అలాగే హోటల్ పరిశ్రమను ఆదుకునే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. ఈ క్రమంలో రెండు ఇంధన నౌకలు హర్మూజ్ జలసంధి దాటి భారత్ చేరుకున్నాయి. ఇది కొంత ఊరటనిచ్చే అంశం. పర్షియన్ గల్ఫ్ నుంచి బయటకు వెళ్లే ఏకైక సముద్ర మార్గమైన హోర్ముజ్ జలసంధిని మూసివేస్తు న్నట్లు ఇరాన్ ప్రకటించింది. జలసంధి నిండా వందలాది ట్యాంకర్లు నిలిచిపోయినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో బ్రెంట్ క్రూడ్ చమురు ధర యుద్ధానికి ముందు బ్యారెల్‌కు 65 అమెరికన్ డాలర్లుగా ఉండగా, ఇప్పుడది వంద డాలర్లకు పెరిగింది. ఇదే పరిస్థితులు కొనసాగితే రానున్న రోజుల్లో ధర మరింతగా పెరగడం ఖాయమన్న విశ్లేషణలు వస్తున్నాయి. ఇరాన్‌కు సమీపంలోని 33 కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఈ జలసంధి ద్వారానే ప్రపంచ చమురు, సహజ వాయువు సరఫరాలో దాదాపు ఐదవ వంతు సాగుతుంది. మన దేశం రోజుకు సగటున 40 లక్షల బ్యారెల్ల చమురు దిగుమతి చేసుకుంటూ ఉండగా, అందులో 55 శాతం దీని ద్వారానే వస్తోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దాడితో మన దేశానికి తీవ్రమైన ఇంధన సంక్షోభం తప్పదన్న భయాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటూ ఇరాన్ చేస్తున్న ప్రతీకార దాడులతో పశ్చిమ ఆసియా అంతా యుద్ధ మేఘాలు విస్తరిస్తున్నాయి. అమెరికా ఇరాన్‌పై చేసిన దాడి 16వ రోజుకు చేరుకుంది. ప్రతి బ్యారెల్ చమురు ధరలో ఒక డాలర్ పెరుగుదల చోటుచేసుకున్నా, భారత్‌పై సంవత్సరానికి 200 కోట్ల రూపాయల అదనపు దిగుమతి భారం పడుతుందని అంచనా! అధికారిక సమాచారం ప్రకారం 2024-25లో చమురు దిగుమతుల కోసం మన దేశం సుమారుగా 11.5 లక్షల కోట్ల రూపాయల (137 బిలియన్ డాలర్ల)ను ఖర్చు చేసింది. ఏకపక్షంగా యుద్ధానికి కాలుదువ్విన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 'ప్రస్తుతం నాలుగు నుండి ఐదు వారాలు' కొనసాగవచ్చని చెబుతున్నారు. ఇరాన్ ప్రతిఘటన తీరును గమనిస్తున్న పరిశీలకులు యుద్ధం అంతకన్నా ఎక్కువ రోజులే సాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అనివార్యంగా పెరిగే దిగుమతి ఖర్చుల వల్ల విదేశీ లోటు పెరిగి వాణిజ్య సమతుల్యతను దెబ్బతీస్తుందని, రూపాయిపై ఒత్తిడి పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు రూపాయి విలువ గణనీయంగా పడిపోయింది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి దేశీయ ట్రేడ్ సూచికలు పతనోన్ముఖానే వున్నాయి. మరోవైపు మన దేశం వద్ద ఉన్న చమురు నిల్వలు మరో 40-45 రోజుల వినియోగానికి మాత్రమే సరిపోతాయంటూ వస్తున్న వార్తలు పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మనకు పొరుగునే ఉన్న చైనా వద్ద దాదాపు ఆరునెలలకు సరిపడే నిల్వలు ఉండటం అక్కడి పాలకుల ముందు చూపునకు నిదర్శనం. రష్యా నుండి దిగుమతులుతగ్గాయి. ఇప్పుడు ఇరాన్‌పై అమెరికా చేసిన దాడి, హోర్ముజ్ జలసంధి మూసివేతతో మన దేశ ఇంధన భద్రత ప్రశ్నార్థకంగా మారినప్పటికీ ఇరాన్ భారత్ పట్ల అనుకూలత ప్రదర్శించింది. 40 రోజులకు సరిపడే నిల్వలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ యుద్ధ తీవ్రత కొనసాగితే పెట్రో ధరలు పెరగక తప్పవన్న ఆందోళన వినియోగదారుల్లో వ్యక్తమవుతోంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగితే దాని ప్రభావంతో నిత్యావసర వస్తువులతో పాటు, అన్ని రకాల వినియోగ



సరుకుల మీద ఉంటుందన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అదే జరిగితే, దేశ వ్యాప్తంగా సామాన్యుల కష్టాలు మరింత పెరగుతాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ఇంధన సంక్షోభాలను ఎదుర్కొనేందుకు చమురు సరఫరా వనరులను విస్తరించేందుకు కేంద్రం తక్షణం చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా హోటల్ పరిశ్రమలను ఆదుకోవాల్సి ఉంది. అయితే పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం కారణంగా దేశంలో వంటగ్యాస్‌కు డిమాండ్ అమాంతం పెరిగిందని కేంద్రప్రభుత్వం అంగీకరించింది. అయినప్పటికీ వంట గ్యాస్ పంపిణీలో ఇబ్బంది లేదని భరోసా ఇచ్చింది. దేశీయంగా వంట గ్యాస్ ఉత్పత్తి 30శాతం మేర పెంచినట్లు తెలిపింది. వాణిజ్య సిలిండర్ల కొరత ఉండడంతో హోటళ్లు, ఆహార పరిశ్రమ ఇబ్బందులు పడుతోందని అంగీకరించారు. అందువల్ల వాణిజ్య సిలిండర్ల బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించామని చెప్పారు. ప్రాధాన్య క్రమంలో అవి పంపిణీ చేస్తాయని తెలిపారు. ఆస్పత్రులు, విద్యా సంస్థలకు వంట గ్యాస్‌ను అందజేస్తామని ప్రకటించారు. ఇక, ఇళ్లకు పైపుల ద్వారా సరఫరా అయ్యే పైప్డ్ న్యాచురల్ గ్యాస్ (పీఎన్‌జీ), వాహనాలకు వినియోగించే కంప్రెస్డ్ న్యాచురల్ గ్యాస్ (సీఎన్‌జీ)ల సరఫరాకు ఎలాంటి అంతరాయాలు లేవని తెలిపింది. పీఎన్‌జీ కనెక్షన్ ఉన్న వారికి గ్యాస్ సిలిండర్‌ను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తంగా ఈ సంక్షోభం ఇంకెంతకాలం అన్నది యుద్ధ తీవ్రతను బట్టి మాత్రమే మారుతుందన్నది నిజం.

# హర్మూజ్ జలసంధి వద్దకు యుద్ధనౌకలు

- ట్రంప్ అభ్యర్థనను తిరస్కరించిన ఆస్ట్రేలియా
- సంయమనం పాటించాలన్న జపాన్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 16:** హోర్ముజ్ జలసంధిని తెరిపించేందుకు యుద్ధ నౌకలను పంపాలంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన అభ్యర్థనను మిత్ర దేశాలు తిరస్కరించాయి. ప్రస్తుతానికి తమకు ఆ ఆలోచన లేదని తేల్చి చెప్పాయి. ట్రంప్ అభ్యర్థనను ఆస్ట్రేలియా తోసి పుచ్చింది. తాము యుద్ధ నౌకలను పంపబోమని స్పష్టం చేసింది. 'ఆ జలసంధి ఎంత కీలకమో మాకు తెలుసు. కానీ అక్కడకు మేము యుద్ధ నౌకలను పంపబోము. అసలు యుద్ధ నౌకల కోసం మమ్మల్ని ఎవరూ సంప్రదించలేదు. మేము ఈ విషయంలో జోక్యం చేసుకోలేదు' అని ఆస్ట్రేలియా కేబినెట్ మంత్రి కేథరిన్ కింగ్ చెప్పారు. ట్రంప్ అభ్యర్థనపై జపాన్ ఆచితూచి స్పందించింది. ఈ విషయంలో సంయమనం అవసరమని పేర్కొంది. ప్రస్తుత పరిస్థితుల్లో తాము మేరిటైమ్ చర్యల గురించి ఆలోచించట్లేదని పేర్కొంది. ఇతర ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించినట్టు తెలిపింది. అమెరికాతో మరిన్ని చర్చల తరువాత ఈ విషయంలో ఒక నిర్ణయానికి వస్తామని దక్షిణ కొరియా పేర్కొంది. సమగ్ర సమీక్ష తరువాత ఈ విషయంలో ముందడుగు వేస్తామని వెల్లడించింది.బ్రిటన్ కూడా ఈ విషయమై ఆచితూచి స్పందించింది. యుద్ధ నౌకలను పంపించే విషయంలో ట్రంప్‌తో చర్చిస్తున్నామని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ పేర్కొన్నారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీతో కూడా చర్చించినట్టు తెలిపారు. సోమవారం జరగనున్న సమావేశంలో మరోసారి ఈ విషయమై చర్చిస్తామని అన్నారు.హోర్ముజ్ జలసంధిని తెరిపించేందుకు యుద్ధ నౌకలను పంపించాలని పలు దేశాలను అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం అభ్యర్థించిన విషయం తెలిసిందే. తమ పరిధిలోని ప్రాంతాన్ని ఆయా దేశాలు రక్షించుకోవాలని అన్నారు. ఇంధన అవసరాల కోసం హోర్ముజ్ జలసంధిపై అమెరికా అంతగా ఆధారపడలేదని అన్నారు. ఇతర దేశాలకే ఆ అవసరం ఎక్కువని కామెంట్ చేశారు. ఈ సందర్భంగా చైనా గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. చైనా దిగుమతుల్లో అధిక శాతం హోర్ముజ్ మీదుగానే వెళుతున్నాయని అన్నారు. అయితే, హోర్ముజ్ జలసంధిని తెరిపించే ప్రయత్నాల్లో చైనా భాగం అవుతుందా లేదా అనే విషయంపై ఆయన స్పందించేందుకు నిరాకరించారు.



# గల్ఫ్ యుద్ధం వేళ చైనా దూకుడు

## తైవాన్ దిశగా యుద్ధనౌకలు, విమానాల మొహరింపు

**తైపీ,ఫిబ్రవరి 16:** గల్ఫ్ యుద్ధంతో అంతా అటువైపు దృష్టి పెట్టగా చైనా మరోమారు తైవాన్‌పై దృష్టి సారించింది. గత రెండు వారాలుగా కొంత నిశ్శబ్దంగా ఉన్న చైనా సైన్యం.. మళ్ళీ తైవాన్ సరిహద్దుల్లో తన ప్రాబల్యాన్ని చాటుకోవడం మొదలుపెట్టింది. తైవాన్ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, గత 24 గంటల్లో భారీ సంఖ్యలో , నౌకలు చైనా యుద్ధ విమానాలు తైవాన్ గగనతలంలోకి ప్రవేశించాయి. కాగా, ఫిబ్రవరి 27 నుండి మార్చి 13 వరకు తైవాన్ సరిహద్దుల్లోకి చైనా యుద్ధ విమానాల రాక గణనీయంగా తగ్గింది. సాధారణంగా ప్రతిరోజూ పదుల సంఖ్యలో విమానాలను పంపే చైనా, ఈ 16 రోజుల కాలంలో కేవలం 7 విమానాలను మాత్రమే పంపింది. అయితే, ఈ ఆకస్మిక విరామానికి కారణమేంటో రక్షణ నిపుణులకు సైతం అంతుచిక్కలేదు. కానీ, ఆదివారంనుండి చైనా మళ్ళీ తన దూకుడును పెంచింది. తైవాన్ చుట్టూ సుమారు 26 చైనా సైనిక




విమానాలను గుర్తించారు. వీటిలో 16 విమానాలు తైవాన్ నైరుతి ఎయిర్ డిఫెన్స్ ఐడెంటిఫికేషన్ జోన్ లోకి ప్రవేశించాయి. విమానాలతో పాటు 7 చైనా యుద్ధ నౌకలు కూడా తైవాన్ సముద్ర తీరానికి సమీపంలో చక్కర్లు కొడుతున్నాయి. ఫిబ్రవరి 25న 30 విమానాలు వచ్చిన తర్వాత, మళ్ళీ ఈ స్థాయిలో విమానాలు రావడం ఇదే తొలిసారి. ఇలాఉండగా, మార్చి 31న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాలో పర్యటించనున్నారు. ఇక, చైనా విమానాలు లేని సమయంలో కూడా వారి యుద్ధ నౌకలు సముద్రంలోనే ఉన్నాయని తైవాన్ రక్షణ మంత్రి వెల్లింగ్టన్ కూ స్పష్టం చేశారు. చైనా నుండి ముప్పు ఏమాత్రం తగ్గలేదని.. తాము నిరంతరం అప్రమత్తంగానే ఉన్నామని ఆయన పేర్కొన్నారు.

# ఇరాన్ డ్రోన్ దాడులు తీవ్రం

## దుబాయ్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో దాడి

## ఇంధన ట్యాంకర్ వద్ద చెలరేగిన మంటలు

**టెహ్రాన్,ఫిబ్రవరి 16:** ఇరాన్ తో ఇజ్రాయెల్, అమెరికా యుద్ధంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్, అమెరికా దాడులకు ప్రతీకారంగా ఇరాన్.. డ్రోన్ దాడుల ను తీవ్రతరం చేసింది. తన పొరుగుదేశాల్లోని అమెరికా స్థావరాలే లక్ష్యంగా డ్రోన్‌లతో విరుచుకుపడుతోంది. సోమవారం తెల్లవారుజామున దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో డ్రోన్ దాడులు చేసింది. ఈ సందర్భంగా ఒక డ్రోన్ ఇంధన ట్యాంక్‌ను ఢీకొట్టడంతో భారీగా మంటలు చెలరేగాయి. దాంతో విమానాశ్రయంలోని అన్ని విమానాలను తాత్కాలికంగా నిలిపివేశారు. విమానాశ్రయాన్ని మూసివేసినట్లు దుబాయ్ సివిల్ ఏవియేషన్ అథారిటీ అధికారులు ప్రకటించారు. ప్రయాణికులు, ఎయిర్‌పోర్టు సిబ్బందికి సేఫ్టీ నోటీస్ జారీచేశారు. విమానాల స్టేటస్ తెలుసుకునేందుకు విమానయాన సంస్థలను సంప్రదించాలని ప్రయాణికులకు సూచనచేశారు. అంతేగాక పలు విమానాలను అల్ మక్తూమ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మళ్లించినట్లు ఎయిర్‌పోర్ట్ అధికారులు తెలిపారు. ఇంధన ట్యాంక్‌కు అంటుకున్న మంటలను ఆర్పేందుకు దుబాయ్ సివిల్ డిఫెన్స్ సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. సమీపంలోని ప్రజలు ఇళ్లల్లోనే ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇంధన ట్యాంక్‌పై దాడి నేపథ్యంలో ఈ ప్రాంతంలోని కీలకమైన ఇతర మౌలిక సదుపాయాల



వద్ద భద్రత పెంచినట్లు అధికారులు పేర్కొన్నారు.

# పొట్టి శ్రీరాములు జయంతి



**రాయికల్:** రాయికల్ పట్టణంలోని బస్టాండ్ లో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎనగందుల వీరేశం, కార్యదర్శి అయిత నరేందర్, నాయకులు గంప ఆనందం, ఎనగందుల సత్యనారాయణ, చింత అశోక్, లింగ శ్రీనివాస్, చౌడారపు లక్ష్మీనారాయణ, కూరగాయల అశోక్, పిప్పారి జగన్ మోహన్, ఆంజనేయులు, సురేష్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ ధరలు పెంపుపై సిపిఐ నాయకులు నిరసన




**శంకరపట్నం మార్చి/16:** శంకరపట్నం మండల కేంద్రంలో గ్యాస్ సిలిండర్ ధరలు పెంపు పై సిపిఐ నాయకులు సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు నిరసన చేపట్టారు.సందర్భంగా పిట్టల సమ్మయ్య మాట్లాడుతూ అమెరికా ఇజ్రాయిల్ రెండు దేశాలు ఇరాన్ పై దాడులు కొనసాగిస్తున్న ఈ నేపథ్యంలో పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించలని కేంద్రం ప్రభుత్వం న్ని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో సిపిఐ నాయకులు నిరసన చేపట్టారు.కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి రేగుల కుమార్,గ్రామ కార్యదర్శి పొనగంటి శ్రీనివాస్, గోదారి లక్ష్మణ్,నరేష్, సాయిలు,రామస్వామి పాల్గొన్నారు.

## వేసవిలో దీన్ని తినడం వల్ల ఎన్నో లాభాలను పొందవచ్చు.. అత్యంత సహజమైంది, సురక్షితమైంది..



వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. దీంతో ప్రజలు సహజమైన చల్లదనాన్ని ఇచ్చే పదార్థాలను వెతుకుతున్నారు. సహజంగా చల్లదనాన్ని ఇచ్చే వాటిలో గోండ్ కతిరా ఒకటి. ఇది సాధారణంగా చాలా మంది వంటింటి మసాలా డబ్బాలో ఉంటుందని చెప్పవచ్చు. దీనిని ట్రాగాకాంత్ గమ్ అని కూడా పిలుస్తారు. ఇది ఆస్ట్రాగలస్ అనే మొక్క నుండి వస్తుంది. ఫాలూదా వంటి పానీయాల్లో దీనిని ఎక్కువగా ఉపయోగిస్తారు. పొట్ట ఆరోగ్యానికి ఇది ఎంతో మేలు చేస్తుంది. జీర్ణాశయ ఆరోగ్య సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. సర్వేల ప్రకారం 80% మందికి ఆమ్లత్వం లేదా గుండెల్లో మంట వంటి సమస్య ఉంటున్నాయి. అందులో 40% మందికి రోజూ ఈ సమస్య కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో గోండ్ కతిరా జీర్ణాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. గోండ్ కతిరా పొట్ట ఆరోగ్యానికి ఏవిధంగా మేలు చేస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.మంచి బ్యాక్టీరియా వృద్ధికి..
సింథటిక్ కూలింగ్ డ్రింక్స్ కేవలం తాత్కాలిక చల్లదనం మాత్రమే ఇస్తాయి. కానీ గోండ్ కతిరా సహజ ప్రీబయోటిక్. ఇది జీర్ణాశయంలో ఉండే మంచి బ్యాక్టీరియా అయిన బైఫిడోబ్యాక్టీరియా, లాక్టోబాసిల్లస్ పెరగడానికి సహాయపడుతుంది. మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందడానికి సరైన ఉపరితలాన్ని అందించడం ద్వారా , ఇది లోపలి నుండి పేగు అవరోధాన్ని బలపరుస్తుంది. అలాగే వేసవిలో డీహైడ్రేషన్ వల్ల మలబద్ధకం పెరుగుతుంది. గోండ్ కతిరాలో ఉన్న కరిగే ఫైబర్ మలాన్ని మృదువుగా చేసి సులభంగా బయటకు వెళ్లేలా చేస్తుంది. ఇది OTC లాక్సేటివ్‌లా కడుపు నొప్పిని ఇవ్వదు. యాసిడ్ రిఫ్లక్స్ లేదా గ్యాస్ట్రోఓసోఫాగియల్ రిఫ్లెక్స్ డిసీజ్ (GERD) ఉన్నవారికి ఇది ఉపయోగపడుతుంది. నీటిలో నానబెట్టినప్పుడు జెల్‌లా మారి జీర్ణాశయ గోడపై రక్షణ పొరలా పనిచేస్తుంది. దీంతో కడుపులో మంట తగ్గుతుంది.బరువు తగ్గేందుకు..గోండ్ కతిరాలో ఉన్న అధిక ఫైబర్ వల్ల కడుపు త్వరగా నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువగా తినడం తగ్గుతుంది. ఎక్కువ సమయం ఆకలి అవ్వకుండా ఉంటుంది. బరువు నియంత్రణలో కూడా ఇది సహాయపడుతుంది. గోండ్ కతిరా హైడ్రోకలాయిడ్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది శరీరంలో నీరు నిల్వ ఉండేలా సహాయపడుతుంది. వేసవిలో దీనిని తీసుకోవడం ద్వారా డీహైడ్రేషన్, అలసట తగ్గుతాయి. పరిశోధనల ప్రకారం గోండ్ కతిరా బ్లడ్ ప్యూరిఫైయర్‌గా కూడా పనిచేస్తుంది. ఇది పొట్టలో ఉన్న కొన్ని టాక్సిన్స్‌ను బైండ్ చేసి బయటకు పంపుతుంది. దీంతో కాలేయంపై ఒత్తిడి తగ్గుతుంది. గోండ్ కతిరాలో క్యాల్షియం, మెగ్నీషియం వంటి మినరల్స్ కూడా ఉంటాయి. ఇవి ఎముకలు, కండరాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ఈ విధంగా గోండ్ కటిరా పొట్ట ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు చెబుతున్నారు.సహజమైంది, సురక్షితమైంది..వేసవిలో గోండ్ కతిరాను తీసుకోవడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని నిపుణులు తెలియజేస్తున్నారు. వేసవిలో చాలా మంది కూల్‌డ్రింక్స్ ను తాగడానికి ఇష్టపడతారు. కానీ సింథటిక్ కూలింగ్ డ్రింక్స్‌లో ఫాస్ఫారిక్ ఆమ్లం, ఆర్టిఫిషియల్ స్వీట్‌నర్స్, కార్బన్ డయాక్సైడ్ ఎక్కువగా ఉంటాయి. ఇవి జీర్ణాశయానికి హానికరం. గోండ్ కతిరా మాత్రం సహజమైనది, శరీరానికి సురక్షితమైనది. కనుక వేసవిలో చల్లదనానికి సహజంగా లభించే గోండ్ కతిరా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే దీనిని తీసుకునే విషయంలో జాగ్రత్తలు పాటించాలని కూడా వారు చెబుతున్నారు. ఎండిన గోండ్ కతిరాను తీసుకోకూడదు. నీటిలో నానబెట్టిన తర్వాతే తినాలి. ఎండినదాన్ని మింగితే గొంతులో ఉబ్బి గొంతుకు అడ్డం పడడం వంటి సమస్యలు కలగవచ్చు.నీళ్లను బాగా తాగాలి..అలాగే దీనిని తీసుకునే వారు తగినంత నీరు తాగాలి. ఇది అధిక ఫైబర్ కలిగి ఉండటం వల్ల రోజుకు కనీసం 2-3 లీటర్లు నీరు తాగాలి. అలాగే కొందరిలో దీనిని తీసుకున్న తరువాత గ్యాస్ లేదా కడుపు ఉబ్బరం వంటి సమస్యలు రావచ్చు. గోండ్ కతిరా మందుల శోషణను నెమ్మదించవచ్చు. కాబట్టి మందులు తీసుకున్న కనీసం 2 గంటల తరువాత దీనిని తీసుకోవడం మంచిది. గోండ్ కతిరా సహజమైనది. లెమన్ షికంజీ లేదా పాలు వంటి పానీయాల్లో కలుపుకుని తాగడం వల్ల వేసవిలో చల్లదనం మాత్రమే కాదు, జీర్ణాశయ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు.

# శివాజీ రైతు గోనె రెడ్డి సంఘం రాయికల్ ఆధ్వర్యంలో తహసీల్దారు గారికి వినతి



**రాయికల్** శివాజీ రైతు గోనె రెడ్డి సంఘం రాయికల్ రైతుల ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న రైతు భరోసా నిధులు మరియు ఈ యాసంగి పంట రైతు భరోసా నిధులను ఏలాంటి జాప్యం లేకుండా వెంటనే చెల్లించాలని మరియు మండల కేంద్రంలో రెండు మొక్కజొన్న కేంద్రాలను ఏర్పాటు చేయాలని తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ దేవదాసు గారికి వినతిపత్రం సమర్పించినారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు కుంబల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా నిధుల విడుదల జాప్యము కారణంగా రైతులు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పెండింగ్లో ఉన్నటువంటి మరియు ఈ సీజన్ రైతు భరోసా నిధులను విడుదల చేయాలని అదేవిధంగా రాయికల్ మండల కేంద్రంలో రెండు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరినారు. మండలంలోని రైతులు ఈ సీజన్లో ఎక్కువగా మొక్కజొన్న పంటను సాగు చేసినారు కావున ఎక్కువ పంట దిగుబడి వచ్చేటువంటి అవకాశం ఉన్నందున మరియు రాయికల్ మండలానికి ప్రక్కన ఉన్నటువంటి మండలాలైన మేడిపల్లి, మల్లాపూర్, సారంగాపూర్ మండలాలకు చెందినటువంటి రైతులు కూడా వారు పండించినటువంటి మొక్కజొన్న ల కొనుగోలుకు రాయికలకు వస్తున్నారు. కావున ఒక కొనుగోలు కేంద్రము సరిపోక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున ఈ సీజన్లో రెండు మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేసి తగు సరైన వసతులను కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి కడపటి రాజేందర్ రెడ్డి కార్యవర్గ సభ్యులు జిల్లాల గంగారెడ్డి, దమ్మా గంగారెడ్డి, జిల్లాల రాజారెడ్డి, పాతూరు జలపతి రెడ్డి, బోడుగం ముత్యం రాజు రెడ్డి, కుర్మ మహిపాల్ రెడ్డి, పాతూరి సురేష్ రెడ్డి, కడపటి మోహన్ రెడ్డి, పటేల్ గోపాల్ రెడ్డి, కుంభాల సంతోష్ రెడ్డి , జిల్లాల పెద్ద గంగారెడ్డి లు పాల్గొన్నారు.

# గౌరవెల్లి ప్రాజెక్టు తక్షణమే పూర్తి చేయాలి

**-మక్కజొన్న, వరి పంటలు ఎండిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.**
**-తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లకు విజ్ఞప్తి.**
**-రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు,కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు.**

**కోహెడ(సిద్దిపేట జిల్లా)మర్చి 16:**సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని వెంకటేశ్వర్లపల్లి(పీవీ నరసింహ రావు కాలనీ) చెందిన రైతు మూడు ఎకరాల మక్కజొన్న పంట వేశారు.అది తలపూత,కంకి పెట్టె దశకు వచ్చేసరికి బావిలో నీళ్లు సమృద్ధిగా ఉండగా మార్చ్ నెలలో బావిలో నీళ్లు ఒక్కసారి గా అడుగు అంటడంతో మక్కజొన్న పూర్తిగా ఎండి దిక్కుతోచని స్థితిలో తీవ్ర దుఃఖంలో ఉన్నాను.పెట్టిన పెట్టుబడి ఒక లక్ష వరకు అయింది.నన్ను, నాతోబాటు పంటలు ఎండిన రైతుల ఆదుకోవాలని,గౌరవెల్లి ప్రాజెక్టు కాలువలు పనులు పూర్తి చేసి నీటిని నింపినట్లు అయితే ఇలాంటి పరిస్థితి రైతులకు రాదని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లను ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.అలాగే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా



యాసంగిలో మక్కజొన్న,వరి పంటలు ఎండి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని,హుస్నాబాద్ నియోజకవర్గం లో గౌరవెల్లి ప్రాజెక్టు తక్షణమే పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర



ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లను రైతు సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు,కంటస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు విజ్ఞప్తి చేశారు.

# గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి







**రాయికల్** రాయికల్ మండలంలోని మైతపూర్ గ్రామ పంచాయతీ వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు గూర్చి మరియు డ్రగ్స్ నిర్మూలన గూర్చి గ్రామ సర్పంచ్ తలారి నాగమణి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు ఇట్టి సందర్భంగా రాయికల్ ఎస్ ఐ సుధీర్ రావు మాట్లాడుతు గ్రామాల ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే అసాంఘిక కార్యకలాపాలను మరియు దోపిడీ దొంగలను నిర్మూలించవచ్చు అని ఖచ్చితంగా నిధులు కేటాయించి సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యాలని సూచించారు నేరాల నివారణ కు దోహద పడుతాయి అని మరియు యువత మత్తు పదార్థాలు గంజాయి డ్రగ్స్ కు అలవాటు కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తలారి నాగమణి రాజేష్. ఉప సర్పంచ్ ప్రణయ్. కార్యదర్శి. వేణు. వార్డు సభ్యులు. శ్రీనివాస్. నవీన్. పరమేశ్వర్. గంగమల్లయ్య. గ్రామ ప్రజలు. బాబు గంగుల శ్రీనివాస్. వేణు. కిష్టయ్య. నారాయణ. గంగారం. భవానీ. పవన్ కళ్యాణ్. శ్రీను. నరేష్ తది తరులు పాల్గొన్నారు

# రాష్ట్రం లో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో పనితీరుపై ఆందోళన

**తెలంగాణలో ప్రస్తుత పరిస్థితులను సమీక్షించండి,**
**నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో జాతీయ నాయకత్వానికి సూచన,**
**జాతీయ మానవ హక్కుల మరియు నేర నియంత్రణ సంస్థ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్కాకుల అనిల్ కుమార్,**

**షాద్ నగర్ మార్చి 16**తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో సంస్థ పనితీరుకు సంబంధించి పలు సమస్యలు ఉన్నాయని సంస్థకు చెందిన కొందరు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు మానవ హక్కులను పరిరక్షించడం బాధితులకు సహాయం చేయడం సమాజంలో నేరాలను నియంత్రించడం వంటి మహత్తర లక్ష్యాలతో ఈ సంస్థ స్థాపించబడినప్పటికీ తెలంగాణలో ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదని వారు పేర్కొన్నారు సంస్థ అభివృద్ధి కోసం నిజాయితీగా పనిచేసిన పలువురు క్రియాశీల సభ్యులకు తగిన



గుర్తింపు లేకపోవడంతో వారు నిరాశకు గురవుతున్నారని తెలిపారు రాష్ట్ర స్థాయి నాయకత్వం సంస్థను బలోపేతం చేయడం ప్రజా సమస్యలు మరియు మానవ హక్కుల అంశాలపై చురుకుగా స్పందించడం వంటి విషయాల్లో తగిన చొరవ చూపడం లేదని ఆరోపించారు సమావేశాలు నిర్వహిస్తున్నప్పటికీ అవి సంస్థ అసలు లక్ష్యాలు బాధ్యతలపై సరైన దృష్టి పెట్టడం లేదని ఈ పరిస్థితుల వల్ల తెలంగాణలో సంస్థ యొక్క అసలు ఉద్దేశ్యం బలహీనపడుతోందని నిబద్ధత కలిగిన సభ్యులు భావిస్తు న్నారని చెప్పారు ఈ నేపథ్యంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో జాతీయ నాయకత్వం తెలంగాణలో ప్రస్తుత పరిస్థితులను సమీక్షించి సంస్థ పారదర్శకంగా బాధ్యతతో నిబద్ధతతో పనిచేసేలా తగిన చర్యలు తీసుకోవాలని ప్రెస్ మీట్ ద్వారా విజ్ఞప్తి చేశారు అయితే తమ ఉద్దేశ్యం ఎవరినీ వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకోవడం కాదని సంస్థను బలోపేతం చేసి అది నిజంగా ప్రజలకు సేవ చేస్తూ మానవ హక్కులను రక్షించేలా చేయడమే తమ లక్ష్యమని వారు స్పష్టం చేశారు,

# కారు బైకు డి వ్యక్తికి గాయాలు



**శంకరపట్నం మార్చి/16 :** శంకరపట్నం మండలం తాడికల్ రాజీవ్ రహదారి వాటర్ ట్యాంక్ దగ్గర మోటార్ సైకిల్ కారు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో మోటార్ సైకిల్ మీద అన్నారం నుండి కేశవపట్నం వెళుతున్న మానకొండూరు మండలం అన్నారం గ్రామానికి చెందిన పాకాల రాఘవరెడ్డి( 51) అన్నారం నుండి కేశవపట్నం వెళ్తుండగా మార్గమధ్యలో తాడికల్ వాటర్ ట్యాంక్ దగ్గర ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో రాఘవరెడ్డి తలకు బలమైన గాయం తగిలి రోడ్డు మీద పడడంతో చూసిన స్థానికులు 108 కి ఫోన్ చేయడంతో 108 సిబ్బంది.ఈఎంటి గూడూరి సతీష్ రెడ్డి మరియు పైలట్ ఖాజా ఖలీల్ ఉల్లా సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకొని క్షతగాత్రుని అంబులెన్స్ లోనికి తీసుకొని ప్రథమ చికిత్స అందిస్తూ కరీంనగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

**-బెటాలియన్ కమాండెంట్ ఆనంద రెడ్డి**







**సిద్ధవటం,మార్చి 16 :**ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని బెటాలియన్ కమాండెంట్ కే. ఆనంద రెడ్డి తెలిపారు. మండలంలోని భాకరాపేట గ్రామ సమీపంలో ఉన్న ఏపీఎస్పీ 11వ పోలీసు బెటాలియన్లో సోమవారం పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ కే.ఆనంద రెడ్డి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ, భాషా ఆధారిత రాష్ట్రాల ఏర్పాటుకు పోరాడుతూ అమరుడైన పొట్టి శ్రీరాములు దేశ చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఆయన చేసిన నిరాహార దీక్ష,త్యాగం ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు.పొట్టి శ్రీరాములు చూపిన త్యాగస్ఫూర్తి, సేవాభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, యువత ఆయన జీవితం నుండి స్ఫూర్తి పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బెటాలియన్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి వేడుక



**నూజివీడు,మార్చి16.** నూజివీడు రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి కార్యాలయంలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన కూటమి నాయకులు.మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయం మరువరానిదని అన్నారు.ఆత్మ నిగ్రహం, చిత్తశుద్ధి, అంకిత భావం, క్రమశిక్షణ కలిగిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు – అటువంటి మహనీయుడి త్యాగ స్ఫూర్తిని ప్రజలకు మరింత చేరువ చేసేలా కూటమి ప్రభుత్వం పొట్టి శ్రీరాములు గారి 58 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించడం శుభపరిణామం అన్నారు. ప్రతి తెలుగువాడికి ఎంతో గర్వకారణం – మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం అన్నారు. తెలుగురాష్ట్రా సాధన కోసరం 42 రోజులు ఆమర నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించి తెలుగు రాష్ట్రాన్ని సాధించారని కొనియాడారు.ఆయన జీవితం ప్రజల కొసం త్యాగం చేసిన మహనీయుడని గుర్తుచేశారు. ఆయన ఆశయాలు ఆలోసనలు ముందుకు తీసుకెళ్లిన నాడే మనం ఆయనకు అర్పించిన ఘన నివాళులు అన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి సంక్షేమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా జగ్గయ్యపేట సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ పి. వెంకటేశ్వర్లు




**ఎన్టీఆర్ జిల్లా మార్చి 17**

జగయ్యపేట పట్టణంలోని న అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా జగ్గయ్యపేట సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ పి. వెంకటేశ్వర్లు సిబ్బందితో కలిసి అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సి.ఐ. శ్రీ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర స్థాపన కోసం చేసిన త్యాగం భారత చరిత్రలో చిరస్మరణీయమని తెలిపారు. భాషా ఆధారిత రాష్ట్రాల ఏర్పాటుకు ఆయన చేసిన నిరాహార దీక్ష మరియు త్యాగం దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రజల హక్కుల కోసం ఆయన చూపిన త్యాగస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి శుభ సందర్భంగా. జగ్గయ్యపేట అమరజీవి పొట్టి శ్రీరాములు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు. వైశ్యరత్న. చారు గుండ్ల వెంకట లక్ష్మి నారాయణ కొండ.



**ఎన్టీఆర్ జిల్లా మార్చి 17** జగ్గయ్యపేట పట్టణంలోని ఈరోజు న జగయ్యపేట్ట ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి శుభ సందర్భంగా. జగ్గయ్యపేట అమరజీవి పొట్టి శ్రీరాములు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు. వైశ్యరత్న. చారు గుండ్ల వెంకట లక్ష్మి నారాయణ. కొండ. జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ మహంకాళి అనిల్ కుమార్. ఆర్యవైశ్య వర్తక వాణిజ్య కమిటీ చైర్మన్ కొత్త పురుషోత్తం. మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ నగరికంటి రమేష్. జగ్గయ్యపేట పెద్ద శివాలయం డైరెక్టర్ పారేపల్లి గురుప్రసాద్ ధారా రమేష్ అర్వేపల్లి అశోక్ అప్పన పిచ్చయ్య పోతుగంటి కిరణ్ రాష్ట్ర ప్రభుత్వ ఉగాది విశిష్టత పురస్కార గ్రహీత తంగేళ్ల శ్రీనివాసరావు సరికొండ నరసింహారావు. బీసీ నాయకుడు తుమాటి కృష్ణమాచారి మరియు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహమునకు పూలమాలలు వేసి రెండు నిమిషములు మౌనం పాకించి వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించినారు

## అమరావతి శాఖమూరు పార్కులో ఏర్పాటు చేసిన 58 అడుగుల శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఆవిష్కరణా.




**అమరావతి, మార్చి 16**

.అమరావతి శాఖమూరు పార్కులో ఏర్పాటు చేసిన 58అడుగుల శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని అవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పాల్గొన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్. పాల్గొన్న మంత్రులు టీజీ భరత్, నారాయణ గారు, సవిత, కేంద్రమంత్రి పెమ్మసాని చందశేఖర్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యేలు, నేతలు.

# ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన గాంధేయవాది పొట్టి శ్రీరాములు భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు

**తెలుగుదేశం పార్టీ విజయవాడ పార్లమెంటరీ అధికార ప్రతినిధి నల్లమోలు వెంకట శివరాం ప్రసాద్**





**. ఎన్టీఆర్ జిల్లా మార్చి 17**

పెనుగంచిప్రోలు గ్రామంలోని ఈ రోజున ఒక పత్రిక ప్రకటనలో తెలుగుదేశం పార్టీ విజయవాడ పార్లమెంటరీ అధికార ప్రతినిధి నల్లమోలు వెంకట శివరాం ప్రసాద్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన గాంధేయవాది పొట్టి శ్రీరాములు భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడు,ఆధునిక శిబిచక్రవర్తి, శాంతి యుతంగా జరిగిన ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని ప్రజల గుండెల్లో గాంధేయవాది, అమరజీవిగా పేరొందిన పొట్టి శ్రీరాములు జయంతి ఈ రోజు. 1876లో తీవ్రమైన కరువు రావడంతో పొట్టి శ్రీరాములు కుటుంబం ప్రకాశం జిల్లా కనిగిరి నుండి మద్రాసుకు వలస వెళ్లింది. అమరజీవి పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న మద్రాసులో జన్మించారు.చిన్న వయస్సులోనే తండ్రి మరణించడంతో తల్లి పోషించడానికి ఎంతో కష్టపడేది. తిండి కూడా లేని పరిస్థితుల్లో పొట్టి శ్రీరాములు మద్రాసులోని కన్యకా పరమేశ్వరి దేవాలయంలోనే భోజనం చేసి అక్కడే చదువుకునే పరిస్థితి ఉండేది. ఉన్నత విద్యాభ్యాసం సానిటరీ ఇంజినీరింగ్ ముంబైలో పూర్తిచేసి రైల్వేలో నెలకు రూ.250 జీతంతో ఉద్యోగంలో చేరారు. ఆ తర్వాత శ్రీరాములుకి వివాహం అయింది. భార్య, బిడ్డ, తల్లి చనిపోవడంతో పొట్టి శ్రీరాములు అతని ఆస్తులన్నీ సోదరులకు ఇచ్చేసి దేశ సేవ కోసం అంకితం అవ్వాలని నిర్ణయించుకుని 1927లో ఉద్యోగానికి రాజీనామా చేశారు.దళితులు దేవాలయ ప్రవేశం కోసం దళిత ఉద్యమం చేసి వారి హక్కుల సాధనకు అప్పటి మద్రాస్ ప్రభుత్వంలో కదలిక తీసుకువచ్చారు. ఆ దశలో గాంధీజీ ప్రభావం శ్రీరాములుపై చాలా ఎక్కువగా ఉంది.ఆయన గాంధీజీ అనుచరుడుగా సబర్మతి ఆశ్రమంలో చేరారు. ఆయన పట్టుదల చూసిన గాంధీ శ్రీరాములు లాంటి వారు పదిమంది ఉంటే నేను సంవత్సరంలోనే భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని సాధిస్తానని ప్రకటించారు. స్వాతంత్రోద్యమ సమయంలో చేపట్టిన క్విట్ ఇండియా ఉద్యమం,సత్యాగ్రహంలో కీలకంగా వ్యవహరించారు.ఇక ఉద్యమం సమయంలో మొత్తం మూడుసార్లు జైలు శిక్ష అనుభవించారు.1934 జనవరి 15న ఉదయం రెండు గంటల సమయంలో బిహార్ ఉత్తర ప్రాంతంలో మూడు సార్లు తీవ్రంగా కంపించి భయంకరమైన శబ్దంతో భూకంపం ముంచెత్తింది. దీని ప్రభావం 77 వేల చదరపు మైళ్లకు వ్యాపించగా ఫలితంగా కోటిన్నరమంది తీవ్ర సమస్యలకు గురయ్యారని అంచనా.పది లక్షల ఇళ్ళు, 1,400 కిలోమీటర్ల రైలు మార్గం ధ్వంసమయ్యాయి. ఐదవ నెల జైలు శిక్ష అనుభవిస్తున్న ఎంతో మందితోపాటు భూకంపం కారణంగా పొట్టి శ్రీరాములు విడుదలై గాంధీజీ సలహా మేరకు బిహార్ భూకంప భాదితుల కేంద్ర సహాయక సంఘంలో సభ్యుడుగా చేరారు.దీనికి నాయకత్వం వహిస్తున్నది బాబూ రాజేంద్రప్రసాద్. దాదాపు పది నెలలపాటు నిద్రాహారాలు మాని,సహాయ సేవా కార్యక్రమాలను పొట్టి శ్రీరాములు గొప్పగా నిర్వహించారు. 1937లో మేనమామ భార్య తండ్రి అయిన గోనుగుంట్ల నర్సయ్య మరణంతో శ్రీరాములు ప్రజా జీవితం తెలుగు ప్రాంతానికి తరలివచ్చింది. 1946లో నెల్లూరు మూలపేటలోని వేణుగోపాలస్వామి ఆలయంలో హరిజనుల ప్రవేశంకోసం నిరాహారదీక్ష ప్రారంభించారు. ఆయన దీక్ష ఫలితంగా హరిజనులు ఆలయంలో ప్రవేశింపగలిగారు. ఆ సంవత్సరంలోనే మద్రాసు ప్రభుత్వంచే హరిజనుల ఆలయప్రవేశం, హరిజనోద్ధరణకు సంబంధించిన రెండు శాసనాలను ఆమోదింపచేసేందుకు 23 రోజులు నిరశన దీక్ష చేశారు.ఆయన వజ్ర సంకల్పం ఫలించింది.గుడివాడ నుండి ఎర్నేని సుబ్రహ్మణ్యం నడిపిన దరిద్ర నారాయణ పత్రికలో పొట్టి శ్రీరాములు స్వతంత్ర రచనలతోపాటు ఆంగ్ల వ్యాసాలకు అనువాదాలు కూడా కనబడతాయి. గాంధీ స్మారక నిధి ఇంకా కాంగ్రెస్ కమిటీ బాధ్యుడిగా భాష తెలియని ప్రభుత్వం కారణంగా ప్రజా కార్యక్రమాలు సరిగా నిర్వహింపబడటం లేదని గుర్తించి స్వభాషారాష్ట్రం కోసం ఆత్మార్పణకు పూనుకొన్న యోధుడు పొట్టి శ్రీరాములు సి.రాజగోపాలాచారి వంటి కొందరు నాయకులు కొంత దూరదృష్టితో, ఉదారబుద్ధితో వ్యవహరించి ఉంటే తెలుగువారు పొట్టి శ్రీరాములును కోల్పోయి ఉండేవారు కాదు.
పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ఎంతో కృషి చేశారు. ఆయన ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 1952 అక్టోబర్ 10 నుండి 58 రోజులపాటు మద్రాస్ లో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఆయన దీక్షకు దిగిన 40 రోజుల తర్వాత కేంద్రం దిగివచ్చింది. నీలం సంజీవరెడ్డిని దూతగా పంపి దీక్ష విరమించాలని కోరింది. లక్ష్యం సాధించేవరకు దీక్ష విరమించేది లేదని శ్రీరాములు వారికి తేల్చి చెప్పారు. డిసెంబర్ 15న ఆయన ప్రత్యేక భాషా రాష్ట్రం కోసం అసువులు బాసి అమరజీవి అయ్యారు. 1953 అక్టోబర్ 1వ తేదీన కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. ప్రత్యేక రాష్ట్రం కోసం తనను తాను త్యాగం చేసుకున్న అమరజీవిగానే ఆయన అందరికీ తెలుసు.
నిజానికి పొట్టి శ్రీరాములు ధీరోదాత్త ఆత్మత్యాగం కారణంగా తమిళులు,కన్నడిగులు,మలయాళీలు,గుజరాతీలు, మహారాష్ట్రీయులు ఇలా ఎన్నో మాతృభాషలవారు ప్రత్యేక రాష్ట్రాలను ఏర్పరచుకున్నారు. వారందరి గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిపోయారు. పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని గుర్తిస్తూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం అమరావతి రాజధాని ప్రాంతంలో 6.8 ఎకరాల స్థలం పొట్టి శ్రీరాములు స్మృతివనానికి కేటాయించింది.ఆ స్మృతివనంలో 58 రోజుల దీక్షకు గుర్తుగా స్టాట్యూ ఆఫ్ సాక్రిఫైస్ పేరిట 58 అడుగుల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహం ఏర్పాటు చేయగా 125వ జయంతి ఉత్సవాలు ముగింపు సందర్భంగా నేడు ఆవిష్కరణ చేయనున్నారు.

# అరటి, రైతులకు టన్ను 20,000 గిట్టుభాటు ధర ఇచ్చి ప్రభుత్వమే కోనుగోలు చేయాలి

**రైతు సంఘంజిల్లా సంఘం ఉపాధ్యక్షులు వెంకట్ రమణ యాదవ్**



**అనంతపురం :**పెద్దవడుగూరు మండలంకొం డుపల్లి గ్రామంలో ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో అరటి పంట కోతకు వచ్చిన దశలో కొనుగోలుదారులు లేక పంటను వదిలి వేసిన అరటి తోటలను ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగినది.ఈ సందర్భంగాజిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వి వెంకట రాముడు యాదవ్ మాట్లాడుతూ, పెద్దవడుగూరు మండలం తో పాటు తాడపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా వేలాది ఎకరాలలో లక్షలాది రూపాయలు ప్రైవేట్ వ్యక్తులు దగ్గర అప్పులు చేసి అరటి పంటను సాగు చేస్తే సంవత్సరం పాటు కష్టపడి కోత దశకు తీసుకొని వస్తే గత నెల కిందట 24,000 ఉన్న అరటి టన్ను ధర ఈరోజు 2000 కూడా అడిగే పరిస్థితి లేదు రేటు అమాంతంగా తగ్గడంతో అరటిపంటని నిట్టనిలుగా చాలా ప్రాంతాల్లో వదిలి వేయడం జరిగినది అందులో భాగంగా పెద్దవడుగూరు మండలం కొండిపల్లిలో ఆదినారాయణ రైతు తోటను పరిశీలిస్తే పంట కోతకు వచ్చి నేలకు పడిపోయే పరిస్థితి వచ్చిన ఇంతవరకు పంటను కొనుగోలు చేసేదానికి వ్యాపారస్తులు కానీ ఉద్యాన శాఖ అధికారులు ఎవరు కూడా క్షేత్రస్థాయిలోకొచ్చి పరిశీలించి రైతులకు గురించి అడిగిన దాఖలాలే లేవు అందుకోసం రైతు సంఘంగా డిమాండ్ చేయడం ఏమంటే పండించిన ఉద్యాన పంటలకు ప్రభుత్వమే మార్కెట్ సౌకర్యం ఏర్పాటు చేయాలి పంటను కూడా గిట్టుబాటు ధరతో కనీసం అరటి టన్ను 20,000 రూపాయలు తో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి ,ప్రతిరైతుసేవా కేంద్రములో కోల్డ్ స్టోరేజీలు ఎర్పాటుచేయాలి, ప్రతిఉద్యానరైతుకు90శాతముతో నాణ్యమైనవిత్తనాలు, మల్చింగ్ పేపర్ ,ప్రభుత్వ నర్సరీలుద్వారా,మంచినారులు, అందించాలి కౌలు రైతులు గుర్తింపు కార్డులుఇచ్చి, అన్నదాతసుఖీభవ, పంట నష్టపరిహారము,పంటలభీమా,బ్యాంకుఋణాలువర్తింపచేయాలని, పంటగిట్టుబాటుధరరాకఅప్పులు ఎక్కువై రైతులు,కౌలురైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారుకావున రైతులు తీసుకున్న ఋణాలు అన్నిఓకేధపా మాఫీచేసితిరిగి క్రొత్తఋణాలుఇచ్చిఋణ విముక్తిచేసిఆత్మహత్యలునుండికాపాడాలని,రైతులనుకౌలురైతులన ౹అన్నివిధాలుగా ఆధుకోవాలని కేంద్ర రాష్ట ప్రభుత్వాలను, అంద్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో తాడపత్రి రైతు సంఘం నియోజకవర్గం అధ్యక్షులు ఆదినారాయణ వడుగూరు సిపిఐ మండల కార్యదర్శి పోలా రంగస్వామి అల్లా బకాసు, రామాంజనేయులు, రంగనాయకులు, దస్తగిరి, షేక్షావలి ,తదితరులు పాల్గొన్నారు.

# ఆదోని పట్టణంలో విద్యార్థులతో పని చేపిస్తున్న దీజ హాస్టల్ వార్డెన్ పై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి DSF విద్యార్థి సంఘంగా డిమాండ్






**ఆదోని ప్రతినిధి;**ఆదోని పట్టణంలో ఉన్నటువంటి దీజ హాస్టల్లో విద్యార్థులతో పని చేపించిన హాస్టల్ వార్డెన్ పై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో తల్లిదండ్రులు విద్యార్థులను హాస్టల్లో వదిలి తల్లిదండ్రులు వలసలకు వెళ్తున్నారు. కానీ, బీసీ హాస్టల్ లో వార్డెన్ తీరుపై ఇూఖీ విద్యార్థి సంఘంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాము.. విద్యార్థుల చేత పని చేపించడం ఏంటి? బీసీ వెల్ఫేర్ సార్ ఏం చేస్తున్నారు కేవలం సీటుకు మాత్రమే పరిమితం అవుతున్నారా లేదా ఇలాంటి సంఘటనలు బీసీ వెల్ఫేర్ దృష్టికి వెళ్లలేదా. హాస్టల్ లో ఉన్న విద్యార్థుల చేత ఇలా పని చేపిస్తుంటే బీసీ వెల్ఫేర్ సార్ ఏం చేస్తున్నారని ఇూఖీ విద్యార్థి సంఘంగా ప్రశ్నిస్తున్నాము. బీసీ సంక్షేమ శాఖ అధికారి సబితమ్మ తక్షణమే సమగ్ర విచారణ జరిపి విద్యార్థులతో పని చేపించిన దీజ హాస్టల్ వార్డెన్ పైన అలాగే బీసీ వెల్ఫేర్ సార్ గారి పైన సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డి.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాము. లేనిపక్షంలో డి.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అధికారులకు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో డిఎస్ఎఫ్ నాయకులు హరి మోహన్ విక్రమ్ రాజ్ కుమార్ వినోద్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ, ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో స్వాతంత్ర్య సమరయోధులు అమరజీవీ శ్రీ పొట్టి శ్రీరాములు గారి 125 వ జయంతి వేడుకలు.






**ఏలూరు, మార్చి 16. .** ముందుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి జిల్లాకేంద్ర గ్రంథాలయ ఉప గ్రంథపాలకులు ఎ. నారాయణరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఉప గ్రంథపాలకులు పొట్టి శ్రీరాములు గురించి మాట్లాడుతూ ఆయన నెల్లూరు జిల్లాలో జన్మించారని ఆయన గొప్ప స్వాతంత్ర సమరయోధులని కొనియాడారు. గాంధీజీ తో అయనకు ఉన్న మంచి స్నేహసంబంధాలు ఉండేవని వివరించడం జరిగింది. అలాగే పొట్టి శ్రీరాములు 19.10.1952 వ సంవత్సరం లో 58 రోజులు ఆమరణ నిరహారదీక్ష చేసి చనిపోవడం వలన ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని తెలియ జేయడం జరిగింది. అలాగే నెల్లూరు జిల్లాకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పేరు పెట్టడం జరిగిందనీ తెలియ జేయడం జరిగింది. అలాంటి గొప్పమహోన్నత వ్యక్తి జయంతిని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జరుపు కోవడం గొప్ప భాగ్యం అంటూ తెలియ జేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది మరియు గ్రంథాలయ పాఠకులు పాల్గొనడం జరిగింది.



## క్రికెట్‌ని వీడియో గేమ్‌లా ఆడుతున్నాడు

### - వైభవ్ సూర్యవంశీపై సంజూ ఫన్నీ సెటైర్

తన విధ్వంసకర బ్యాటింగ్‌తో బౌలర్స్‌కి చుక్కలు చూపిస్తున్న వైభవ్ సూర్యవంశీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇటీవల జరిగిన ఖ-19 ప్రపంచ కప్‌లో తన మార్క్ బ్యాటింగ్‌తో భారత్ కప్ గెలిపించడంలో కీలక పాత్ర పోషించాడు. ఇకపోతే తాజాగా జరిగిన ఓ కార్యక్రమంలో సంజు శాంసన్ వైభవ్ సూర్యవంశీకి సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నాడు. ఐపీఎల్ అరంగేట్రానికి ముందు రాహుల్ ద్రావిడ్‌తో జరిగిన సంభాషణను గుర్తు చేశాడు. మ్యాచ్‌కు ముందు రాహుల్ వైభవ్‌ని గదికి పిలిచి ఈరోజు నీ గేమ్ ప్లాన్ ఏంటి అని అడగగా.. "సర్.. ఏం ప్రత్యేక ప్లాన్ లేదు. నా ఆటనే ఆడతానని.. మొదటి బంతి నా జోన్‌లో వస్తే గాల్లోకి పంపేస్తానని చెప్పాడని.. చివరకు అదే చేసి చూపించాడన్నాడు. ఆ మాటలు చెప్పినట్టుగానే వైభవ్ గ్రౌండ్‌లో ఆడాడని.. అతను క్రికెట్ ఆడుతున్న విధానం "ఒక వీడియో గేమ్" లాగా ఉంటుందని సంజు శాంసన్ అన్నాడు.

## ఆర్‌సీబీకి పెద్ద ఉపశమనం



ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)కు పెద్ద ఉపశమనం లభించింది. బెంగళూరులో చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌లు నిర్వహించుకునేందుకు కర్ణాటక ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ స్టేడియంలోని భద్రత, సంసిద్ధత చర్యలను పరిశీలించి క్లీన్ చీట్ ఇచ్చింది. దాంతో కర్ణాటక ప్రభుత్వం మ్యాచ్‌లు నిర్వహించేందుకు అనుమతిచ్చింది. సోమవారం విధాన సౌధలో హోం మంత్రి జి పరమేశ్వర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. దాంతో ఆర్‌సీబీ హోమ్ మ్యాచ్‌లు చిన్నస్వామి స్టేడియం వేదికగా జరగనున్నాయి. ఐపీఎల్ 2026 సీజన్‌లో ఆర్‌సీబీ.. చిన్నస్వామి స్టేడియంలో 5 మ్యాచ్‌లు ఆడనుంది. తన రెండో హోమ్ గ్రౌండ్‌గా రాయ్‌పుర్‌లోని షహీద్ వీర్ నారాయణ సింగ్ స్టేడియాన్ని ఎంచుకున్న ఆర్‌సీబీ.. అక్కడ రెండు లీగ్ మ్యాచ్‌లు ఆడనుంది.ఐపీఎల్‌లో ఒక ప్లే ఆఫ్ మ్యాచ్, ఫైనల్ కూడా బెంగళూరులో నిర్వహించే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. గతేడాది ఆర్‌సీబీ విజయోత్సవ ర్యాలీ సందర్భంగా తొక్కిసలాట చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయారు.ఈ ఘటనపై సీరియస్ అయిన ప్రభుత్వం.. జస్టిస్ కున్హా సారథ్యంలోని కమిటీతో విచారణ జరిపించింది. ఆ కమిటీ సూచనల మేరకు కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో భద్రతా చర్యలు చేపట్టింది. తొక్కిసలాట వంటి ఘటనలు పునరావృతం కాకుండా చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌ల సందర్భంగా 35 వేల మంది ప్రేక్షకులకు మాత్రమే అనుమతి ఇవ్వనున్నారు. అలాగే చివరి నిమిషంలో రద్దీని నివారించడానికి మ్యాచ్‌కు ముందు 3, 4 గంటల ముందే స్టేడియం గేట్లను తెరవనున్నారు. మహిళలు, పిల్లలకు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయనున్నారు. బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ భాగస్వామ్యంతో టికెట్ కలిగి ఉన్న ప్రేక్షకులకు మెట్రోలో ఉచిత ప్రయాణ వసతి కల్పించనున్నారు.

# సంజూ శాంసన్ అత్యంత ప్రమాదకరమైన ఆటగాడు

### టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ వెల్లడి

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ 2026 ువ20 ప్రపంచకప్‌లో టీమిండియాకు అత్యంత ప్రమాదకరమైన ఆటగాడిగా ఓపెనర్ సంజూ శాంసన్‌ను అభివర్ణించారు. సంజూ శాంసన్ తనదైన రోజున పవర్ ప్లేలో ప్రత్యర్థి జట్ల నుంచి మ్యాచ్‌ను లాగేసుకోగలడని గంభీర్ అన్నాడు. ఇండియా మూడోసారి ువ20 ప్రపంచకప్ నెగ్గడంలో సంజు కీలక పాత్ర పోషించాడని, అతని బ్యాట్ పవర్ పట్ల తమకు ఎప్పుడూ అనుమానం లేదని గంభీర్ ప్రశంసలు కురిపించాడు. తొలి ఆరు ఓవర్లలోనే జట్టుని గెలిపించే సత్తా సంజుకు ఉందని గౌతమ్ గంభీర్ స్పష్టం చేశాడు. వరల్డ్ కప్ తుది జట్టులో ముగ్గురు లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్లు ఉన్నప్పటికీ, కేవలం కాంబినేషన్ మార్చడం కోసం కాకుండా జట్టులో మరింత దూకుడు పెంచేందుకే శాంసన్‌ను ఎంపిక చేశామని ఆయన తెలిపారు. గత ఏడాదిన్నర కాలంగా జట్టులో వీలైనంత దూకుడుగా ఆడాలనే సిద్ధాంతంతో ఉన్నామని గంభీర్ పేర్కొన్నారు. అందుకే ఆఫ్ స్పిన్నర్‌కు కౌంటర్ ఇచ్చేందుకు కాకుండా, టాప్ ఆర్డర్ పవర్ పెంచేందుకు, పవర్ ప్లేలో మరింత దూకుడుగా ఆడేందుకే సంజును ఓపెనర్‌గా దింపామన్నారు. ఒక్కొక్కసారి సంజు జోరు మొదలైతే, ఆరు ఓవర్లలోనే మ్యాచ్‌ను నిలబెట్టగలడని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. సంజు మెరుపు బ్యాటింగ్ శైలిపై తమకు ఎలాంటి సందేహాలు లేవని, అతను ఏం చేయగలడో తమకు బాగా తెలుసని గంభీర్ తెలిపారు. టాప్ ఆర్డర్‌లో చెలరేగిపోయే మరో బ్యాటర్ ఉంటే బాగుంటుందనే ఉద్దేశంతో నాకౌట్ సమయంలో శాంసన్‌ను తీసుకొచ్చామని గంభీర్ స్పష్టం చేశాడు. ఈ వ్యాఖ్యలు ఢిల్లీలోని ఐసీసీ వార్షిక అవార్డుల వేడుక కార్యక్రమంలో గౌతమ్ గంభీర్ చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఇవి వైరల్‌గా మారాయి.



# ఈసారి కూడా చెన్నై సూపర్‌కింగ్స్ ట్రోఫీ గెలవదు



### ● భారత మాజీ క్రికెటర్ ఆకాష్ చోప్రా సంచలన వ్యాఖ్యలు

ఐసీసీ టీ20 ప్రపంచకప్ టోర్నీ ఇటీవలే ఘనంగా ముగిసింది. వరుసగా రెండోసారి భారత జట్టు విశ్వవిజేతగా నిలిచింది. ఇప్పుడు మరోసారి క్రికెట్ అభిమానులను రంజింపజేసేందుకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ సిద్ధమవుతుంది. ఈ ఐపీఎల్ 19వ సీజన్ మార్చి 28న అట్టహాసంగా ప్రారంభం కానుంది. అయితే ఈ టోర్నీ ప్రారంభం ముందే మాజీ క్రికెటర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. చెన్నై సూపర్ కింగ్స్ ఈసారి కూడా కప్ గెలిచే సూచనలు లేవని వెల్లడించాడు. ఇంతకీ అతనెవరో తెలుసా మార్చి 28న ప్రారంభం కానున్న ఐపీఎల్ తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు , సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదిక కానుంది. గత సీజన్‌లో విన్నర్‌గా నిలిచిన ఆర్సీబీ జట్టు మరోసారి తమ సత్తా చాటాలని కృషి చేస్తోంది. రాబోయే ఐపీఎల్ సీజన్ కోసం క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుండగా.. భారత మాజీ క్రికెటర్ ఆకాష్ చోప్రా సంచలన వ్యాఖ్యలు చేశాడు. మహేంద్ర సింగ్ ధోనీ ఉన్నా ఈసారి కూడా చెన్నై సూపర్ కింగ్స్ జట్టు ప్లేఆఫ్స్ చేరడం కష్టమని అభిప్రాయపడ్డాడు. అయితే ఈ క్రమంలో ఈసారి ఐపీఎల్ ప్లేఆఫ్స్‌కు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు చేరే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆకాష్ చోప్రా వెల్లడించాడు. అయితే ఏ జట్టు ఈసారి విన్నర్‌గా నిలవబోతుందనే ప్రశ్నకు ఆకాష్ చోప్రా ఆసక్తికర సమాధానం ఇచ్చాడు. ఏ జట్టు గెలుస్తుందో తనకు తెలియదని అంటున్నారు. బహుశా ఢిల్లీ క్యాపిటల్స్ ఈసారి ట్రోఫీ గెలుచుకోవచ్చని అన్నాడు. తన అభిప్రాయం అదే అని చెప్పుకొచ్చాడు. అయితే ఈ సీజన్‌లో సంజూ శాంసన్ అత్యధిక రన్స్ రాబట్టి ఆరెంజ్ క్యాప్ దక్కించుకుంటాడని.. అలాగే జస్‌ప్రీత్ బుమ్రా అత్యధిక వికెట్లతో పర్పుల్ క్యాప్ గెలుచుకుంటాడని ధీమా వ్యక్తం చేశాడు. 2025లో జరిగిన ఐపీఎల్ సీజన్‌లో సీఎస్‌కే జట్టు పరమచెత్తగా ఆడింది. ఆడిన 14 మ్యాచ్‌ల్లో 10 ఓడిపోయి నిష్క్రమించిన మొదటి జట్టుగా నిలిచింది.



## సీక్రెట్‌గా పెళ్లి చేసుకున్న యశ్ దయాళ్

టీమ్ఇండియా క్రికెటర్ యశ్ దయాళ్ వివాహ బంధంలోకి అడుగుపెట్టినట్లు తెలుస్తోంది. సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్, ఇన్‌ఫ్లుయెన్సర్ శ్వేతా పుంధీర్ ను అతడు పెళ్లి చేసుకున్నట్లు సమాచారం. ఉత్తర్ ప్రదేశ్‌లోని నోయిడాలో ఫిబ్రవరి 04న వీళ్ల పెళ్లి ఇరు కుటుంబాల సమక్షంలో ఎలాంటి హడావుడి లేకుండా జరిగినట్లు తెలుస్తోంది. గతనెల పెళ్లి జరిగినా ఈ విషయాన్ని గోప్యంగా ఉంచుతున్నారని వార్తలు వస్తున్నాయి. అయితే శ్వేత ఇన్‌స్టాగ్రామ్‌లో రీసెంట్ పోస్టులతో పెళ్లి వార్తలకు బలం చేకురుతోంది. కానీ అధికారికంగా ఈ జంట పెళ్లి గురించి మాత్రం ఎక్కడా చెప్పడం లేదు. నాలుగు వారాల కింద శ్వేత తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్టు షేర్ చేసింది. ఇందులో ఆమె నుదుటన సిందూర్, చేతులకు మెహెందీ, గాజులు వేసుకొని మిర్రర్ సెల్ఫీ తీసుకుంది. ఈ పోస్టుకు యశ్ దయాళ్‌ను ట్యాగ్ చేసింది. దీనికి దయాళ్ కూడా హార్ట్ ఇమోజీతో కామెంట్ చేశాడు. ఈ పోస్టు పెద్దగా వైరల్ కాలేదు. కానీ తాజాగా మరో పోస్టు చేసింది.

## ఇక ఐసీసీ ట్రోఫీలను దొంగతనం చేయాలా

### ● తీవ్ర నిరాశలో మాజీ క్రికెటర్ కమ్రాన్ అక్మల్



పాకిస్థాన్ క్రికెట్ రోజురోజుకూ పతనం అవుతోంది. ఇటీవల టీ20 వరల్డ్‌కప్‌లో సెమీఫైనల్‌కు చేరడంలో విఫలమైన పాక్, తాజాగా బంగ్లాదేశ్‌తో వన్డే సిరీస్‌ను కోల్పోయింది. దీంతో పాక్ అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఈ క్రమంలో సిరీస్ ఓటమిపై పాక్ మాజీ క్రికెటర్ కమ్రాన్ అక్మల్ సొంత జట్టుపైనే తీవ్ర స్థాయిలో మండిపడ్డాడు. పాకిస్థాన్ క్రికెట్ పూర్తిగా పతనం అవుతుందని, ఇది ఇలాగే కొనసాగితే నెదర్లాండ్స్‌పైనా ఓటమి ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని విమర్శించాడు. కనీసం ద్వైపాక్షిక సిరీస్‌లు నెగ్గకపోతే ఐసీసీ ట్రోఫీలు ఎలా గెలిచేదంటూ ఫైర్ అయ్యాడు. బంగ్లాతో పాక్ సిరీస్ కోల్పోయిన తర్వాత కమ్రాన్ అక్మల్ ఓ షో లో మాట్లాడుతూ తీవ్ర అసహనానికి గురయ్యాడు. 'పాకిస్థాన్ క్రికెట్ రోజురోజుకూ నాశనం అవుతోంది. వరుసగా సిరీస్‌లు ఓడిపోతున్నాం. అయినప్పటికీ పాక్ క్రికెట్ బోర్డు లో మాత్రం ఎవరిపైనా వేటు పడకపోవడం విస్మయం కలిగిస్తోంది. పాకిస్థాన్ క్రికెట్ గురించి ఒక్కసారి ఆలోచించండి. మనం ఏ స్థాయికి దిగజారిపోయామో గమనించండి. పాక్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడే అవకాశం దక్కితే, మనల్ని ఓడించి తాము కూడా 'టెస్ట్ హోదా' సాధించవచ్చని నెదర్లాండ్స్ జట్టు కూడా ఆలోచిస్తుందేమో. మన ఆటను ఒక కామెడీగా మార్చేశారు. ఎవరికి కూడా ఏమాత్రం పట్టింపు లేదు' 'రీసెంట్‌గా బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో ఎలాంటి ప్రయోగాలు చేశారు అది బ్యాటింగ్‌కు అనుకూలించే పిచ్. అలాంటిది టాస్ నెగ్గితే బ్యాటింగ్ కాకుండా, బౌలింగ్ ఎందుకు తీసుకున్నారు నిజానికి బంగ్లా 350ం స్కోర్ చేయాల్సింది. కానీ చివర్లో లిట్టన్ దాస్ నెమ్మదిగా ఆడడం వల్ల 290 వద్దే ఆగిపోయింది. ఇది సిరీస్‌ను డిసైడ్ చేసే మ్యాచ్. ద్వైపాక్షిక సిరీస్‌ల్లోనే విజయం సాధించలేనప్పుడు, ఐసీసీ ఈవెంట్ల కోసం ఎలాంటి ప్రణాళికలు రచిస్తున్నారు. కొంపదీసి ఐసీసీ ట్రోఫీని దొంగిలించాలని ప్లాన్స్ చేస్తున్నారా' అని అక్మల్ ఫైర్ అయ్యాడు. కాగా, మూడు వన్డే సిరీస్ కోసం పాకిస్థాన్ రీసెంట్‌గా బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లింది. ఈ సిరీస్‌లో తొలి వన్డేలో ఆతిథ్య బంగ్లా నెగ్గగా, రెండో మ్యాచ్‌లో పాకిస్థాన్ విజయం సాధించింది. దీంతో సిరీస్ 1-1తో సమం అయ్యింది. ఇక ఇరుజట్ల మధ్య సిరీస్ డిసైడర్ మ్యాచ్ ఆదివారం జరిగింది. ఇందులో తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 50 ఓవర్లలో 290-5 స్కోర్ చేసింది. అనంతరం ఛేదనలో పాకిస్థాన్ ఓవర్లన్నీ ఆడి 279 పరుగులకు ఆలౌటైంది. సల్మాన్ అలీ అఘా (106) సెంచరీ వృథా అయ్యింది. దీంతో 2-1 తేడాతో బంగ్లా సిరీస్‌ను పట్టేసింది.ఆదివారం పాక్ - బంగ్లా మధ్య జరిగిన మూడో వన్డేలో అంపైర్ నిర్ణయం కాంట్రవర్సీ అయ్యింది. పాక్ ఇన్నింగ్స్‌లో రిషాద్ హొస్సేన్ ఆఖరి ఓవర్ బౌలింగ్ చేశాడు. ఆ ఓవర్లో అయిదో బంతి లెగ్‌సైడ్ వెళ్లింది.

## హర్షిత్ రాణా ఈ ఏడాది ఐపీఎల్ నుంచి అవుట్!



ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి మరికొద్ది రోజులే సమయం ఉన్న వేళ, కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖఖ=) జట్టుకు భారీ షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణా ఈ ఏడాది ఐపీఎల్ నుంచి దాదాపుగా తప్పుకున్నట్లే కనిపిస్తోంది. ఇటీవల జరిగిన బీసీసీఐ నమన్ అవార్డ్స్ 2026 వేడుకలో హర్షిత్ కనిపించిన తీరు క్రికెట్ అభిమానులను కలిచివేసింది. అతను నడవలేక రెండు కర్రల సాయంతో వేదిక వద్దకు రావడం అందరినీ ఆందోళనకు గురిచేసింది. గత సీజన్ ఛాంపియన్ కేకేఆర్ జట్టులో కీలక పాత్ర పోషించిన ఈ యువ బౌలర్ లేకపోవడం జట్టుకు పెద్ద లోటుగా మారనుంది. హర్షిత్ రాణాకు మోకాలికి తీవ్రమైన గాయం కావడమే దీనికి కారణం. 2026 టీ20 వరల్డ్ కప్ ప్రారంభానికి ముందు సౌతాఫ్రికాతో జరిగిన వార్మప్ మ్యాచ్‌లో అతను గాయపడ్డాడు. ఈ గాయం కారణంగానే అతను వరల్డ్ కప్ జట్టు నుంచి తప్పుకోవాల్సి వచ్చింది, అతని స్థానంలో మొహమ్మద్ సిరాజ్ జట్టులోకి వచ్చాడు. ఫిబ్రవరి 9, 2026న ముంబైలోని ఒక ప్రముఖ ఆసుపత్రిలో హర్షిత్ కు మోకాలి శస్త్రచికిత్స జరిగింది. ప్రస్తుతం అతను కోలుకుంటున్నప్పటికీ, మైదానంలోకి దిగడానికి కనీసం 2 నుంచి 3 నెలల సమయం పడుతుందని వైద్యులు స్పష్టం చేశారు. ఐపీఎల్ మార్చి 28 నుంచే ప్రారంభం కానుండటంతో అతను ఆడటం అసాధ్యమని తెలుస్తోంది. బీసీసీఐ వార్షిక అవార్డుల వేడుకలో హర్షిత్ రాణాకు బెస్ట్ ఇంటర్నేషనల్ డెబ్యూ (పురుషుల విభాగం) అవార్డు లభించింది. అయితే, అతను స్టేజ్ ఎక్కి అవార్డు తీసుకునే స్థితిలో కూడా లేకపోవడంతో, ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధూమల్ స్వయంగా కిందకు దిగివచ్చి హర్షిత్ కు అవార్డును అందజేశారు. ఈ దృశ్యం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు గెట్ వెల్ సూన్ హర్షిత్ అంటూ మెసేజ్ లు పెడుతున్నారు. కేకేఆర్ తరపున డెత్ ఓవర్లలో పొదుపుగా బౌలింగ్ చేస్తూ వికెట్లు తీసే హర్షిత్ లేకపోవడం శ్రేయస్ అయ్యర్ సేనకు పెద్ద తలనొప్పిగా మారింది.గత 2024 ఐపీఎల్ సీజన్ లో కేకేఆర్ ఛాంపియన్ గా నిలవడంలో హర్షిత్ రాణా కీలక పాత్ర పోషించాడు. అతని అగ్రెసివ్ బౌలింగ్, వికెట్లు తీసే నైపుణ్యం జట్టుకు వెన్నెముకగా నిలిచాయి. ఇప్పుడు అతను దూరం కావడంతో అతని స్థానాన్ని భర్తీ చేసే మరో ఫాస్ట్ బౌలర్ కోసం కేకేఆర్ మేనేజ్మెంట్ వెతుకులాట ప్రారంభించింది. మరోవైపు, గాయం తీవ్రత దృష్ట్యా అతను టీమిండియా భవిష్యత్తు సిరీస్ లకు కూడా అందుబాటులో ఉంటాడా లేదా అన్నది సందేహంగా మారింది.

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్

## ఆస్కార్‌లు పండించిన మూవీ -ఏకంగా ఆరు ఆస్కార్‌లు ప్రదానం






కథలో బలం, పాత్రల మధ్య సంఘర్షణ ఉండాలే గానీ.. బాక్సాఫీసు లెక్కలతో పని లేకున్నా పురస్కారాల పంట పండుతుందని వన్ బ్యాటిల్ ఆఫ్టర్ అనదర్ సినిమా నిరూపించింది. సినీ రంగం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే అకాడమీ అవార్డుల్లో ఒకటి కాదు.. రెండు కాదు ఏకంగా ఆరు 'ఆస్కార్ లు అందుకుంది. బిడ్డ నమ్మకం గెలుచుకోవడం కోసం ఓ తండ్రి పడే తపనను హృద్యంగా తీర్చిదిద్ది ఉత్తమ దర్శకుడిగానూ అవార్డు అందుకున్నారు పాల్ థామస్ అండర్సన్. బ్లాక్ కామెడీ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన చిత్రంలో లియోనార్డో డికాప్రియో కీలక పాత్ర పోషించారు. విప్లవకారుల గ్రూప్ ఫ్రెంచ్ 75లో సభ్యులైన ప్యాట్ కల్హౌన్ (లియోనార్డో డికాప్రియో), పెర్ఫిడియా బేవర్లీ హిల్స్ (టియానా టేలర్) సహజీవనంలో ఉంటారు. ఓ నిర్బంధ కేంద్రం నుంచి వలసదారులను విడిపించే క్రమంలో అక్కడి కమాండింగ్ అధికారి స్టీవెన్‌ను పెర్ఫిడియా అవమానిస్తుంది. దీంతో

వీరిద్దరిపైనా

అతడు పగ పెంచుకుంటాడు. ఆ తర్వాత ఓ కేసులో ఆమెను పట్టుకున్న స్టీవెన్.. తనతో ఏకాంతంగా గడిపితే విడిచిపెడతానని షరతు పెడతాడు. ఇందుకు పెర్ఫిడియా అంగీకరిస్తుంది. కొంతకాలానికి ఆమె బిడ్డకు జన్మిస్తుంది. కానీ, ఆ చిన్నారిని, తన భాగస్వామి ప్యాట్‌ను వదిలేసి మళ్లీ విప్లవం బాట పడుతుంది. ఈ క్రమంలోనే స్టీవెన్ సాయంతో మెక్సికోకు వెళ్లిపోతుంది. దీంతో ప్యాట్ ఒంటరి తండ్రిగా చిన్నారి చార్లీన్‌ను పెంచుతాడు. ఈ క్రమంలో వారికి ఎన్నో అవమానాలు ఎదురవుతాయి. మరోవైపు.. అవినీతి అధికారి అయిన స్టీవెన్ అమెరికా సెక్యూరిటీ ఏజెన్సీస్‌లో అగ్రస్థాయికి ఎదుగుతాడు. 16ఏళ్ల తర్వాత పెర్ఫిడియా జన్మనిచ్చిన చిన్నారికి తానే అసలైన తండ్రినని తెలుసుకున్న స్టీవెన్.. ఆమెను చంపేందుకు కుట్రలు పన్నుతాడు. ఈ విషయం తెలుసుకున్న ప్యాట్ అలియాస్ బాబ్.. ఇన్నాళ్లూ సొంతబిడ్డగా పెంచుకున్న చార్లీన్‌ను కాపాడేందుకు ఏం చేస్తాడు? ఆ పోరాటంలో అతని ఆలోచనలు, సంబంధాలు, నైతిక విలువలు ఎలా మారతాయి?

స్వార్థం

తన పరిస్థితులను ఎలా మార్చేసింది? తల్లి మీద కోపం, పెంచిన తండ్రి మీద అనుమానంతో ఎటూ తేల్చుకునే స్థితిలో ఉన్న చార్లీన్ నమ్మకాన్ని ప్యాట్ ఎలా గెలుచుకోగలిగాడు? అన్నదే ఈ చిత్ర కథ. 2000 నాటి వైన్‌లాండ్ నవల ఆధారంగా దర్శకుడు పాల్ థామస్ అండర్సన్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. గతేడాది సెప్టెంబరు 26న వార్నర్ బ్రదర్స్ నిర్మాణ సంస్థ ఈ సినిమాను విడుదల చేసింది. బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురిపించకపోయినా.. అండర్సన్ కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచింది. అటు విమర్శకుల ప్రశంసలతో పాటు అనేక పురస్కారాలు సాధించింది. తాజాగా జరిగిన ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అవార్డుల్లో మొత్తం 13 విభాగాల్లో ఈ సినిమా నామినేషన్లలో నిలిచింది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ సహాయ నటుడు, ఉత్తమ అడాప్టెడ్ స్క్రీన్‌ప్లే, ఉత్తమ క్యాస్టింగ్, ఉత్తమ ఎడిటింగ్ విభాగాల్లో ఆరు పురస్కారాలు అందుకుంది. తండ్రి పాత్రలో లియో తన బిడ్డ కోసం పడే తపన ప్రేక్షకులను కంటతడి పెట్టిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా హాట్‌స్టార్, అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులో ఉంది.



# ఆస్కార్‌లో ధర్మేంద్ర, కోటలకు నివాళి

అద్భుతమైన నటనతో కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకొని.. గతేడాదిలో తుదిశ్వాస విడిచిన నటీనటులకు ఆస్కార్ నివాళులర్పించింది. లాస్ ఏంజెలెస్‌లో జరిగిన 98వ ఆస్కార్ అవార్డుల వేడుకలో ప్రపంచవ్యాప్తంగా సినీరంగం కోసం కృషి చేసిన గొప్ప కళాకారులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా హాలీవుడ్ ప్రముఖులతో పాటు భారతీయ సినిమా నుంచి ధర్మేంద్ర, మనోజ్ కుమార్, బి.సరోజాదేవి, కోట శ్రీనివాసరావు వంటి దిగ్గజాల పేర్లను అకాడమీ తన అధికారిక వెబ్‌సైట్‌లో ప్రత్యేకంగా పొందుపరిచింది.

ఆస్కార్ వేడుక ప్రారంభంలో గతేడాది మరణించిన హాలీవుడ్ ప్రముఖులకు నివాళులర్పిస్తూ వీడియోను ప్రదర్శించారు. వారిని స్మరించుకుంటూ వారితో ఉన్న జ్ఞాపకాల గురించి కొందరు వేదికపై మాట్లాడారు. అయితే, ఆ వీడియోలో ధర్మేంద్రను చూపించకపోవడంతో అభిమానులు అసహనం వ్యక్తంచేస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్‌లు పెట్టారు. సమయాభావం వల్ల వీడియోలో కొందరినే చూపారని.. ఆ తర్వాత అందరి పేర్లను అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచారని హాలీవుడ్ మీడియా పేర్కొంది. 89 ఏళ్ల వయసులో గతేడాది నవంబర్ 24న ధర్మేంద్ర తుదిశ్వాస విడిచారు. సినీ పరిశ్రమకు ఆయన చేసిన సేవలను గుర్తించిన కేంద్రం పద్మ విభూషణ్‌తో సత్కరించింది. ఇక 40 ఏళ్ల సుదీర్ఘ సినీ కెరీర్ కలిగిన కోట శ్రీనివాసరావు గతేడాది జులై 13న మరణించిన విషయం తెలిసిందే.

# బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'. ...మాతృభూమిగా మార్పు

బాలీవుడ్ అగ్ర నటుడు సల్మాన్‌ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్'.



తాజాగా మాతృభూమి పేరుతో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. ఈ మేరకు కొత్త పేరుతో ఉన్న పోస్టర్‌ను సల్మాన్ ఖాన్ తన 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. దాదాపు ఆరేళ్ల క్రితం జరిగిన గల్వాన్ ఘర్షణల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో సల్మాన్ ఖాన్.. కర్నల్ సంతోష్‌బాబుగా నటిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాకు అపూర్వ లఖియా దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రాంగద సింగ్ కథానాయిక. గతేడాది డిసెంబరులో సల్మాన్ పుట్టినరోజును పురస్కరించుకొని ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేయగా.. ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ లభించింది. అయితే, నాడు దీనిపై చైనా అధికారిక మీడియా అక్కసు వెళ్లగక్కింది. చైనాపై వ్యతిరేకతను రెచ్చగొట్టేందుకు చరిత్రను వక్రీకరిస్తున్నారంటూ నోరు పారేసుకుంది. ఈ చిత్రం జాతీయవాద మెలోడ్రామా అని చైనా ఆరోపించింది. ఈ పరిణామాల వేళ తాజాగా సినిమా పేరును మార్చడం గమనార్హం. వాస్తవానికి ఈ చిత్రాన్ని ఏప్రిల్ 17న విడుదల చేయనున్నట్లు తొలుత వార్తలు వచ్చాయి. ఇప్పుడు పేరు మార్పుతో దీని విడుదల మరింత ఆలస్యమయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఆగస్టులో దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు సమాచారం.

# సూర్య 'విశ్వనాథ్ అండ్ సన్స్' టీజర్ విడుదల



తమిళ స్టార్ హీరో సూర్య, యంగ్ డైరెక్టర్ వెంకీ అట్లూరీ కాంబినేషన్ తెరకెక్కుతున్న సినిమా 'విశ్వనాథ్ అండ్ సన్స్'. కుటుంబ కథా చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో మమిత బైజు, రాధిక శరత్‌కుమార్, రవీనా టాండన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్స్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ మూవీ టీజర్ ను మేకర్స్ విడుదల చేశారు. సార్/వాతి, లక్కీ భాస్కర్ వంటి వరుస విజయాల తర్వాత సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య కలిసి ఈ మూవీని నిర్మిస్తున్నారు. తమిళ్, తెలుగు ద్విభాషా చిత్రంగా రూపొందుతున్న ఈ సినిమా జూలైలో ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.

# చిన్న నిర్మాతలతో ఏపీ, తెలంగాణ సీఎంలు చర్చలు జరపాలి : చదలవాడ శ్రీనివాసరావు





తెలుగు చిత్ర పరిశ్రమకు చిన్న నిర్మాతలే వెన్నెముక అని, అయితే ప్రస్తుతం వారి మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ప్రముఖ నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న నిర్మాతలను ఆదుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వారితో చర్చలు జరపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఫిల్మ్ క్రిటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదు, సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో చదలవాడ మాట్లాడారు.

పరిశ్రమలో ఎక్కువ సినిమాలు తీసేది చిన్న నిర్మాతలేనని, కానీ వారి పరిస్థితి దయనీయంగా ఉందని అన్నారు. చిన్న సినిమాలకు ప్రభుత్వ సపోర్ట్ కన్నా ఫిల్మ్ ఛాంబర్, ప్రొడ్యూసర్ కౌన్సిల్ మద్దతు ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. పెద్ద చెట్టుకు విత్తనం ఎంత ముఖ్యమో, ఇండస్ట్రీకి చిన్న సినిమా కూడా అంతే ముఖ్యమన్నారు. దాన్ని బతికిస్తేనే పరిశ్రమ పచ్చగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఒకప్పుడు చిరంజీవి, జూనియర్ ఎన్టీఆర్, విజయ్ దేవరకొండ నుంచి దర్శకులు దాసరి నారాయణరావు, రాజమౌళి వరకు అందరూ చిన్న సినిమాలతోనే తమ ప్రస్థానాన్ని మొదలుపెట్టారని చదలవాడ గుర్తుచేశారు. ప్రస్తుతం సినిమాలు తీయడానికి చాలామంది ఆసక్తితో వస్తున్నా, వాటిని థియేటర్లలో విడుదల చేయడం కష్టంగా మారిందన్నారు. గతంలో చంద్రబాబు హయాంలో చిన్న సినిమాలకు సబ్సిడీలు ఇచ్చేవారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు కలిసి ఒక కమిటీ వేసి, చిన్న నిర్మాతలను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలని చదలవాడ శ్రీనివాసరావు కోరారు.

# నభా గ్లామర్ టచ్..

సినిమా ఇండస్ట్రీలో అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సొంతం చేసుకుంది ప్రముఖ హీరోయిన్ నభా నటేష్. నన్ను దోచుకుందువటే సినిమాతో సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన నభా నటేష్ మొదటి సినిమాతోనే కుర్రాళ్ల ఫేవరెట్ హీరోయిన్ లా మారిపోయింది. తర్వాతి కాలంలో ఒక్కో సినిమాలో అవకాశాన్ని అందుకుంటూ తనకంటూ ఒక ఐడెంటిటీ క్రియేట్ చేసుకోవాలనుకున్న నభా నటేష్ కి పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో రామ్ పోతినేని హీరోగా నటించిన ఇస్మార్ట్ శంకర్ మంచి హిట్ అందించింది .ఈ సినిమాతో ఇస్మార్ట్ బ్యూటీగా పేరు దక్కించుకుంది. చివరిగా డార్లింగ్ సినిమాలో నటించిన ఈమె.. 2022 తర్వాత మళ్లీ ఇండస్ట్రీలో కనిపించలేదు.. కారణం యాక్సిడెంట్.. ఈ యాక్సిడెంట్ తర్వాత మళ్లీ కోలుకున్న ఈమె ఇప్పుడు మళ్లీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఏకంగా రెండు పాన్ ఇండియా చిత్రాలతో బిజీగా మారింది. అలా స్వయంభు, నాగబంధం చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. త్వరలో స్వయంభూ సినిమా ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో మరొకవైపు తన గ్లామర్ తో ఆకట్టుకునే ప్రయత్నం చేసింది.. అందులో భాగంగానే నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ ఫోటోలు షేర్ చేస్తూ ప్రేక్షకులను అలరిస్తున్న నభా నటేష్ మరోసారి గ్లామర్ టచ్ తో సోషల్ మీడియాను హీటెక్కించింది.వైట్ అండ్ పింక్ కాంబినేషన్లో ఉన్న శారీ ధరించి తన అందాలతో మిస్మరైజ్ చేసింది. కొంటెగా కవ్విస్తూ తన చూపులతో మాయ చేసింది. విభిన్నమైన ఫోజులతో ఫోటోలను షేర్ చేసిన నభా నటేష్ అందానికి అభిమానులు ముగ్ధులవుతున్నారు. ఈమధ్య కాలంలో తన సినిమా ప్రమోషన్స్ లో భాగంగానే ఇలా రోజుకొక గ్లామర్ ఫోటో షేర్ చేస్తూ అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఒకవైపు ఇలా గ్లామర్ ఫోటోలు.. మరొకవైపు సినిమా ప్రమోషన్స్ లో భాగంగా సినిమాలకు సంబంధించిన అప్డేట్స్ వదులుతూ మరింత పాపులారిటీ అందుకుంది.






Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com